Published from Kadapa
PRGI NO:APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com



"అనంత" జిల్లా నూతన కలెక్టర్ గా ఓ.ఆనంద్ బాధ్యతల స్వీకరణ

కడప KADAPA
సంపుటి:01 | సంచిక:270 | ఆదివారం | సెప్టెంబరు 14, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :12 | వెల: 3 రూ
Vol.No.01 | Issue No.270 | Sunday | 14 September 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3\-
published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

## నేడు పిడుగులతో కూడిన వర్షాలకు అవకాశం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

పశ్చిమ మధ్య, ఆనుకుని ఉన్న వాయువ్య బంగాళాఖాతం, ఉత్తరాంధ్ర-దక్షిణ ఒడిశా తీరాల్లో అల్పపీడనం కొనసాగుతుందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. ఇది 48 గంటల్లో దక్షిణఒడిశా, ఉత్తరాంధ్ర, దక్షిణ ఛత్తీస్‌గఢ్ మీదుగా పశ్చిమ వాయువ్య దిశగా కదిలే అవకాశం ఉందని వెల్లడించారు. దీనికి అనుబంధంగా ఛత్తీస్‌గఢ్, విదర్భ మీదుగా దక్షిణ మహారాష్ట్ర వరకు ద్రోణి కొనసాగుతుందన్నారు. వీటి ప్రభావంతో రాష్ట్రంలో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలిక



పాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసేందుకు అవకాశం ఉం ద న్నారు. తీరం వెంబడి 30-40 కిమీ వేగంతో గాలులు వీచే అవకా శం ఉందన్నారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండా లని, చెట్ల కింద నిలబడరాదని సూచించారు.ఆదివారం శ్రీకాకు ళం, కోనసీమ, తూర్పుగోదావరి,పశ్చిమగోదావరి, ఏలూరు, కృష్ణా, గుంటూరు, బాపట్ల, కర్నూలు,నంద్యాల జిల్లాల్లో అక్కడ క్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు.

మిగతా 2లో

## 14 జిల్లాలకు కొత్త ఎస్పీలు



ప్రజాభూమిప్రతినిధి, అమరావతి:-

రాష్ట్రంలో ఎస్పీల బదిలీలపై ముఖ్యమంత్రి చంద్రబాబు కసరత్తు పూర్తి చేశారు. 14 జిల్లాలకు కొత్త ఎస్పీలను నియమించారు. వీరిలో 7 జిల్లాలకు ఎస్పీలుగా కొత్త అధికారులకు అవకాశమిచ్చారు. మరో 7 జిల్లాలకు ఇతర జిల్లాల నుంచి బదిలీ అయ్యారు. మిగిలిన 12 జిల్లాలకు ఇప్పుడు ఉన్నవారినే కొనసాగించాలని నిర్ణయించారు. ఎస్పీల బదిలీలను పరిశీలిస్తే బీఆర్ అంబేద్కర్ కోనసీమకు రాహుల్ మీనా, బాపట్ల కు ఉమామహేశ్వర్, నెల్లూ రుకు అజితా వేజెండ్ల నియమితుల య్యారు. తిరుపతికి సుబ్బా రాయుడు, అన్నమయ్య జిల్లాకు ధీర జ్ కునుగిలి, కడప జిల్లాకు నచికేత్, నంద్యాల్ జిల్లాకు సునీల్ షెరాన్ కొత్తగా నియమితులయ్యారు. వీరంతా కొత్తగా జిల్లాలకు ఎస్పీలుగా బాధ్యతలు చేపట్టనున్నారు.

మిగతా 2లో

## అలాంటి వారి ఉచ్చులో పడవద్దు : పవన్ కల్యాణ్



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతున్న తరుణంలో ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టిం చి అశాంతిని కలిగించేందుకు కుట్రలు జరుగుతున్నాయని, వీటి పట్ల ప్రజలు, జనసేన, కూటమి శ్రేణులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ హెచ్చరించారు. రెచ్చగొట్టే ప్రకటనలు, అభ్యంతరకర వ్యాఖ్యలు చేసే వారి ఉచ్చులో పడకుండా, చట్టపరమైన మార్గాల్లోనే ముందుకు వెళ్లా లని ఆయన స్పష్టమైన పిలుపునిచ్చారు.సామాజిక మాధ్యమాలు, యూట్యూబ్ చానెళ్ల ముసుగులో కొందరు కుల, మతాల మధ్య చిచ్చు పెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని పవన్ ఆరోపించారు. ఇలాంటి కుయుక్తులతో సమాజంలో అభద్రతను సృష్టించే వారి నైజాన్ని గత పదేళ్లుగా చూస్తూనే ఉన్నామని గుర్తుచేశారు. ఆవేశాలకు లోనై ఘర్షణలకు దిగితే కుట్రదారుల లక్ష్యం నెరవేరుతుందని, కాబట్టి సంయమనం పాటించాలని ఆయన సూచిం చారు.ఇటీవల మచిలీపట్నంలో జరిగిన ఘటనే ఇందుకు నిదర్శనమని పవన్ పేర్కొన్నారు. ఓ యూట్యూబ్ చానెల్ లో ఒక వ్యక్తితో ఉద్దేశపూర్వకంగా అభ్యంతరకర భాషలో మాట్లాడించి, దానిని ప్రచారం చేయడం వెనుక ఉన్న దుష్ట ఆలోచనను గ్రహించాలన్నారు. దీనిపై చట్టప్రకారం కేసులు నమోదు చేసి ముందుకెళ్లాలే తప్ప, తొందరపడి ఘర్షణలకు దిగితే సమస్య మరింత జటిలమవుతుందని ఆయన విశ్లేషించారు. ఇలాంటి పరిస్థితులను ఆసరాగా చేసుకుని నాయకులు బయటకు వచ్చి ప్రజలను రెచ్చగొట్టే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో మచిలీపట్నం వివాదంపై అంతర్గత విచారణ జరపాలని పార్టీ నాయకులను ఆదేశించినట్లు పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ ఘటనలో పాలుపంచుకున్న వారికి నోటీసులు జారీ చేసి వివరణ తీసుకోవాలని స్పష్టం చేశామన్నారు. విశ్లేషకులు, సోషల్ మీడియా ముసుగులో రెచ్చగొట్టే వారితో పాటు, వారి వెనుక ఉండి వ్యవస్థీకృతంగా కుట్రలు చేసే వారిపై కూడా భారత న్యాయ సంహిత ప్రకారం ఫిర్యాదులు చేసి కేసులు నమోదు చేయించాలని జనసేన, కూటమి నాయకులకు, కార్యకర్తలకు ఆయన దిశానిర్దేశం చేశారు. దుష్ప్రచారాలను ప్రజాస్వామ్యయుతంగా, చట్టబద్ధంగానే తిప్పికొడదామని పవన్ కల్యాణ్ అన్నారు.

# కూటికే లేక ఎన్నో కాపురాలు కూలుస్తూ..?





❖ వేసుకోవడానికి కోటు లేదు..కేసు కోసం కోటి కొట్టేసారని కూస్తుంటే...! ❖ కోర్టు నోటీసుకు కట్టడానికి దిక్కులేక.. ❖ కానీ పనులుకు పోతూ ఖాఖీల కంట పడితే... ❖ కాపురానికి సిద్ధపడ్డ ఓ ఖాఖీ పూచి పడి కాపాడితే... ❖ టిల్లు.. ఓ టిల్లు మన టిల్లు త్రిల్లే వేరంటూ ఎన్నో చేసి... ❖ ఎందరినో ఏదో మాయజేసి.. ❖ బేబి లోన బేబి ఏదో చేస్తుందంటే.. ❖ ఎగిరి గంతేసి ఎలక్ట్రానిక్ బైక్ ఇస్తే .. ❖ అమ్మ జ్యూసు.. నాన్న గ్లాసు ఇస్తే... ❖ ఆత్మ కథల తో ఆశలు కథ బైటికి రాకుండా చేస్తూ ..

❖ రాజుగారి పాలెం రహదారికూడా గుంతలు మయం అయ్యేలా... ❖ రంగు రాల్లోడిని రోడ్డు పాలు చేసి... ❖ పిండం పెట్టె సాకుతో పుండు పుట్టిన వాడితో ..? ❖ రామా నీ గాణమే రారా అంటుందని అని... ❖ నీ కూని రాగాలు వింటుంటే కలకాలం ఉండాలని ఉందని.. ❖ ఆ కుంటి వాడిని కానరాని లోకాలకు పోయేలా చేసి... ❖ కూ.. కూ అమ్మతో కబుర్లు చెప్పి .. ❖ కానీ పనులు బైటికి రాగానే కీచులాట పెట్టుకుని... ❖ పిండాలంటే పాచిపోయిన లడ్డుల్లాగా భావించి... ❖ అందాల మాటున ఎందరి

బ్రతుకులను అల్లరి పాలు చేసి .. ❖ అందిన కాడికి దోచుకుని... ❖ డబ్బడిగితే అందుకు సరిపోలేదా అంటూ... ❖ దుబాయ్ రాజన్ కూడా దడిసి పోయి.. ❖ నా బ్రతుకు నిలబెట్టింది నా వాళ్ళు కాదని కూసి... ❖ గ్రంధాలయంలో గావురమని గగ్గోలు పెట్టి... ❖ హితులు ఒకరి ఒకరు పోటీ పడి నీతులు చెప్పగా .. ❖ ఆ హితులని గోతిలో దింపితే .. ❖ వారు ఆ మత్తు మరవలేక అవేదన చెందుతుంటే హైదరాబాద్ శంకరుడుకి శఠగోపురం పెట్టి ... ❖ బుల్లెట్ బండి ఫేమ్ ని ఫామ్ లోకి దింపి బురిడీకొట్టించి ... ❖ ఓ నైస్..యా..ఎస్ అంటూ ఊరందరిని ఉచ్చులోకి దింపి... ❖ తాలినే ఎగతాళి చేసేలా..తా రెడ్డితో చేసిన. ..! ❖ మామయ్య అంటూ ముసలోడిని ముగ్గు లోకి దింపి బుగ్గి పాలు చేసి... ❖ కోటప్పకొండ లో కొత్తకా రెక్కి... ❖ బాపట్ల బీచ్ లో భూమి పూజ మొదలై.. ❖ కాంతుడి కళ్ళలో కొత్త కాంతులు నింపితే... ❖ కారుచీకట్లలో మునిగి కర్నూలు కు పోయి... ❖ చేయి అందించిన వాడికి హ్యాండిచ్చి... ❖ ఓ కాంతుడా నీకిక చీకట్లు తప్పవేమో ... ❖ ఈ కాంతతో ఎన్నో జీవితాల్లో చీకట్లు నిండాయే .. ❖ ఈ చీకటి ఒప్పందాలకు చెల్లు చీటి పడ వా... ❖ కాంతా ఓ కాంతా నీ కట్టు కథకు ముగింపు ఉండదా... ❖ ఎవరీ కాంత... ఏమిటా కథ...

(సమాజంలో బైటికి రాని ,బైట పడని జరిగిన జరుగుతున్న కథ)

కామా తురాణం నభయం నలజ్జ అన్న సామెతకే అసహ్యం పుట్టేలా ఆడదాని జీవితానికే రోత పుట్టిచేలా కొత్త కొత్త కూతలు కుస్తూ గానం ముసుగులో మానని గాయలెన్నో చేసి చేస్తూ కూడా గాడి తప్పిన జీవితాన్ని సరి చేసుకుందామనే కనీస జ్ఞానం లేక కొత్త గూడు కోసం వెతుకుతూ గాలి పనులు చేస్తున్న ఓ గడసరి జీవిత చరిత్ర ఉంటే ఒళ్ళు గగుర్పాటు చెందక పోతుందేమో అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇంతకీ ఎవరి గడుసరి అని గుర్తు చేసుకుంటే...వివరాలు ఇలా ఉన్నాయి ...ఆనగనగా ఒక పల్లెటూరులో ఒక సాధారణ కుటుంబం లో జన్మించిన ఓ యువతి అతి చిన్న వయసులోనే వయస్సు కు మించి పనులు చేస్తుంటే వివాహం చేసారు.వివాహం అనంతరం తన భర్త ఉన్నత చదువులు చదివిం చి చక్కటి జీవితాన్ని ఇచ్చి పచ్చని సంసారం లో పండంటి ఇద్దరి మగ బిడ్డలతో హాయిగా సాగుతూ ఉండగా ఉన్నత చదువే అతనికి ఉరి తాడుల తయారు అయింది.అమాయకంగా ఉన్న ఈ ఆడది భర్తనే అమాయకుడు ని చేసి గుజరాత్

మిగతా 2లో

## నిజాలా.. ఇజాలా..!?

అడవిలోకి గొడ్డలి వచ్చింది..
వెంటనే చెట్లన్నీ మురిసిపోయాయి..
మొన ఇనుముదైనా..
పట్టుకునేది మా కర్రే కదాని..
ఆ సంబరం కాసేపే..
అంతలోనే కర్రే పట్టుగా గల గొడ్డలి ఆ
చెట్లను నిర్దాక్షిణ్యంగా నరికి పడేసింది..
ద్రోహి తమ రూపంలోనే ఉన్నాడనిచెట్లకు
అప్పటికి ఎరుకైంది..
పిల్లాడు పెరిగి పెద్దయ్యే పాటికి అతడు
రాతకు ఉపయోగించే పెన్సిల్ పెన్నుగా
మారింది..
ముందు సంబరం అనిపించినా
అనతికాలంలోనే తెలిసివచ్చింది
గుంటడికి..
ఇక తప్పును చెరిపేసుకోడంజరిగే పని
కాదని..
పెంచిన ప్రేమ గొప్పదని అంటారు..
కానీ తనలోపెరిగిన చేపని నీళ్లు
తనలోనేమరగపెట్టేసుకుని కూరగామార్చే
స్తుంటే ఏమనుకోవాలి..
జీవితాంతం కాపరి రక్షణలో ఉండి..
ఇతర జంతువులకుభయపడుతూ గడిపేగొ
ర్రెలు..
చివరికి ఆ కాపరిచేతిలోనే మరణించడంజీ
వితం నేర్పే విలువైనపాఠాల్లో ఒకటి..
నా పిచ్చి గాని..RIP కి నేనే అర్థం
మార్చేసుకుని rest in peace బదులుగా
return if possible అనేసుకుంటే మాత్రం
ఎంత స్నేహితుడైనా గాని తిరిగి
వచ్చేస్తాడా..అంతకంటే rest in peace
అని సరిపెట్టుకోడమే బెటర్..
జీవితంలో అతి చేదు వాస్తవం ఏంటంటే..
నువ్వు ఎంతో గొప్పగా కలలు గనే
భవిష్యత్తులో నీకు అణుమాత్రమైనా
చోటుండదు..
నీ తండ్రి మరణించిన రోజున..
ఒక్క విషయం తెలుసుకో..
నిన్ను తన కంటే ఉన్నతమైన స్థితిలో
చూడాలనుకునేగొప్ప త్యాగి ఇక నీ
వెంట..నీ ముందు..
ఆమాటకొస్తే నీతోఇక ఉండడని..తన బాధ
అందరికీ తెలియాలని చిన్నప్పుడు బిగ్గరగా
ఏడ్చే ప్రాణి..పెద్దయ్యాక అదే బాధఎవరూ
గుర్తించకూడదనిలోలోపలే కుమిలిపోతూ
ఉంటుంది..
ఈరోజుల్లో నీ కుటుంబంలోనేనువ్వు ఒక
సభ్యుడిగా ఉండాలంటే..
కొనసాగాలంటేనువ్వు ఖచ్చితంగా బాగా
సంపాదించి ఉండాలి..
ఫ్యామిలీ మెంబర్ కావాలంటేగట్టిగా
membership feesకట్టగలిగే స్థితిలో
ఉండాలన్న మాట..
కుటుంబం అనేది అడవి లాంటిది..
పైనుంచి లేదా దూరం నుంచి చూస్తేచెట్లన్నీ
ఒక్కటిగా పక్కపక్కనేఉన్నట్టు కనిపిస్తాయి..
లోపలికి వెళ్ళి చూస్తే తెలుస్తుంది..
ఆ చెట్ల మధ్యఎంత ఎడం ఉందనేది..

## శాంతి భద్రతలకు ప్రాధాన్యం... పెట్టుబడులకు అదే కీలకం



❖ రాజకీయ ముసుగులో నేరాలను ఉపేక్షించకండి ❖ వివేకా హత్య, సింగయ్య మృతి కేస్ స్టడీలుగా చూడండి ❖ ఇన్వెస్టిగేషన్‌లో టెక్నాలజీతో బెస్ట్ రిజల్ట్ ❖ రియాక్ట్, రీచ్, రెస్పాండ్, రిజల్ట్ విధానం పాటించండి ❖ ప్రజలతో ఫ్రెండ్లీగా... అసాంఘిక శక్తులు భయపడేలా పని చేయండి ❖ సోషల్ మీడియా సైకోలను కట్టడి చేయండి... ❖ జిల్లా ఎస్పీలతో సమావేశంలో సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ తనకు అత్యంత ప్రాధాన్యమైన అంశమని.... ఈ విషయంలో రాజీ అనేది లేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. లా అండ్ ఆర్డర్ బాగుంటేనే పెట్టుబడులు వస్తాయి. ప్రజలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వస్తాయి. రాష్ట్ర గ్రోత్ రేట్ పెరుగుతుంది. ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇదే నా విధానం అని సీఎం అన్నారు. జిల్లాల ఎస్పీల బదిలీ నేపథ్యంలో వారితో సీఎం సమావేశం నిర్వహించారు. శాంతి భద్రతలు సహా పలు అంశాలపై ఎస్పీలకు దిశా నిర్దేశం చేశారు. కొందరు ఎస్పీలు నేరుగా సమావేశానికి హాజరు కాగా... మరికొన్ని జిల్లాల ఎస్పీలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు.

మిగతా 2లో

## వైసీపీ అధ్యక్షుడికి రాజధానిపై స్పష్టత లేదు


### అమరావతి పై వైసీపీ నేత సజ్జల వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన మంత్రి నారాయణ

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:-



రాజధానిపై వైసీపీ అధ్యక్షుడికి నిలకడ లేదని ఆరోపించారు మంత్రి నారాయణ..అమరావతికి అనుకూలంగా అసెంబ్లీ లో ఒప్పుకున్న జగన్....రాజకీయ స్వార్థంతో మూడు రాజధానుల నాటకం ఆడారని నారాయణ ఎద్దేవా చేశారు..వైసీపీ నేత సజ్జల రామకృష్ణా రెడ్డి అమరావతి పై చేసిన వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు మంత్రి..విజయవాడ కలెక్టర్ కార్యాలయంలో మంత్రి నారాయణ మీడియా తో మాట్లాడారు.రాజధానికి 30 వేల ఎకరాలు కావాలని అసెంబ్లీ లో జగన్ చెప్పారని....ఆ తర్వాత పొలిటికల్ గేమ్ తో మూడు ముక్కలాట ఆడారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏ పార్టీ అయినా ప్రజాభిప్రాయం ప్రకారం రాజకీయం చేయాలి తప్ప...రూములో నలుగురు కూర్చుని ఇచ్చే సలహాల ప్రకారం కాదన్నారు..అమరావతి రాష్ట్రానికి రెండు చివర్లలో ఉన్న శ్రీకాకుళం,అనంతపురానికి మధ్యస్తంగా ఉందని....అమరావతికి రైల్వే కనెక్టివిటీ,పోర్టు, ఎయిర్పోర్ట్ కూడా దగ్గరలోనే ఉన్నాయన్నారు...చట్టాలు చేసే అసెంబ్లీ లో అమరావతికి అనుకూలంగా చేతులెత్తిన జగన్...మళ్ళీ ప్రభుత్వం రాగానే మాట మార్చాడని మండిపడ్డారు.అధికారంలో ఉన్నప్పుడు మూడు రాజధానులు అని....మళ్లీ అధికారం కోసం అమరావతి అని మాట మార్చడం కరెక్ట్ కాదన్నారు...ఇలాగైతే ఆ 11 సీట్లను కూడా ప్రజలు ఇవ్వరని అన్నారు..సజ్జల రామకృష్ణా రెడ్డి వైసీపీలో సీనియర్ నేత అని...ఆయన చెబితే వైసీపీ అభిప్రాయంగానే భావిస్తామన్నారు.. అమరావతి, విజయవాడ, గుంటూరు, మంగళగిరి, తెనాలి కలిపి భవిష్యత్తులో మహా నగరంగా చేయాలనేది సీఎం చంద్రబాబు ఆలోచన అన్నారు మంత్రి.

## డయేరియా వ్యాధి నివారణలో చేతులెత్తేసిన వైద్య ఆరోగ్యశాఖ



- వందల సంఖ్యలో బాధితులు- చికిత్స అందించడంలో ప్రభుత్వం విఫలం -కూటమి ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేసిన మేయర్ రాయన భాగ్యలక్ష్మి

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-

విజయవాడలో డయేరియా బాధితులకు చికిత్స అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మేయర్ రాయన భాగ్యలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రుల హడావుడి పర్యటలను తప్ప.. డయేరియా వ్యాప్తి నివారణకు తీసుకున్న చర్యలేవీ కనపడ్డం లేదని మండిపడ్డారు. తాడేపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... డయేరియా వ్యాప్తికి కారణం అన్నదానిపై ప్రభుత్వం ఒక హెల్త్ బులిటిన్ విడుదల చేయలేదు సరికదా కనీసం సమీక్ష కూడా నిర్వహించలేదని ఆక్షేపించారు. బాధితులు ఫోన్ చేస్తే కనీసం 108 కూడా అందుబాటులోకి రావడం లేదన్నారు. వారికి సరైన వైద్యం అందించేంత వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బాధితుల పక్షాన పోరాటం చేస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇంకా ఏమన్నారంటే... డయేరియా బాధిత ప్రాంతాల్లో పరిశోధనకు కనీసం ఒక వైద్య బృందం కూడా పర్యటించకపోవడం దారుణం. ఇది ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. వినాయకచవితి మండపాల దగ్గర ఆహారం, నిల్వ ఉంచి తినడం వల్ల డయేరియా వచ్చిందని తొలిరోజు చెప్పారు.

మిగతా 2లో

# సంపాదకీయం

## ట్రంప్ దెబ్బ.. భారత ఐటీ రంగం దారెటు?



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండోసారి వైట్‌హౌస్‌లో అడుగుపెట్టినప్పటి నుంచి ఆయన ఆర్థిక విధానాలు మళ్లీ భారత ఐటీ రంగాన్ని కుదిపేస్తున్నాయి. మొదటి టర్మ్‌లో టారిఫ్స్, వీసా డెనయల్స్‌తో ఇబ్బందులు పెట్టిన ట్రంప్, ఇప్పుడు హైర్ యాక్ట్ , హెచ్–1బీ వీసా మార్పుల ద్వారా భారతదేశపు ప్రధాన ఎగుమతి రంగానికే టార్గెట్ పెట్టినట్లు స్పష్టమవుతోంది.రిపబ్లికన్ సెనేటర్ బెర్నీ మోరెనో ప్రతిపాదించిన ఈ బిల్లు ప్రకారం, అమెరికా కంపెనీలు ఉద్యోగాలను విదేశాలకు తరలిస్తే 25% అదనపు పన్ను చెల్లించాలి. ఇది భారత ఐటీ కంపెనీలకు నేరుగా దెబ్బ. ఇప్పటికే అమెరికా మార్కెట్ మీద 60 శాతం ఆదాయంపై ఆధారపడి ఉన్న టీసీఎస్, ఇన్ఫోసిస్, విప్రో వంటి దిగ్గజాలకు ఈ అదనపు పన్ను లాభాలపై గట్టి కత్తిలా మారనుంది. ఫెడరల్, స్టేట్ పన్నులు కలిపి ఔట్‌సోర్సింగ్ ఖర్చు 60% వరకు పెరగనుందని నిపుణుల అంచనా. ఫలితంగా అమెరికన్ క్లయింట్లు కొత్త కాంట్రాక్టుల విషయంలో వెనకడుగు వేయడం ఖాయం.ట్రంప్ ప్రతిపాదనలలో మరో ప్రధాన అంశం హెచ్–1బీ వీసా సవరణలు. ఇకపై లాటరీ బదులు వేజ్–బేస్డ్ సెలక్షన్ విధానం. అంటే ఎక్కువ వేతనాలు ఇచ్చే ఉద్యోగాలకు మాత్రమే ప్రాధాన్యం. దీనివల్ల అమెరికాలో ఎంట్రీ–లెవెల్ జాబ్స్‌లో ఎక్కువగా చేరే భారతీయుల అవకాశాలు కోతకు గురవుతాయి. గణాంకాల ప్రకారం హెచ్–1బీ వీసాలలో 70–75% భారతీయులే పొందుతారు. ఈ మార్పులు అమలైతే, వేలాది మంది ప్రతిభావంతుల కెరీర్ అవకాశాలు తగ్గిపోవడం ఖాయం. గతంలో ట్రంప్ టర్మ్‌లో వీసా డెనయల్స్ 24% వరకు పెరిగిన దాఖలాలు ఉన్నాయంటే, ఈసారి పరిస్థితి మరింత కఠినమయ్యే అవకాశం ఉంది.ఐటీ రంగం భారత జీడీపీకి 8% సహకరిస్తోంది. ఉద్యోగాలు, ఆదాయాలు, ట్యాక్స్ కలెక్షన్లు అన్నీ అమెరికా మార్కెట్‌తో ముడిపడి ఉన్నాయి. హైర్ యాక్ట్, వీసా కఠినతల వలన రెండు లక్షలకు పైగా ఐటీ ప్రొఫెషనల్స్ ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉంది. అమెరికాలో లోకల్ హైరింగ్ పెంచాల్సి రావడం కంపెనీల ఖర్చులను రెట్టింపు చేస్తుంది. రెమిటెన్సెస్ పైన పన్ను పెంపు భారత ఆర్థిక వ్యవస్థకు మరో దెబ్బ. మొత్తానికి, ట్రంప్ విధానాలు భారత టెక్ రంగాన్ని ఆర్థికంగా బలహీనపరచే దిశగా సాగుతున్నాయి.ఇప్పుడైనా భారత ఐటీ రంగం అమెరికా మార్కెట్‌పైనే ఆధారపడే పాత వ్యూహాన్ని మార్చుకోవాలి. ఆగ్నేయాసియా, యూరప్, మధ్యప్రాచ్యంలో కొత్త అవకాశాలను వెతుక్కోవాలి. కేవలం ఔట్‌సోర్సింగ్ కాదు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, సైబర్ సెక్యూరిటీ వంటి అధిక విలువ కలిగిన సేవల వైపు దృష్టి సారించాలి. ప్రభుత్వం కూడా బడ్జెట్‌లో ట్యాక్స్ ఇన్సెంటివ్స్, స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లతో రంగాన్ని బలోపేతం చేయాలి. ట్రంప్ చర్యలు అమెరికన్ వర్కర్లకు రక్షణగా కనిపించవచ్చు. కానీ అవి భారత ఐటీ రంగానికి తీవ్రమైన సవాలే. అమెరికా మీద ఆధారాన్ని తగ్గించకపోతే, ఇది దీర్ఘకాలికంగా దేశ ఆర్థికానికి ముప్పే. ఈ పరిస్థితుల్లో భారత ఐటీ రంగానికి ఒక్కటే మార్గం.. మార్కెట్ వైవిధ్యం, ఇన్నోవేషన్, అధునాతన టెక్నాలజీ సర్వీసులలో పెట్టుబడి. లేకపోతే, ట్రంప్ విధానాలు మన టెక్ రంగం వృద్ధిని బలహీనపరచడమే కాకుండా, దేశ ఆర్థిక భవిష్యత్తుపై గాఢమైన నీడ వేసే ప్రమాదం ఉంది.

## కూటికే లేక ఎన్నో కాపురాలు కూలుస్తూ..?

మొదటిపేజీ తరువాయి

గలత్ పనులకు మొదలు పెట్టింది.గమనించిన భర్త గాడితప్పుతుందని గొడవ చేస్తే అమ్మ జ్యుసు ఇస్తే నాన్న గ్లాసు అందించడం అలవాటున్న ఆ కుటుంబం ముక్కు పచ్చలారని పిల్లలు వదిలి దుబాయ్ కి పోయి దిక్కుమాలిన పనులెన్నో చేసి దుబాయ్ రాజన్ ని తాళి కట్టమని అడిగేతే అమ్మో ఇది తాళికే ఎగతాళి చేసేలా ఉంది దీని తంతని తన్ను తరిమి వేస్తే అసలు ఊరికి చేరుకుని అమ్మ జ్యుసు నాన్న గ్లాసులో ఆలన పాలన చేస్తూ అమ్మ కనుసన్నల్లో అపర మేధావి అనన్య విద్వంసుడు దగ్గర ఆలపనలు నేర్చి అమ్మ సాక్షిగా అరేంగేట్రం మొదలు పెట్టింది. అమ్మ అలన నాన్న లాలనతో అప్పటికే అవురావుమంటున్న అతి పెద్ద లోకం లోకి కాలుపెట్టి అనతి కాలం లోనే రామా నీ గాణమే అపార మధురం నీ కూని రాగాలు వింటుంటే కలవరం పుడుతుందని కుంటి వాడితో కాపురం మొదలు పెట్టి అసలు కాపురంలో నిప్పులు పోసింది.

అలా మొదలైన కాపురం కాపురంలో ఎన్నో కుట్రలు కుతంత్రాలు ఇలా పిండాలని పాచిపోయిన లడ్డుల వలె విసిరి పారేసి ఆ గాణాన్ని అనుక్షణం అనుమానిస్తూ ఉండగా అందుకు బడ్డి కొట్టు కీలకం కాగా కూ కూ అమ్మ కలహాలను కప్పి పుచ్చుతూ ఉండగా ఆ కూని రాగం కాన రాని లోకాలకు చేరుకుంది.అయ్యో రామా నన్ను ఒంటరిని చేసావా అంటూ పిండ ప్రదానం అవ్వక ముందే పుండు పుట్టిన వాడితో ప్రేమాయణం సాగించడం మొదలు పెట్టగా హైదరాబాద్ శంకరుడు బుల్లెట్ ఫేమ్ ను బరిలోకి దింపి యూఊసుపోదు నాకు ఈ బుద్ది పోదంటూ ఉత్తుత్తి పలుకులు పలుకుతూ ఉండగా ఈ ప్రపంచంలో తనకు మించిన స్వరమాంత్రికుడు లేడని తనకు తానే అత్తారింటికి దారేది సినిమాలో బ్రహ్మానందం పాత్రలాగా హీరో విలన్,హీరోయిన్ భాస్కర్ అవార్డు లతో కామెడీ చేసి నట్లు ఏజు గేజు కూడా లెక్క చేయని రంగురాళ్లోడిని రంగంలో కి దింపి రాజుగారి పాలెం రోడ్లన్ని గుంతల మయం అయ్యేలా మామయ్య అంటూ మాములు వేషాలు వేస్తే ముసలోడు పడుచోడి లాగా పరుగులు తీస్తుండగా టిల్లు టిల్లు బలే ఉంది త్రిల్లు అంటూ తిరుగుడు మొదలు పెట్టగా బేబి తో బహుదూరం ప్రయాణం ప్లాన్ చేస్తే బేబి ఐడి కార్డు తో ఎక్కడ ఏ అవరోధం వచ్చిన సాటీ ఖాఖీ తన కట్టుకున్నదని చెబుతూ కాలాన్ని కొనసాగుతున్న తరుణంలో టిల్లుతో తాటి కాయల మాటున ఉండగా ఖాకీల కంట పడితే గుట్టుచప్పుడు కాకుండా కాపాడి అమ్మ జ్యుసు తో అల్లుడయి పోదామని ఆకాశం కు ఎగిరిన ఈ అందగాడు అందమైన సెల్ ఫోన్, ఆయిల్ లేని ఎలక్ట్రానిక్ బైక్ ఇస్తే అక్కడ హ్యాండిచ్చి అక్కడికి పోతే అర్ధ రూపాయి వస్తుందని అవకాశం ఇస్తే వాడికి హ్యాండిచ్చి బాపట్ల బీచ్ లో భూమి పూజ మొదలై కోటప్పకొండ లో కొత్త కాపురానికి శ్రీకారం చుట్టగా అన్ని తానేనని ఉహించుకున్న టిల్లుకు తిక్క పుట్టగా తన కలలు ప్రపంచంలో ఎన్నో కూని రాగాలు తీస్తూ కారులో నే కాపురాలు చేసిన కుర్రాడు ఓ కంట కనిపెడుతూ ఉండగా కొత్త కాదు ప్రయాణం బైట పడింది. అయ్యో ఇదేమిటని కృంగి పోయి కుసించి పోతున్న ఆ కాంత బాధితులంతా ఒకచోటి కి చేరుకుని కథలు చెప్పుకుంటూ ఉంటుంటే ఓ నైస్..యూ..ఉస్ అనే శబ్ద తరంగాలు అందరిని సంభ్రచ్చార్యానికి గురిచేసాయి. ఇవన్నీ ఒక విధమైతే పూటకో కాపురానికి శ్రీకారం చుడుతూ గుట్టు చప్పుడు కాకుండా ఉంటూ సేమ్ టు సేమ్ గా ఉన్న పుండు పుట్టిన వాడి ఇంకో కాపురంలో ఈ కాపురాల కలహాలు కొట్లాట పెడితే ఆ కేసు కోసం ఎన్నో కార్లు ఎక్కిన పలితం లేక పోయింది.

చివరికి కారు కాపురం లేని కరుణతో అసలు కథలు బైటికి రాకుండా కొత్త కాపురాల గుట్టు రట్టు కాకుండా ఆత్మ కథలు రాయడం మొదలు పెట్టి తన అల్లరి బ్రతుకు కోసం అందరి బ్రతుకులు అల్లరి చేస్తూ తన అలవాటు పడిన జీవితాన్ని హాయిగా నడుపుతున్న తరుణంలో కొత్త కాంతి ఈ కాంత కళ్లల్లో పడి ఉన్న కాపురం లో వేరు కుంపట్లు పెట్టి అమ్మ జ్యుసు, నాన్న గ్లాసు సహకారంతో కాపురానికి సిద్ధమై సహజీవనం నుంచి ఒరిజినల్ జీవనానికి తాళికట్టు శుభవేల మెడలో ...అని కొత్త రాగం మొదలు పెట్టగా పాత రాగాలన్ని ఒక్కటై ఈ పాపాల కు ఫుల్ స్టాఫ్ పెట్టలని సిద్ధం కాగా అయ్యో ఒక కోటి కొట్టేసారు ..ఇంకా ఉన్న కోట్లు కొట్టేయ్యడానికి ఇలా కానీ మాటలు అంటున్నారని అంటుంటే ఆ కాంతుడు ఆహా ఈ కాంత ఈ లోకంలో ఉండవలసినది కాదు అయ్యేయ్యో ఎంతటి కష్టమొచ్చేనేని ఎలా ఎలా అని పిల్లలు కానీ పిల్లలు తండ్రి కానీ తండ్రి అయ్యి ఎంతో తపన పడుతున్నట్లు తెలియ వస్తోంది. అయితే ఈ తప్పుడు కాంత కాపురాలు తెలిస్తే ఆ కాంతి ఇక ఈ లోకం లో కనిపించకుండా పోతుందేమోనన్న కలత చెందుతున్నారు కొంతమంది.చివరికి ఈ కాంత ఇంకెంత మంది కాపురాలలో కాంతులు తొలగిస్తుందని కంగారు పడుతూ ఇక వీటిని కట్టడి చేసే వారు లేరా అని కళ్ళలో ఒత్తులు వేసుకుని ఎవరో ఒక్కరు ఎప్పుడో ఒకప్పుడు రాక పోరా ఎదురుచూస్తూ ఉన్నారు...

**ఇది అంతులేని కథ...ఇంకా ఉంది..**

## నేడు పిడుగులతో కూడిన వర్షాలకు అవకాశం

మొదటిపేజీ తరువాయి

మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. శనివారం సాయంత్రం 5 గంటల నాటికి తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడి, ఏలూరు జిల్లా లింగపాలెంలో 87. 2మిమీ, గుంటూరు జిల్లా పెదకాకానిలో 77.2మిమీ, పల్నాడు జిల్లా సత్తెనపల్లిలో 75మిమీ, గుంటూరు జిల్లా వల్లభపురంలో 74మిమీ, గుంటూరులో 72. 2మిమీ,నూజివీడులో 71మిమీ, కృష్ణా జిల్లా తోట్లవల్లూరులో 70.7మిమీ,కౌతవరంలో 70.2మిమీ, ప్రకాశం జిల్లా దర్శిలో 68.5మిమీ చొప్పున భారీ వర్షపాతం, 47 ప్రాంతాల్లో 40మిమీకు పైగా వర్షపాతం రికార్డైందని ప్రఖర్ జైన్ వెల్లడించారు.

## 14 జిల్లాలకు కొత్త ఎస్పీలు

మొదటిపేజీ తరువాయి

ఇప్పటికే ఎస్పీలుగా కొనసాగుతున్న వారిలో ఎఆర్ దామోదర్‌ను విజయనగరం జిల్లాకు, విద్యాసాగర్ నాయుడును కృష్ణాజిల్లాకు, వకుల్ జిందాల్‌ను గుంటూరు జిల్లాకు బదిలీ చేశారు. డి. కృష్ణారావును పల్నాడు జిల్లాకు, హర్షవర్ధన్ రాజును ప్రకాశం జిల్లాకు, తుషార్ డూడిని చిత్తూరు జిల్లాకు,సతీష్ కుమార్ ను శ్రీ సత్యసాయి జిల్లాకు బదిలీ చేశారు. శ్రీకాకుళం, పార్వతీ పురం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదా వరి, ఏలూరు, ఎన్టీఆర్, అనంతపురం, కర్నూలు జిల్లాల ఎస్పీలు యథాతథంగా కొనసాగనున్నారు.14 జిల్లాలకు కొత్త ఎస్పీలను నియమిస్తూ డీజీపీ హరీశ్‌కుమార్ గుప్తా ఉత్తర్వులు జారీ చేశారు. 7 జిల్లాలకు కొత్త అధికారులను నియమించగా మరో 7 జిల్లాలకు ఇతర జిల్లాల నుం చి బదిలీ చేశారు. 12 జిల్లాల్లో ప్రస్తుతం ఉన్నవారినే ఎస్పీలుగా కొనసాగిస్తూ ఆదేశాల్లో పేర్కొన్నారు.

## డయేరియా వ్యాధి నివారణలో చేతులెత్తేసిన వైద్య ఆరోగ్యశాఖ

మొదటిపేజీ తరువాయి

మొదటిరోజు ఉదయం 11 మంది బాధితులుంటే... సాయంత్రానికి అది 100 మందికి చేరింది. అప్పుడూ కూడా ప్రభుత్వం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు సరైన అవగాహన కలిగించలేదు. ఒక స్కూల్లో క్యాంపు పెట్టి... చుట్టుపక్కల ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్ల నుంచి కాలం చెల్లిన మందులు అందించారు. ఒక పేషెంట్ తనకు అందించిన మందులు మీద డేట్ ఎక్స్ ఫైర్ అయిందన్న విషయం గమనించి చెప్పేవరకు కూడా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది దాన్ని గమనించకపోవడం అత్యంత దారుణం. ఇవాల్టికి 244 మంది అధికారికంగా డయేరియా బారిన పడ్డారంటే ప్రభుత్వ పాలన ఎంత అధ్వాన్నంగా ఉందో అర్థం అవుతుంది. ఇంత జరుగుతుంటే ఆ ప్రాంతంలో హోటళ్లు, చికెన్ సెంటర్లు, ఇతర షాపులను క్లోజ్ చేయించిన ప్రభుత్వం ఆ ప్రాంతంలో ఉన్న వైన్ షాపు అర్ధరాత్రి వరకు తెరిచి ఉంచినా పట్టించుకోవడం లేదు. కారణం ఈ ప్రభుత్వానికి వీళ్ల జేబులు నింపుకోవడానికి, వాటి ద్వారా ఆదాయం పొందడం మీద ఉన్న శ్రద్ధ ప్రజల ఆరోగ్యం మీద లేదు. నాలుగు రోజులగా డయేరియాతో బాధపడుతూ నరసింహ అనే వ్యక్తి మరణించాడు. వాస్తవానికి నాలుగు రోజుల క్రితమే బాధితుడు తమ్ముడు కుటుంబం డయేరియాతో ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నారు. కానీ ప్రభుత్వం మాత్రం అదే ఇంటిలో ఉంటున్న నరసింహ గురించి పట్టించుకోలేదు. ఇంటింటికీ సర్వ చేశామని చెబుతున్న ప్రభుత్వం.. నరసింహను గుర్తించి సకాలంలో ఆసుపత్రిలో చేర్చి ఉంటే బాధితుడికి చికిత్స అందించి ఉండేవారు. ఇదే విషయాన్ని అడిగితే బాధితుడు మద్యం అతిగా సేవించడం వల్ల చనిపోయాడని చెబుతున్నారు. డయేరియాతో ప్రభుత్వం అన్ని షాపులను మూసివేసినప్పుడు మద్యం షాపులను మాత్రం ఎందుకు తెరిచి ఉంచింది ? ప్రభుత్వం చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా వ్యవహరిస్తోంది. పాలన పూర్తిగా పడకేసింది.డయేరియాకు కారణాలను ఇంతవరకు ప్రభుత్వం చెప్పలేకపోవడం దారుణం. ఇది ప్రజారోగ్యం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనం, చంద్రబాబు నాయుడు, కూటమి నాయకులు బాధిత ప్రాంతాల్లో హడావుడి చేయడం తప్ప... వారికి సరైన వైద్యం అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మేయర్ భాగ్యలక్ష్మి ఆగ్రహం వ్యక్తం చేసారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బాధితుల పక్షాన నిలబడుతుందని స్పష్టం చేసారు.

## శాంతి భద్రతలకు ప్రాధాన్యం...

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ ”రాజకీయ ముసుగులో నేరాలను ఉపేక్షించకండి. నేరాల తీరు మారింది. కొత్త తరహా నేరాలు... కొత్త తరహా నేరస్తులు వచ్చారు. ఈ విషయంలో పోలీసులు కూడా అప్ డేట్ కావాలి. అప్పుడే శాంతి భద్రతలను పటిష్టంగా కొనసాగించగలం.” అని సీఎం అన్నారు.ఫ్యాక్షన్‌ను అంతం చేశాం... రౌడీయిజాన్ని రూపుమాపాం “అన్ని కోణాల్లో ఆలోచించి మీకు ఎస్పీలుగా అవకాశం ఇచ్చాను. బెస్ట్ ఫెర్మామెన్స్‌తో ప్రభుత్వానికి మంచి పేరు తేవాలి. తొలిసారి సీఎం అయినప్పటి నుంచి నా ఫోకస్ లా అండ్ ఆర్డర్ మీదే ఉండేది. ఫ్యాక్షనిజం, నక్సలిజం, రౌడీయిజం, మత ఘర్షణలు వంటి వాటి విషయంలో చాలా కఠినంగా ఉండేవాడిని. ఫ్యాక్షన్ అణిచివేత కోసం మా పార్టీ ప్రజా ప్రతినిధులను కూడా అరెస్టు చేసిన సందర్భాలు రాయలసీమలో ఉన్నాయి. అంత కఠినంగా ఉండడం వల్లనే నాడు ఫ్యాక్షన్‌ను దూరం చేయగలిగాం. ఫ్యాక్షన్‌లో ప్రాణాలు కోల్పోయిన వారి పిల్లలను ఎన్టీఆర్ మెమోరియల్ స్కూల్‌లో చదివించాను. వారు మళ్లీ ఫ్యాక్షన్ వైపు వెళ్లకుండా చర్యలు తీసుకున్నాను. నాడు తెలంగాణలో నక్సల్ విషయంలో చాలా భయంకరమైన పరిస్థితులు ఉండేవి. తెలంగాణ పల్లెల నుంచి హైదరాబాద్ సరిహద్దు జిల్లాల వరకు నక్సలైట్లు ఉండేవాళ్లు. దీంతో చాలా మంది తెలంగాణ నేతలు ఎన్నికల సమయంలో తప్ప గ్రామాలకు వెళ్లే వాళ్లు కాదు. ఒకసారి పోలీస్ స్టేషన్ పేల్చివేస్తే పోలీసులు వెళ్లడానికి భయపడ్డారు. నేను స్వయంగా వెళ్లి పోలీసుల్లో స్థైర్యం నింపాను. తరువాత గ్రేహౌండ్స్ వంటి విభాగాలను తెచ్చాం. దీంతో నక్సలిజాన్ని అణిచి వేశాం.

నాడు ఉప ప్రధానిగా ఉన్న అద్వానీని ఆహ్వానించి ఈ కార్యక్రమాలు వివరించాను.’ అని సీఎం చంద్రబాబు అన్నారు. కఠినంగా ఉన్నాను కాబట్టే నాపై అలిపిరిలో దాడి చేశారు “నాడు చాలా కఠినంగా ఉన్నాను కాబట్టే అలిపిరిలో నాపై దాడి చేశారు. నాపై దాడి సమయంలో ముందు అది ప్రమాదం అనుకున్నాను. కానీ బాంబు దాడి అని అక్కడకు వచ్చిన ఎస్పీ చెప్పారు. నాతో ఆసుపత్రికి ఎందుకు వచ్చారు..? వెంటనే ఆ ఏరియాను బ్లాక్ చేసి సెర్చ్ ఆపరేషన్ చేయండని ఆదేశించాను. ఇంకా ఏమైనా క్లైమోర్ మైన్లు ఉంటే తొలగించాలని... వేరే వాళ్లకు వాటితో ప్రమాదం వాటిల్లకుండా చూడాలని పోలీసులకు చెప్పాను. దొరికిపోతాం అనే భయం ఉంటే నేరాలు తగ్గించవచ్చు. బెజవాడలో రౌడీ వ్యవహారాలు ఎక్కువగా ఉండేవి. సమర్థులైన అధికారులతో ఇక్కడ రౌడీయిజం లేకుండా చేశాం. నాడు కఠినంగా వ్యవహరించడం వల్లనే హైదరాబాద్‌కు పెట్టుబడులు వచ్చాయి. నేడు బ్రాండ్ అయ్యింది. మనం తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తులో అనేక మార్పులకు కారణం అవుతాయి.” అని చంద్రబాబు అన్నారు.రాజకీయ ముసుగులో చేసే నేరాలను కట్టడి చేయండి “ఒకప్పుడు రాజకీయ నాయకులు అవసరానికి రౌడీలను, క్రిమినల్స్‌ను వాడుకునే వాళ్లు. అయితే నేడు రాజకీయాల ముసుగులో నేరాలు చేస్తున్నారు. పాలిటిక్స్‌ను క్రిమినలైజ్ చేశారు. వివేకా హత్య విషయంలో ఏం జరిగిందో ప్రతి పోలీసు అధికారి స్టడీ చేయాలి. ఒక దారుణ హత్యను గుండెపోటు అన్నారు... తరువాత హత్య అన్నారు... తరవాత నాపై నెట్టారు... సీబీఐ కావాలి అన్నారు...తర్వాత వద్దు అన్నారు... ఇలా ఒక్కటి కాదు... దేశంలో మరే కేసులోనూ ఇన్ని మలుపులు ఉండవు. పోలీసు అధికారులకు ఇదొక పెద్ద కేస్ స్టడీ. ఇదొక్కటే కాదు... మొన్న మన ప్రభుత్వంలో సింగయ్య మృతి ఉదంతాన్ని గమనించే ఉంటారు. వాళ్ల కారు కింద పడి వాళ్ల కార్యకర్త చనిపోతే కూడా పట్టించుకోలేదు. దాన్ని దాచి పెట్టారు. రెండు రోజుల తరువాత వీడియో బయటపడకపోతే ఘటన ఎలా జరిగిందో కూడా తెలిసేది కాదు.

ఈ విషయంలో పోలీసు అధికారులు తప్పుడు ప్రచారాన్ని నమ్మారు. చివరికి విషయం బయటపడ్డాక... కార్యకర్తపై కారు ఎక్కించిన పార్టీ నేతలే బాధిత కుటుంబంతో ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడించారు. అంబులెన్స్ లో ఏదో జరిగిందని చెప్పే ప్రయత్నం చేశారు. అంటే వాళ్ల క్రిమినల్ పాలిటిక్స్ ఎలా ఉంటాయో మీరు అర్థం చేసుకోవాలి. అలాంటి వాళ్లు ఉన్న రోజుల్లో మనం ప్రభుత్వాలు నడుపుతున్నామనేది మీరంతా గుర్తుంచుకోవాలి.” అని ముఖ్యమంత్రి వివరించారు.సాంకేతిక సాయం తీసుకోండి “నేడు నేరాల తీరు మారింది. అంటే మీ దర్యాప్తు తీరు కూడా మారాలి. టెక్నాలజీని 100 శాతం ఉపయోగించుకోండి. ఇన్వెస్టిగేషన్‌లో టెక్నాలజీతో బెస్ట్ రిజల్ట్ ఇస్తుంది. సీసీ టీవీలు లేకపోతే పాస్టర్ ప్రవీణ్ మృతిని ప్రభుత్వానికి చుట్టేవాళ్లు. ప్రవీణ్ మృతి విషయంలో వాస్తవాలను టెక్నాలజీతో స్పష్టంగా చెప్పగలిగాం. లేకుంటే రాష్ట్రంలో శాంతి భద్రతలకు ఎంత నష్టం జరిగిదో... ఎన్ని గొడవలు జరిగేవో ఆలోచించండి. ప్రజలతో ఫ్రెండ్లీగా... అసాంఘీక శక్తులు భయపడేలా పని చేయండి. సోషల్ మీడియా సైకోలను కట్టడి చేయండి. మహిళల వ్యక్తిత్వ హననం చేసే వాళ్లను ఉపేక్షించకండి. సోషల్ మీడియా ఫేక్ ప్రచారాలు, సైబర్ క్రైం, క్రిమినల్ పాలిటిక్స్ బిగ్ ఛాలెంజ్ గా మారాయి. ఫ్రెండ్లీ పోలీసింగ్ ఉండాలి... క్రిమినల్స్ కు భయం ఉండాలి.

తప్పు చేస్తే దొరుకుతాం అనే ఆలోచన వస్తే నేరాలు తగ్గుతాయి. ప్రజా ప్రతినిధులతో సామరస్యంగా, సమన్వయంతో పని చేయండి. తప్పు చేస్తే మాత్రం ఏ పార్టీ వాళ్లను అయినా శిక్షించండి. ఈ విషయంలో రాజీలేదు. మా ఎమ్మెల్యేలు, మంత్రులు చెప్పేదానిలో మంచి ఉంటే పాటించండి. తప్పు ఉంటే చేయమని చెప్పను. మా పార్టీ వాళ్లు చెప్పరు. ఇది కూటమి విధానం.” అని సీఎం అన్నారు.రియాక్ట్, రీచ్, రెస్పాండ్, రిజల్ట్ విధానంపై దృష్టి పోలీసు అధికారులు, సిబ్బంది రియాక్ట్ రీచ్, రెస్పాండ్, రిజల్ట్ అనే విధానంలో పనిచేయాలని ముఖ్యమంత్రి సూచించారు. "ఏదైనా తీవ్రమైన ఘటన జరిగిన వెంటనే కిందిస్థాయి సిబ్బందిపై వదిలేయకుండా వెంటనే రియాక్ట్ అవ్వండి. అవసరమైన మేరకు క్రైమ్ స్పాట్ కు రీచ్ అయ్యి.. సాక్ష్యాధారాల సేకరణ, దర్యాప్తులో అవసరమైన చర్యలు చేపట్టండి. మీడియాతో పాటు సామాజిక మాధ్యమాల్లో ఉద్దేశ పూర్వకంగా లేక సమాచార లోపంతో జరిగే ప్రచారంపై వెంటనే రెస్పాండ్ అవ్వండి. ముఖ్యంగా ఫేక్ ప్రచారాలని తేలితే కఠిన చర్యలకు వెనుకాడకండి. వ్యక్తిగత సమస్యలతో ప్రభుత్వ సహాయం కోసం వచ్చే వారిపట్ల సానుభూతితో పాటు మానవీయకోణంలో రెస్పాండ్ అవ్వండి. అదే సమయంలో ప్రతీ కేసులో త్వరగా రిజల్ట్ వచ్చేలా దర్యాప్తును పూర్తి చేయండి. పై స్థాయి నుంచి స్టేషన్ హౌస్ ఆఫీసర్ వరకూ రియాక్ట్ , రీచ్, రెస్పాండ్ , రిజల్ట్ విధానాలను అవలంబిస్తే మనది...బెస్ట్ పోలీసింగ్ అవుతుంది’ అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. నిరసనల పేరుతో జరిగే కుట్రలను సహించొద్దు “అనేక సమస్యలను దాటుకుని నేడు రాష్ట్రాన్ని గాడిన పెట్టాం. సంక్షేమం, అభివృద్దిని పట్టాలు ఎక్కించాం. చెప్పిన హామీలు అన్నీ అమలు చేస్తున్నాం. అయితే ఈ సమయంలో రాజకీయ ముసుగులో కొందరు అలజడులు చేయాలని చూస్తున్నారు.

ఇలాంటి వారిని ఉపేక్షించేది లేదు. ప్రతిపక్షాలు పర్యటనలు చేసుకోవచ్చు... కార్యక్రమాలు నిర్వహించుకోవచ్చు. నేను వాటికి వ్యతిరేకం కాదు. అయితే చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తామంటే అంగీకరించేది లేదు. ఈ విషయంలో జిల్లా అధికారులు కూడా స్పష్టంగా ఉండాలి. నేడు దేశం వేగంగా అభివృద్ధి చెందుతోంది. 2029లో ఎన్డీఏ మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. మోదీ 4వ సారి ప్రధాని అవుతారు. 2047 నాటికి దేశం ప్రపంచంలో నెంబర్ 1 అవుతుంది అనడంలో సందేహం లేదు. అయితే ఈ సమయంలో వచ్చే ప్రతి అవకాశాన్ని మనం అందిపుచ్చుకోవాలి అనేదే నా తపన, ఆలోచన. దీనికి అవసరమైన సహకారం అధికార యంత్రాంగం అందించాలి. రాష్ట్రం బాగుంటే మనం అంతా బాగుంటాం. ఈ క్రమంలో అత్యంత ముఖ్యమైనది లా అండ్ ఆర్డర్. అందుకే సుదీర్ఘ కసరత్తు తరువాత అన్ని అంశాలు చూసి మీకు అవకాశం ఇచ్చాను. ప్రూవ్ చేసుకోండి. బెస్ట్ ఫెర్ఫామెన్స్ చూపించండి. ఆల్ ది బెస్ట్.’ అని సీఎం చంద్రబాబు అన్నారు.

# ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణ


ఆదివారం , 14 సెప్టెంబర్, 2025

## జాతీయ ఐక్యత, సాంస్కృతిక గర్వాన్ని ప్రోత్సహిస్తున్న భాష హిందీ



ప్రజాభూమి పోరుమామిళ్ల :

బి. కోడూరు మండలంలోని సగిలేరు గురుకుల పాఠశాలలో హిందీ దివస్ ను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో రచయిత హిందీ అధ్యాపకులు రామ్మోహన్ బొల్లు మాట్లాడుతూ భారతదేశం భారతదేశం విభిన్న భాషలకు నిలయమని, దేశాన్ని ఏకం చేసే సిన గుణం హిందీ భాషకు మాత్రమే ఉంది అన్నారు. భాష అంటే కేవలం మనుషుల మధ్య భావం మాత్రమే కాదని మనుషుల మధ్య దృఢమైన బంధం అన్నారు ఈ దినోత్సవం సందర్భంగా గోడ పత్రాలను ప్రతి పాఠముకు తయారుచేసినవి విద్యార్థులకు ఎగ్జిబిషన్ లాగా ఏర్పాటు చేశారన్నారు ఏర్పాటు చేశారు మరియొక హిందీ ఉపాధ్యాయురాలు పర్వీన్ గారు మాట్లాడుతూ మన జాతీయ భాష హిందీ దినోత్సవం నేపథ్యం ప్రాముఖ్యతను తెలియజేశారు ప్రిన్సిపాల్ చెన్నయ్య మాట్లాడుతూ హిందీ భాషా నైపుణ్యం గురించి చెప్పారు గురించి మాట్లాడారు గురించి మాట్లాడారు కే సుబ్బయ్య వైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భాష గొప్పతనం గురించి విద్యార్థులకు తెలియజేశారు ఈ సందర్భంగా పలు ఉపాధ్యాయులు హిందీ భాష గొప్పతనాన్ని గురించి మరియు అధికార భాష ను ఏ విధంగా ఉపయోగించుకోవాలో తెలియజేశారు ఈ సందర్భంగా విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో ఆదినారాయణ రెడ్డి, నరేంద్ర, సుభాష్, పి. చిన్నయ్య, బి. చిన్నయ్య, సుధాకర్, హుస్సేన్, విజయ్, నాగేశ్వరరావు, కోటప్ప, భరత్ కుమార్ రెడ్డి, గంగన్న, రామ కాంత్ రెడ్డి, మంత్రి రెడ్డి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## పోలేరమ్మ త్రిశూల ప్రతిష్ట విజయవంతం చేయండి హిందూజేఏసీ నాయకులు



ప్రజాభూమి,పులివెందుల

పులివెందులలో 500 సంవత్సరాల క్రితం కొలువైన గ్రామదేవత పోలేరమ్మ త్రిశూల ప్రతిష్టాపన కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని హిందూ ఐక్యవే దిక నాయకులు బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వంగళ శశిభూషణ్ రెడ్డి, బలిజ సంఘం అధ్యక్షుడు గూడూరు ప్రసాద్, బిజెపి సాంస్కృతిక కార్యక్రమా ల రాష్ట్ర కన్వీనర్ దాసరి భాను ప్రకాష్, వెంకట సుబ్బయ్య, కొంగన పల్లె మురళి, దాసరి ప్రవీణ్, దాసరి కార్తీక్, జై హిందుస్థాన్ పార్టీ రాష్ట్ర అధ్యక్షు లు వంగల గోవర్ధన్ రెడ్డి, హిందూ ఐక్యవేదిక కన్వీ నర్ కొప్పల శ్రీనివాస్ రెడ్డి, చదలవాడ శ్రీనివాసు లు, శనివారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు ఆదివారం జరిగే పోలేరమ్మ త్రిశూల ప్రతిష్ట కార్యక్రమాన్ని హిందువు లంతా పెద్ద ఎత్తున పాల్గొని త్రిశూల ప్రతిష్ట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు .ఈ కార్యక్రమానికి పులివెందుల ప్రాంతం నుంచే కాకుండా చుట్టుపక్కల గ్రామాలు కడప జిల్లా వ్యాప్తంగా హిందువులంతా పాల్గొననున్నారని వారు తెలిపారు.త్రిశూల ప్రతిష్ట కార్యక్రమం ఉదయం ఎనిమిది గంటలకు అంకాలమ్మ దేవస్థానం దగ్గర బోనాలు ఎత్తుకొని పోలేరమ్మ గుడి దగ్గర సమర్పించడం జరుగుతుందని మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్నదాన కార్యక్రమం ఉంటుంద ని శాకాహారులకు వాసవి కళ్యాణ మండపంలో, మాంసాహారులకు మిస్సమ్మ బంగ్లా దగ్గర అన్నదాన అకౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు.ప్రతిష్ట కార్యక్రమానికి వచ్చే భక్తులందరికీ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యా లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతకు ముందుగా అమ్మవారికి వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ,గజ్జల గంగిరెడ్డి ,వీరబోయిన ప్రసాద్, నవీన్, రాజశేఖర్, హిందూ జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు
### పులివెందుల రూరల్ సీఐ ఎన్.వి రమణ

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల నియోజకవర్గం లోని లింగాల, సింహాద్రిపురం, తొండూరు, పలు ప్రాంతాల్లో ఎక్కడైనా బెల్ట్ షాపు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పులివెందుల రూరల్ సీఐ రమణ హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ రూరల్ పరిధిలో ఎక్కడైనా బెల్ట్ షాపులు నిర్వస్తుంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. వాహనదారులు ఇంటి నుండి బయటకి వచ్చేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా ఉండాలన్నారు.మద్యం సేవించి వాహనాలు నడపడం, సెల్ఫోన్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డ్రైవింగ్ చేస్తున్నప్పుడు ఇంటిదగ్గర తమ కుటుంబాన్ని గుర్తు చేసుకోవాల న్నారు.అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని మట్కా,పేకాట, అక్రమ మద్యం నిర్వహిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## కొంగనపల్లె కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో పోలేరమ్మకు చీర,సారె

ప్రజాభూమి,పులివెందుల

నేడు నిర్వహించబోయే పోలేరమ్మ త్రిశూల ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా శనివారం కొంగనపల్లె కుటుంబ సభ్యులు మురళి, కొండలరావు, శ్రీనివాసులు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి చీర సారె ను సాంప్రదాయ పద్ధతిలో అమ్మవారికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులివెందులలో 500 సంవత్సరాల క్రితం కొలువైన గ్రామదేవత పోలేరమ్మ అన్నారు. ఎప్పుడు ఏ కార్యక్రమం జరిగినా అమ్మవారికి చీర సారె మా ఇంటి నుండి రావడం జరుగుతుందన్నా రు. ఈ కార్యక్రమంలో హిందూ జేఏసీ నాయకులు శశి భూషణ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాసులు, అంగడి నాగేంద్ర, భాను ప్రకాష్, కడియాల లక్ష్మీనారాయణ, ప్రసాదు, రాజశేఖర్, సోమేశ్వర్ రెడ్డి,కుల్లాయప్ప, శివారెడ్డి, రవిశంకర్, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా అభివృద్ధికి ఆయా శాఖల అధికారులు సహకారం అందించాలి
### నూతన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి

జిల్లా అభివృద్ధికి ఆయా శాఖల అధికారులు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, కలెక్టర్ల కాన్ఫరెన్స్ నేపథ్యంలో ఆయా శాఖల పరిధిలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాల్సిన ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలన్నారు. గత కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో ఆయా శాఖల పరిధిలో వచ్చిన సమస్యలకు సంబంధించిన వివరాలను తెలపాలన్నారు. రాష్ట్రస్థాయిలో రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్తే తప్ప పరిష్కారం కాదు అనే సమస్యలను తెలపాలని సూచించారు. జిల్లాలో యూరియాకు సంబంధించి రోజు ఎంత డిమాండ్ ఉంది, ప్రస్తుతం సాగు జరుగుతోందా, రోజు ఎంత అవసరమవుతుంది, రైతు సేవ కేంద్రాలు పిఏసిఎస్ సొసైటీల ద్వారా యూరియాను అందిస్తున్నారా, వ్యవసాయ, ఉద్యాన శాఖల పరిధిలో సచివాలయాలలో విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్లు ఎంతమంది ఉన్నారు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్నం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా శాఖల పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల గురించి జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు, తదితరులతో సమీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఇందుకు సంబంధించిన నోట్స్ శనివారంలోపు తయారుచేసి ఆయా శాఖల అధికారులు అందించాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, డిఆర్ఓ ఏ.మలోల, ఆర్డీఓ కేశవనాయుడు, సీపీఓ ఆశోక్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిపిఓ నాగరాజు నాయుడు, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, బిసి కార్పొరేషన్ ఈడీ సుబ్రహ్మణ్యం, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాసరావు, మార్క్ ఫెడ్ డిఎం పెన్నేశ్వరి, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, డీఈవో ప్రసాద్ బాబు, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, ఎన్ఐసి డీఐవో రవిశంకర్, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, హార్టికల్చర్ డీడి ఉమాదేవి, ఏటీఎంఐపి పిడి రఘునాథ్ రెడ్డి, ప్రకృతి వ్యవసాయం డీపీఎం లక్ష్మనాయక్, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, డిటిసి వీర్రాజు, జిల్లా టూరిజం అధికారి జయ కుమార్ బాబు, ఐసిడిఎస్ పిడి నాగమణి, జిల్లా మిషన్ వాత్సల్య %ఙ% మిషన్ శక్తి కోఆర్డినేటర్ డా.బి.ఎన్ శ్రీదేవి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తి. శిల్ప, చిత్ర కళా సంపద మహాద్భుతం.

ప్రజా భూమి, లేపాక్షి



శిల్పకళా రామంగా ప్రసిద్ధిగాంచిన లేపాక్షి వీరభద్రాలయాన్ని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి రామకృష్ణ ప్రసాద్ శనివారం సందర్శించారు. న్యాయమూర్తికి ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి ఆధ్వర్యంలో ప్రధానార్చకులు లక్ష్మీనరసింహ శర్మ, శ్రీనివాస్ కుమారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో శాసనాలను, చవితి వినాయకుడు, ఏడు పడగల నాగేంద్రుడు, అసంపూర్తి కళ్యాణ మండపం, లతా మంటపంలోని లేపాక్షి డిజైన్లు, నాట్యమండపంలోని శిల్పాలు, పై కప్పుకు వేసిన తైల వర్ణ చిత్రాలు , వేలాడే స్తంభం చరిత్రలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, ఆలయంలోని శిల్పాలు, తైల వర్ణ చిత్రాలు మహాద్భుతంగా ఉన్నాయని పేర్కొన్నారు. అనంతరం దుర్గాదేవి, వీరభద్ర స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హైకోర్టు న్యాయమూర్తిని ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రపంచ ప్రసిద్ధిగాంచిన నంది విగ్రహాన్ని సందర్శించారు. హైకోర్టు న్యాయమూర్తి వెంట అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ, పెనుకొండ ఆర్డిఓ ఆనంద్ కుమార్, తహసిల్దారు సౌజన్య లక్ష్మి, హిందూపురం రూరల్ సీఐ జనార్ధన్, లేపాక్షి ఎస్ఐ నరేంద్ర,ఎం.ఆర్.ఐ ప్రమీల, లేపాక్షి పంచాయతీ కార్యదర్శి నాగరాజు తదితరులు ఉన్నారు.

## వీధి కుక్కల దాడితో బెంబేలెత్తిపోతున్న లింగాల గ్రామ ప్రజలు

ప్రజాభూమి, పులివెందుల(లింగాల)



లింగాల గ్రామంలో వీధుల గుండా నడవాలంటే వీధి కుక్కల దాడులతో బెంబేలెత్తి పోతున్నామని గ్రామ ప్రజలు అంటున్నారు. పొరపాటున ఏ మాత్రం ఏమరపాటుగా ఉన్నామో వాటి దాడికి బలి అవ్వాల్సిందే గ్రామ ప్రజలు అంటున్నారు. పిల్లలు స్కూళ్లకు, వెళ్లాలంటే ప్రాణాలు అరిచేతులు పెట్టుకొని కుక్కలను దాటుకొని వెళ్తున్నారని, పొరపాటు జరిగితే ప్రాణాలు పోవాల్సిన పరిస్థితి నెలకొంటుందని వారంటున్నారు. కొన్ని ప్రాంతాలలో కుక్కల దాడికి పిల్లలు గాయాల బారిన పడిన దృశ్యాలు సోషల్ మీడియాలో చూస్తూనే ఉన్నామ ని అవి చూస్తుంటే భయమేస్తుందని వారు అంటున్నారు. మరి కొంతమందికి కుక్కల కాటు వలన రేబిస్ వ్యాధి సోకి ఆస్పత్రులలో పిచ్చి పట్టి కుక్కల మాదిరి అరుస్తున్న దృశ్యాలు కూడా ఎన్నో చూస్తున్నామని, కుక్కలను చూస్తే ప్రాణాలను అరిచేతులు పెట్టుకొని బయటికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొనిందని, ప్రజలు ముఖ్యంగా ఆడవారు పనులకు వెళ్ళాలంటే భయం భయంగా ఉంది వారంటున్నారు. పగలు రాత్రి అని తేడా లేకుండా అన్ని వేళల్లో వీటికి భయపడుతూ వెళ్ళవలసి వస్తుంది గ్రామ ప్రజలు అంటున్నారు. ఇక బైక్ పై వెళ్ళే వారిపైకి అమాంతంగా వెంబడించి దాడికి ప్రయత్నిస్తున్నాయని గ్రామ ప్రజలంటున్నారు. ఇప్పటికే చాలామంది కుక్క కాటుకు గురయ్యారని వారంటున్నారు. వీధులలో కుక్కలు మొరుగుతూ మీదికి రావడంతో భయంతో బైక్ అదుపుతప్పి కిందపడ్డ సందర్భాలు చాలానే ఉన్నాయంటున్నా రు. గ్రామంలో ప్రజలు ఇంటి నుండి కాలు బయట పెట్టాలంటే భయమేస్తుందని వారు అంటున్నారు. వీధికుక్కలే కదా అని చిన్న పిల్లలు వాటి మధ్యలో కి వెళ్తున్నారని ఎవరూ లేని సమయంలో అవి పిల్లల మీద దాడి చేసి చంపేస్తే ఎవరు దిక్కని గ్రామ ప్రజలు అంటున్నారు. కుక్కలతో కొన్ని మేలు జరిగిన చాలా నష్టాలు ఉన్నాయని వారంటున్నా రు. ఇప్పటికే కుక్కల కాటుకు చాలా మంది గురయ్యారని వారంటున్నా రు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు త్వరితగతిన కుక్కలను పట్టే విధంగా చర్యలు తీసుకోవా లని గ్రామ ప్రజలు కోరుతున్నారు.



## బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా యాత్రను జయప్రదం చేయండి
### బీజేపీ రాష్ట్ర నేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పిలుపు

ప్రజాభూమి మార్కాపురం



వికసిత భారత్ సారధులుగా కార్యకర్తలను చేసేందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ చేపట్టిన రాష్ట్ర యాత్ర సారథ్యం విశాఖ చేరుకుంది. ఈ సందర్బంగా ఆదివారం విశాఖ జిల్లా న్యూ రైల్వే కాలనీలో భారీ బహిరంగసభ జరగనుంది.. బీజేపీ జాతీయ అధ్యక్షులు, కేంద్ర వైద్యఆరోగ్య శాఖా మంత్రి జేపీ నడ్డా ముఖ్యఅతిథిగాపాల్గొనబోయే ఈకార్యక్రమంలో పెద్దఎత్తున బీజేపీ కుటుంబసభ్యులు పాల్గొని జయప్రదం చేయాలని బీజేపీ నేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు.. అకుంఠితమైన అంకితభావంతో హిందూధర్మమే పరమావధిగా పార్టీని ముందుకు నడిపిసస్తూ కోట్లాది కార్యకర్తలకు స్ఫూర్తిగా నిలిచిన కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు నడ్డాకు పెద్దఎత్తున స్వాగతం పలుకుదామన్నారు.. ఆరోగ్యరంగ దినదినాభివృద్ధి కోసం ఆయన అహర్నిశలు కృషి చేస్తున్నారని, ఏపీలో కూడా సమగ్ర వైద్యసేవల విస్తరణకు.నడ్డా.పాటుపడుతున్నారని కొనియాడారు ఏలూరి.. ఏపీకి 10 లక్షల కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు కేద్రం శ్రీకారం చుట్టిందన్నారు..అందుకే మాధవ్ కి రాష్ట్రవ్యాప్తంగా అపూర్వ ఆదరణ లభించిందని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ఈ పర్యటన ద్వారా యువతలో జాతీయతా భావనను, సేవా ధర్మాన్ని రగిలించాలనే సంకల్పం మాధవ్ తీసుకున్నారని అన్నారు ఏలూరి.

## నూతన కలెక్టర్ ను మర్యాదగా కలిసిన తాసిల్దార్ చిరంజీవి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ప్రకాశం జిల్లా నూతన కలెక్టర్ న్ రాజబాబు బాధ్యతల స్వీకరించిన అనంతరం, మార్కాపురం తాసిల్దార్ చిరంజీవి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలిపారు.

## మార్కాపురంలో ఈనెల 19న మెగా జాబ్ మేళా
### జిల్లా స్కేల్ డెవలప్మెంట్ అధికారి రవితేజ వెల్లడి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్,, జిల్లా ఉపాధి సంయుక్త ఆధ్వర్యంలో సెప్టెంబర్ 19న మార్కాపురంలో జాబ్ మేళా నిర్వహించినట్లుగా జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి "రవితేజ తెలిపారు మార్కాపురం జడ్పీహెచ్ హై స్కూల్బాలికలు ఉన్నత. పాఠశాలలోనిర్వహిస్తున్నట్లు దాదాపు పది బహుళ కంపెనీలు పాల్గొన్నారు తెలిపారు.18 ఏళ్ల నుంచి 30 ఏళ్ల వరకు ఆసక్తి కలిగిన నిరుద్యోగులు పాల్గొనాలని .డిస్టిక్ స్కిల్ డెవలప్మెంట్.ఆఫీసర్..రవితేజ .తెలిపారు


## 17న జరిగే విశ్వకర్మ జయంతి ఆహ్వాన పత్రిక

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలోని నాయుడు వీధి నందు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 17న అమరావతి రాజధాని శంకుస్థాపన జరిగిన స్థలం ఉద్దరాయుని పాలెంలో విశ్వకర్మ జయంతి పురస్కరించుకొని ' సృష్టి ' విశ్వకర్మ యజ్ఞోత్సవం సభను నిర్వహిస్తున్నారు. మార్కాపురంలో ఉన్నటువంటి విశ్వకర్మలు సభను విజయవంతం చేయవలసిందిగా కోరడమైనది. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ రాష్ట్ర నాయకులు రాజా శ్రీకాంత్ కోటపాటి మాట్లాడుతూ సృష్టి ఏర్పడిన నుంచి విశ్వకర్మల పాత్ర కీలకమైనది అనగా ప్రాచీన భారతీయ వారసత్వంలో ఎన్నో రాతి కట్టడాలు, శిల్పాల సృష్టి,యుద్ధ ఆయుధాలు ,వ్యవసాయ పరికరాలు, ఇల్లు, దేవాలయాలు ,పడవలు వంటి ఎన్నో నిర్మాణ కళలలో ప్రాచీన కాలం నుంచే ప్రతిభ కనబరిచారు. ఆభరణాలు, రత్న కళాకృతులు తయారుచేసి సౌందర్య ప్రతీకలను మనకు ఇచ్చారు, వంట పాత్రలను తయారు చేసి భారతీయ గృహ సంస్కృతికి పునాది వేసిన వారు మన విశ్వకర్మలు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ పీ.వి.కృష్ణారావు, జిల్లా కార్యదర్శి అల్లాకుల సుబ్బారావు, సీనియర్ నాయకులు సరోజిని, జీ.వి. రెడ్డి మరియు శేశిరెడ్డి పాల్గొన్నారు.

## కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఏ.పీ.వో.ల అసోసియేషన్ కమిటీ.




ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం ప్రకాశం జిల్లా కలెక్టర్గా నూతనంగా విధులలో చేరిన జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ వారిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రకాశం జిల్లా ఏపీవో ల అసోసియేషన్ అధ్యక్షులు జీవరత్నం, ఉపాధ్యక్షులు కొండయ్య, జాయింట్ సెక్రెటరీ ధనుంజయ వర్మ,మరియు ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ వెంకటేశ్వర్లు, నాగరాజు,గురువర కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల నిర్మాణాలపై జగన్ తప్పుడు సమాచారం
### భవనాలు పూర్తికాకుండానే కళాశాల ఏర్పాటు చేస్తారా ?
### కల్లార్పకుండా అబద్దాలు చెప్పే వ్యక్తి వైఎస్ జగన్
### ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల




మాజీ ముఖ్యమంత్రి జగన్ తన సొంత నియోజక వర్గం పులివెందులలోని మెడికల్ కాలేజీనే పూర్తి చేయలేదని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి విమర్శించారు శనివారం ఆయన స్థానిక నాయకు లతో కలిసి పులివెందుల మెడికల్ కాలేజీని పరిశీ లించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వంలో రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలో నిర్మించామని గొప్పలు చెప్పుకుంటున్న వైకాపా నాయకులు అవి పూర్తి అయ్యాయో లేదో రాష్ట్ర ప్రజలకు నిజాలు తెలపాలన్నారు. భవనాలు పూర్తికాకుండానే కళాశాల ఏర్పాటు చేస్తారా అని ఆయన ఎద్దేవ చేశారు. కొన్ని కళాశాల అసంపూర్తి భవనాలకు రంగులు పూసి ప్రజలను మోసం చేశాడని, మరికొన్ని పునాదులకే కాలేజీలను పరిమితం చేశాడన్నారు. పులివెందుల మెడికల్ కళాశాలకు దాదాపు 540 కోట్ల రూపాయలతో నిర్మాణాలు చేపట్టడం జరిగిందని జగన్ అధికారంలో ఉన్న కూడా పూర్తి చేయలేదన్నారు. ఇంకా దాదాపు 140 కోట్ల రూపాయలు పనులు పెండింగ్ లో ఉన్నాయ న్నారు. రోడ్డు వైపున ఉన్న భవనాలకు ఆసుపత్రి నిర్మాణాలు చేపట్టి ఆ భవనాలకు రంగులు పూసి భవనాలు పూర్తి అయిందని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు.తరగతి గదులు, ల్యాబ్‌లు, బోధన సిబ్బంది లేకుండా బోర్డులు పెడితే మెడికల్ కాలేజీలు కట్టినట్లా? అని ప్రశ్నించారు. 2027 నాటికి కళాశాలల నిర్మాణాన్ని పూర్తి చేసి వైద్య విద్యను యువతకు అందించే లక్ష్యంతో పీ3 మోడల్‌ను అనుసరిస్తున్నామని ఆయన తెలిపా రు.మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చేసిన పాపానికి నేడు యువతకు వైద్య విద్య దూరం అయ్యింది అని మండిపడ్డారు. ప్రైవేటు వ్యక్తులకు ఆసుపత్రిని అప్పజెబితే తన ప్రభుత్వం రాగానే రద్దు చేస్తామని జగన్ చెప్పారన్నారు. మెడికల్ కళాశాలలో కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులకు 50 శాతం సీట్లు అందిస్తుందని మిగతా 50 శాతం సీట్లు పేమెంట్ సీట్లతో వచ్చే డబ్బుతో ఆసుపత్రి నిర్వహణకు ఉపయోగిస్తామన్నారు. 2027 నాటికి మెడికల్ కాలేజీలు నిర్మించి యువతకు వైద్య విద్య ను అందిస్తామన్నారు. ఇకనైనా బురద జల్లడం ఆపి అభివృద్ధికి సహకరిస్తే ప్రజలు క్షమిస్తారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మోపురి దేవస్థానం చైర్మన్ ఓబుల్ రెడ్డి రమణారెడ్డి , మాజీ మండల కన్వీనర్ రమణారెడ్డి , కడప పార్లమెంట్ కార్యదర్శి బొజ్జ మైసూరా రెడ్డి,జయచంద్రా రెడ్డి ,చలమారెడ్డి , ఓబుల్ రెడ్డి శ్రీనివాసులు రెడ్డి ,తాళ్లపల్లి వెంకటేశ్వ ర రెడ్డి,ముచ్చుమర్రి మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

ఆదివారం , 14 సెప్టెంబర్, 2025

# ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కు పొగాకు రైతుల సన్మానం

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



అదనపు పొగాకు కొనుగోళ్లకు కేంద్రం నుంచి అనుమతులు సాధించిన ఎంపీకి రైతుల అభినందనల వెల్లువెత్తాయి. శనివారం ఉదయం ఏలూరు శాంతి నగర్ లోని ఎంపీ క్యాంపు కార్యాలయంకు వందలాదిగా తరలివచ్చిన పొగాకు, పామాయిల్ రైతులు ఎంపీని శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా రైతులనుద్దేశించి మాట్లాడిన ఎంపీ.. ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో పొగాకు, పామాయిల్ రైతుల సమస్యలను పరిష్కరించేందుకు కేంద్రం ముందుకు వచ్చిందన్నారు. రైతుల ఇబ్బందులపై పలుమార్లు తాను పార్లమెంట్ లో మాట్లాడటంతోపాటు, కేంద్ర వాణిజ్య, వ్యవసాయ మంత్రులను కలిసి సమస్యలను వివరించిన మీదట, స్వల్ప పెనాల్టీతో.. కేంద్రం అనుమతించిన దాని కంటే రైతులు అదనంగా పండించిన పొగాకును కొనుగోలు చేయడానికి కేంద్రం అంగీకరించిందన్నారు.ఆయిల్ పామ్ కు కూడా సరైన ధర లభించేట్లు ఒత్తిడి తేగలిగామని, తాజాగా పామాయిల్ గెలలకు మంచి ధర లభిస్తోందన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన పొగాకు, పామాయిల్ రైతు సంఘాల ప్రతినిధులు.. తమ సమస్యలను చెప్పగానే, కేంద్రం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేసిన ఎంపీ కు రుణపడి ఉంటామన్నారు. గ్రీవెన్స్.. భారీగా తరలివచ్చిన ప్రజలుశనివారం ఏలూరు ఎంపీ కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు. రైతులు, ప్రజలు భారీగా తరలి రావడంతోఎంపీ కార్యాలయం కిక్కిరిసిపోయింది. నియోజకవర్గాల్లో సమస్యలపై పలువురు వినతి పత్రాలు ఇచ్చారు. వినతులు పరిశీలించిన ఎంపీ అక్కడికక్కడే అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించే ప్రయత్నం చేసారు.డిసెంబర్ నాటికి జంగారెడ్డి గూడెం రహదారి పనులు.. జంగారెడ్డిగూడెం ఏలూరు రహదారి పనులు నిలిచిపోవడంపై కాంట్రాక్టరుని, ఆర్ &బీ అధికారులను పిలిచి మాట్లాడారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఈ డిసెంబర్ నాటికి పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలని ఎంపీ ఆదేశించారు.ఏలూరు జిల్లా మీదుగా నూతన జాతీయ రహదారి.. ఖమ్మం – కొవ్వూరు జాతీయ రహదారిపై జంగారెడ్డిగూడెం నుంచి ద్వారకాతిరుమల – ఏలూరు – కైకలూరు – కత్తిపూడి మీదుగా నూతన జాతీయ రహదారిని ప్రతిపాదిస్తున్నట్లు ఎంపీ వెల్లడించారు. పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈ కొత్త రహదారి కోసం త్వరలో ప్రతిపాదనలు తయారు చేసి కేంద్రానికి పంపుతామని ఎంపీ చెప్పారు.

## పెనుగొండ గ్రామ సర్పంచ్ కి దక్కిన అరుదైన గౌరవం

పెనుగొండ ప్రజాభూమి ప్రతినిధి



పశ్చిమగోదావరి జిల్లా పెనుగొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ నక్క శ్యామలసోని వేదవ్యాస శాస్త్రికి అరుదైన గౌరవం దక్కింది.ఆమె పెనుగొండ గ్రామపంచాయతీ సర్పంచ్ గా బాధ్యతలు చేపట్టి నుంచి గ్రామ అభివృద్ధి మౌలిక సదుపాయాల కల్పనలో ఆమె కనపరచిన పనితీరును గుర్తించి ఈనెల సెప్టెంబరు 15వ తారీఖున ఢిల్లీలో భారత్ నాణ్యతా మండలి( క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న సర్పంచ్ సంవాద్ కాన్ క్లేవ్ ప్రోగ్రాంలో పాల్గొనేందుకు ఆమెకు ఆహ్వానం అందింది.జల శక్తి మంత్రిత్వ శాఖ సహకారంతో జరుగుతున్న ఈ సదస్సుకు దేశవ్యాప్తంగా 75 మంది సర్పంచులను ఎంపిక చేయగా ఈ 75 మంది సర్పంచుల్లో పెనుగొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ నక్క శ్యామల సోనీ వేద వ్యాస శాస్త్రి 11వ స్థానంలో ఆమెను ఎంపిక చేయడం గమనించాల్సిన విషయం.ఈ సదస్సులో పాల్గొనే సర్పంచులు గ్రామాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం విధులు వినియోగంపై గ్రామంలో త్రాగునీరు పారిశుధ్యం సమస్యల పరిష్కారం పై తమ అభిప్రాయాలను తెలియజేసి, అనుభవాలను పంచుకోనున్నారు. అలాగే పెనుగొండ గ్రామ అభివృద్ధికి స్థానిక శాసనసభ్యులు,పూజ్యులు పెద్దలు, గురుసమానులు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ సహకారంతో పెనుగొండ గ్రామాన్ని అభివృద్ధి పథంలోనూ మౌలిక సదుపాయాల కల్పనలోనూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ గ్రామంలో సర్పంచ్ గా మొదటి పౌరురాలుగా ఆమె అందిస్తున్నటువంటి సేవలు గురించి ఈ కార్యక్రమంలో పెనుగొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ నక్క శ్యామలసోనీ వేదవ్యాస శాస్త్రి పలు విషయాలను పంచుకోనున్నారు. కాగా ఇంతటి అరుదైన గౌరవానికి పశ్చిమగోదావరి జిల్లా నుంచి ఎంపికైనందుకు సర్పంచ్ శ్యామల సోనీ కి స్థానిక శాసనసభ్యులు పీతాని సత్యనారాయణ, మండలంలోని పలువురుసర్పంచులు, ఆత్మీయులు,అభిమానులు,ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## జీలుగుమిల్లి మండలంలో నేవీ ఆయుధ డిపోపై అపోహలు వద్దు

**ఇది కేవలం ఆయుధాలు భద్రపరిచే డిపో మాత్రమే – తయారీ యూనిట్ కాదు**

**జనవరి మాసంలో భూమి పూజ – పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు**

ప్రజాభూమి, జీలుగుమిల్లి



జీలుగుమిల్లి మండలంలో నిర్మాణం కాబోయే నేవీ ఆయుధ డిపోపై వ్యాప్తి చెందుతున్న అపోహలను నమ్మొద్దని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు అన్నారు.ఇది ప్రాంత అభివృద్ధికి దోహదం చేసే ప్రాజెక్టు మాత్రమేనని స్పష్టం చేశారు.1129 ఎకరాల్లో భూసేకరణ జరిగినప్పటికీ, కేవలం 33 ఎకరాల్లోనే డిపో నిర్మాణం జరగనుంది.మిగిలిన భూమిలో ఉద్యోగుల కోసం ఇళ్లు, పాఠశాలలు, ఆసుపత్రి వంటి సౌకర్యాలు ఏర్పడతాయి. కేవలం 37 కుటుంబాలు మాత్రమే ప్రభావితమవుతాయి – వారికి పూర్తి పరిహారం ఇచ్చిన తర్వాతే భూమి ఖాళీ చేయిస్తారు. గిరిజనుల అభివృద్ధి కోసం ఈ ప్రాజెక్టును తీసుకువచ్చారని తెలిపారు. రాబోయే జనవరిలో శంకుస్థాపన కార్యక్రమం జరగనుంది.ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వీ,ఎమ్మెల్యే చిర్రి బాలరాజు , ఎంపీ పుట్టా మహేష్ , ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాస్ ఏలూరులో నేవీ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమై, ప్రాజెక్టు వివరాలను చర్చించారు.

## ములగలంపల్లి సొసైటీ చైర్మన్గా గంగిరెడ్డి రాఘవయ్య నాలుగవసారి ప్రమాణస్వీకారం



ప్రజా భూమి, జీలుగుమిల్లి





ములగలంపల్లి సొసైటీ చైర్మన్గా గంగిరెడ్డి రాఘవయ్య ను నియమిస్తూ రాష్ట్ర సహకార శాఖ స్పెషల్ సెక్రటరీ ఉత్తర్వులు బుడితి రాజశేఖర్ ఉత్తర్వులు జారీ చేశారు. సభ్యులుగా పిన్నమ్మనేని శ్రీను, అంకిరెడ్డి ప్రభాకర్ రావు ను ప్రకటించారు. ఈ సందర్భంగా కార్యవర్గం ప్రజాభూమితో మాట్లాడుతూ చైర్మన్గా నాలుగోసారి ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు రాఘవయ్య చెప్పారు. తన హయాములో సొసైటీకి స్థలం ఇవ్వడమే కాకుండా భవనాలు నిర్మించామని ఆయన చెప్పారు. పారాబత్తుల నాగరత్నం ఆధ్వర్యంలో అనేక భవనాలు నిర్మించామని చెప్పారు. 2004 పరిపాలన తీసుకొస్తామని అన్నారు. తన హయాంలో అనేక సంక్షేమ పథకాలతో పాటు పలు కార్యక్రమాలు చేపట్టి రైతులకు అందుబాటులోనికి సహకార సంఘం తీసుకెళ్లానే అన్నారు. పాలకవర్గం కూర్పులో మా గురువులు కరాటం రాంబాబు, పేరా బత్తుల నాగరత్నం ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయి.ఏలూరు పార్లమెంటు సభ్యులు పొట్ట మహేష్ యాదవ్, బాలరాజు,జనసేన జిల్లా అధికార ప్రతినిధి గడ్డ మడుగుల రవికుమార్, పేరా బత్తుల సుబ్బరాజు లు ఉన్నారని చెప్పారు. పిన్నమనేని శ్రీను మాట్లాడుతూ సహకార సంఘంలో రైతులకు అవసరమైన మేర ఎరువులు పురుగు మందులు అందించడానికి తమ వంతు కృషి చేస్తామని చెప్పారు. అక్కిరెడ్డి ప్రభాకర్ రావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుండి అవిరాల కృషికి సొసైటీ నెంబర్ ఇచ్చి గుర్తించారని అన్నారు. పార్టీకి పలాపేక్ష రహితంగా పని చేస్తే గుర్తింపు వాటి అంతటికి అవే వస్తాయని ఆయన ఈ సందర్భంగా అన్నారు. తమ కమిటీ ఆధ్వర్యంలో చైర్మన్ రాఘవయ్య సుదీర్ఘమైన అనుభవం తో సొసైటీ వృద్ధిలోకి తీసుకురావడానికి కృషి చేస్తామని చెప్పారు.

## గాలి వానకు రోడ్డుకు అడ్డంగా భారీ వృక్షాలు తొలగించిన సొసైటీ చైర్మన్ బాలు



ప్రజా భూమి, కామవరపుకోట

ఈదురు గాలులకు చెట్టు చామ రోడ్డుకు అడ్డంగా పడటంతో ప్రయాణికులకు తీవ్ర ఆటంకం కలిగిన నేపథ్యంలో విషయం తెలుసుకున్న సొసైటీ చైర్మన్ బాలు హుటా హుటా చెట్లు తొలగింపు కార్యక్రమం చేపట్టారు.కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామం తెల్లవారుజామునొచ్చిన భారీ గాలివాన వర్షానికి ఏలూరు టు జంగారెడ్డిగూడెం రహదారిపై భారీ వృక్షాలు నేలకొరిగాయి.ఈ పెద్ద పెద్ద చెట్లు రోడ్లకు విరుపక్కల అడ్డంగా పడటంతో ఆర్టీసీ వాహనాలు ప్రైవేటు వాహనాలు భారీగా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ఈ విషయం తెలుసుకున్న స్థానికంగా ఉన్న తడికలపూడి కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్ చైర్మన్ తూత బాలాజీ కుమార్ సమాచారం అందిన వెంటనే ఆయనతోపాటు ఒక పదిమంది వ్యక్తులను తీసుకువెళ్లి రోడ్డుకు విరుపక్కల అడ్డంగా పడి ఉన్న చెట్లను పక్కకు తొలగించి వాహనదారులకు ఆర్టీసీ బస్సులకు ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు ప్రమాదాలు జరగకుండా భారీ వృక్షాలను పక్కకు క్లీన్ చేసారు. అనంతరం ఆర్టీసీ బస్సులో ఉన్న ప్రయాణికులు ద్విచక్ర వాహన ప్రయాణికులు ఎలాంటి అంతరాయం లేకుండా వారి గమ్యాలకు చేరుకున్నారు. స్థానికులు ప్రజలు కామవరపుకోట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు తూత బాలాజీ కుమార్ కు అభినందనలు తెలియజేశారు.

# వెట్టి లో మగ్గిపోతున్న హెూంగార్డులు

**10% కానిస్టేబుల్ పోస్టులు రిసర్వ్ చేయాలితక్షణమే తెలంగాణ వేతనం చెల్లించాలి**

ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు:



ఏపీ రాష్ట్రవ్యాప్తంగా రోజుకు 8 గంటల పాటు 16 వేల మంది హెూంగార్డులు విధులు నిర్వహిస్తున్నారు. వీరికి కేవలం రోజుకు వేతనం రూ.710 చెల్లిస్తున్నారు. ప్రస్తుత మార్కెట్లో ధరలు విపరీతంగా పెరిగిపోవడంతో హెూంగార్డులకు బ్రతుకు ఈ వేతనంతో దుర్భరంగా మారిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిల్లల స్కూలు ఫీజులు, కిరాణా సరుకులు, ఇంటి అద్దెలు ఈ ఉద్యోగంపై నెట్టుకు రావడం కష్టతరంగా మారిందని పలువురు అంటున్నారు. తమ ఉద్యోగాలకు పే స్కేలు లేకపోయినా పర్మినెంట్ ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా పరిగణించడం దురదృష్టకరమని పలువురు అంటున్నారు. రోజువారి కార్మికుడికి కూడా 1000 రూపాయలు చెల్లిస్తున్న తరుణంలో తమకు కనీసం ఆ మేరకు కూడా చెల్లించకుండా శాశ్వత ఉద్యోగులుగా పరిగణించి ప్రభుత్వ పథకాలు నిలిపివేయడం ఏమిటని పలువురు హెూంగార్డులు ప్రశ్నిస్తున్నారు.

**కొత్త రేషన్ కార్డులు తక్షణమే ఇవ్వాలి:** ఏపీలో కొందరికి బిపిఎల్ రేషన్ కార్డులు ఉండగా ఇప్పుడు కొత్తవారికి రేషన్ కార్డులు ఇవ్వడం లేదని శాశ్వత ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణిస్తున్నారని హెూంగార్డులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున కొత్త రేషన్ కార్డులు కోరుతున్న వారికి తక్షణమే ఇప్పించాలని కోరుతున్నారు.

**10% కానిస్టేబుల్ పోస్టులు రిజర్వ్ చేయాలి:** ఏళ్ల తరబడి సుదీర్ఘకాలం నుంచి తక్కువ వేతనంతో పోలీస్ శాఖలో పనిచేస్తున్న హెూంగార్డులకు కానిస్టేబుల్ రిక్రూట్మెంట్ లో వయసుతో నిమిత్తం లేకుండా 10 శాతం కానిస్టేబుల్ పోస్టులను హెూంగార్డులకు రిజర్వ్ చేసి, కానిస్టేబుల్ ఉద్యోగాల్లో నియమించలని కోరుతున్నారు.

**తక్షణమే తెలంగాణ వేతనాలు ఏపీలో అమలు చేయాలి:** ఏపీలో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డులకు ఎప్పుడో వచ్చే ఎన్నికల ముందు కాకుండా తక్షణమే తెలంగాణలో రోజుకు 1000 రూపాయలు చొప్పున ఇస్తున్న మాదిరిగా ఏపీలో హెూంగార్డులకు కూడా అమలు చేయాలని కోరుతున్నారు. అదేవిధంగా తెల్ల రేషన్ కార్డులు వారికి ఇస్తున్న ఇల్లు, ఇళ్ల స్థలాలు రాయితీలు, సంక్షేమ పథకాలు యధావిధిగా వర్తింపజేయాలని ఏపీలో హెూంగార్డులు కోరుతున్నారు.

## జర్నలిస్టులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

**జంగారెడ్డిగూడెం డిఎస్పి యు.రవిచంద్ర**

**జర్నలిస్టు కుటుంబాలకు ఉచిత గుండె వైద్య శిబిరం**

ప్రజాభూమి జంగారెడ్డిగూడెం



నిరంతరం పని ఒత్తిడికి గురవుతున్న జర్నలిస్టులు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవడం శ్రేయస్కరమని జంగారెడ్డిగూడెం డిఎస్పి యు.రవిచంద్ర అన్నారు జర్నలిస్టులు వారి కుటుంబ సభ్యులకు గుండె వైద్య పరీక్షల శిబిరం జంగారెడ్డిగూడెం మండలం వేగవరం వద్ద డాక్టర్ వేణు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు శనివారం ఏపీయూడబ్ల్యూజె ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ శిబిరాన్ని డీఎస్పీ యు.రవిచంద్ర ప్రారంభించారు జర్నలిస్టు భార్య తల్లి తండ్రులకు గుండె సంబంధ బీపీ షుగర్ కన్సల్టేషన్ ఈసీజీ 2డి ఏకో వైద్య పరీక్షలు ఉచితంగా చేసారు కార్డియాలజిస్ట్ డాక్టర్ ఎస్.వేణు జర్నలిస్టులకు వైద్య పరీక్షలు చేసి సలహా సూచనలు ఇచ్చారు ఈ సందర్భంగా డీఎస్పీ రవిచంద్ర మాట్లాడుతూ ఏజెన్సీ మెట్ట ప్రాంతాల ప్రజలకు డాక్టర్ వేణు హాస్పిటల్ వరం లాంటిదన్నారు డాక్టర్ వేణు హాస్పిటల్ లో అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని అన్నారు గుండెకు స్టెంట్ వేయడం బైపాస్ సర్జరీ చేయడం ఇక్కడే జరుగుతుందని అన్నారు ఈ సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు కార్డియాలజీ వైద్య నిపుణులు డాక్టర్ ఎస్.వేణు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఉచిత వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతోనే ఈ శిబిరం ఏర్పాటు చేసినట్టు తెలిపారు ఐ.జె.యు జాతీయ కౌన్సిల్ సభ్యుడు వాసా సత్యనారాయణ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఉచిత గుండె వైద్య సేవలు అందించేందుకు సహకరించిన డాక్టర్ వేణు శిబిరం ప్రారంభించిన డీఎస్పీ రవిచంద్ర లకు ధన్యవాదాలు తెలిపారు జిల్లాలో మారుమూల ప్రాంతమైన జంగారెడ్డిగూడెంలో గుండె వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని గుండెపోటు వచ్చినప్పుడు దూరప్రాంతాలకు వెళ్లనవసరం లేకుండా ఇక్కడే చికిత్స పొంది ప్రాణాపాయం నుండి బయట పడవచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో సిటీ కేబుల్ ఎండీ పాలపర్తి శ్రీనివాస్ డాక్టర్ వేణు హాస్పిటల్ ప్రతినిధులు నరేంద్ర రాజశేఖర్ ఏపీయూడబ్ల్యూజె నాయకులు డీవీ భాస్కరరావు కేవీ రమణారావు కె. వెంకట్ సీనియర్ జర్నలిస్టులు వి.శ్రీనివాస్ సురేష్ పి.సాయికుమార్ ఎన్.బాల సుబ్రహ్మణ్యం నందూరి కిషోర్ చందు తదితరులు పాల్గొన్నారు

## ఆయుధం డిపో వద్దు మా బతుకులు మమ్మల్ని బతికే బతకనివ్వండి

**ఆయుధ డిపో కోసం ముందడుగు వేస్తే తీవ్ర పరిమాణ ఎదుర్కొంటారు**

**కాసులకు కక్కుర్తి పడి ముందడుగు వేస్తే సహించేది లేదు**

**సిపిఎం మండల పార్టీ అత్యవసర సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి రవి**

ప్రజా భూమి, జీలుగుమిల్లి




ఏజెన్సీ ప్రాంతంలో ఆయుధ డిపో వద్దు ఏమి వద్దు మా బ్రతుకులు బతకనివ్వండి అంటూ సిపిఎం జిల్లా కార్యదర్శి రవి నాయకత్వంలో సిపిఎం పార్టీ మండల కమిటీ జీలుగుమిల్లి సమావేశం తెల్లం శంకరుడు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం జిల్లా పార్టీ కార్యదర్శి ఏ రవి పత్రికలు ఉద్దేశించి మాట్లాడుతూ ఇప్పటికే అనేక మార్లు గ్రామ సభలు తిరస్కరించిన ఆయుధ కర్మగారాన్ని ఎంపీ ఎమ్మెల్యే తిరిగి తీసుకువచ్చే ప్రయత్నం చేయటం గిరిజన ప్రాంతానికి గిరిజన చట్టానికి అన్యాయం చేయడమేనని విమర్శించారు. ఆయుధ కర్మాగారం, ఆయుధ డిపో ఇటు ముందుకు సాగితే పార్టీ ఆధ్వర్యంలో ముందడుగు వేస్తామని ఆయన హెచ్చరించారు. ఇప్పటికే అనేకమార్లు ఆయుధ కర్మాగారం వద్దంటూ తీర్మానాలు చేశారని కలెక్టర్ నాటి కలెక్టర్ ప్రసన్న వెంకటేష్,గిరిజన వ్యతిరేక ఆమోదాన్ని అంగీకరిస్తూ ఆయన కర్మగార నిర్మాణ వ్యవహారాన్ని పక్కన పెట్టారని,ఇప్పుడు మళ్లీ కాసులకు కక్కుర్తి పడి ఆయుధ కర్మాగారం తెచ్చేందుకు సకల ప్రయత్నాలు ప్రజాప్రతినిధులు చేస్తున్నారని తక్షణమే గిరిజన చట్టాలకు వ్యతిరేకంగా నిర్మించాలని చూస్తున్న ఆయుధ కర్మగారాన్ని విడనాడాలని అది కాదు బలవంతంగా తీసుకొచ్చి పెడతామంటే ప్రజా వ్యతిరేకతను ఎదుర్కోక తప్పదని ఈ సందర్భంగా అన్నారు. మండల కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ గిరిజన చట్టాలు సంస్కృతి సాంప్రదాయాలకు వ్యతిరేకంగా ఓ పక్కన పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల పేరుతోనే మరో పక్కన చింతలపూడి ఎత్తిపోతల పేరుతోనే ఇప్పుడు ఆయన కర్మాగారం పేరుతోనే గిరిజన ప్రాంతాన్ని సర్వ నాశనం చేస్తున్నారని అన్నారు. గిరిజనులకి అన్యాయం చేయాలని చూస్తున్నారని దీన్ని గిరిజన సమాజం ఏ మాత్రం హర్షించదని తక్షణమే ప్రతిపాదనను వెనక్కి తీసుకొని ఆయన కర్మగారా అని నిలిపివేయాలని పత్రికా ముఖంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు, సిరి బత్తుల సీతారామయ్య,కారం దుర్గమ్మ, బోడమ్మ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో గొర్రెలు మృతి

**నష్టపరహారం ఇప్పించండి**



ప్రజాభూమి, కామవరపుకోట

కామవరపుకోట శివారు మంకెనపల్లి సమీపంలో శనివారం ఉదయం కరెంట్ షాక్ తో నాలుగు గొర్రెలు మృతి చెందినట్లు తెలిపారు. శనివారం తెల్లవారుజామున వీచిన గాలులకు కరెంటు తీగలకు కట్టిన సపోర్టు వైరు తెగి పడటంతో నాలుగు గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయని గొర్రెల యజమాని సర్వేశ్వరరావు తెలిపారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా మృతి చెందిన గొర్రెలకు నష్టపరిహారం అందజేయాలని కోరుతున్నారు.

## వరదలలో కొట్టుకుపోయిన నలుగురు మహిళలు ఇద్దరు క్షేమం, మరో ఇద్దరు గల్లంతు

ప్రజాభూమి, జీలుగుమిల్లి

తెలంగాణ రాష్ట్రం పెదవాగు ప్రాజెక్టు వరద కాలవలో కొట్టుకుపోయిన ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం పూచికపాడు గ్రామానికి చెందిన పాలదుగుల చెన్నమ్మ వైఫ్ ఆఫ్ వీర్రాజు 50 సంవత్సరాలు , పచ్చిశాల వరలక్ష్మి వైఫ్ ఆఫ్ వెంకటేశ్వరరావు 55 సంవత్సరాలు , మరో ఇద్దరు మహిళలు వరద నుంచి సురక్షితంగా బయటపడ్డారు. కూలి పనులు కోసం తెలంగాణ రాష్ట్రం చిన్నాపురం వెళ్లి వెనక్కి వస్తున్న క్రమంలో వరదలలో కొట్టుకుపోయారు. తెలంగాణ రాష్ట్రం చిన్నాపురం గ్రామం పెదబాబు ప్రాజెక్టు వాగు కాలువలో కొట్టుకుపోయారు వీరి ఆచూకీ దొరకలేదు. పోలీసులు గాలింపులు చర్యలు చేపట్టారు.

## శ్రీనివాసపురం మోక్షం కలిగించండి

**గత కొంతకాలంగా అధ్వానంగా తయారైన రహదారిని పట్టించుకునే నాధుడే లేరు**



ప్రజాభూమి జంగారెడ్డిగూడెం

శ్రీనివాసపురం రహదారికి మోక్షం కలిగించాలని ఆ గ్రామ ప్రజలు చేతులు జోడించి వేడుకుంటున్నారు గత కొంతకాలంగా పాడైపోయిన రోడ్డులో తిరుగుతూ నరకయాతన అనుభవిస్తున్నామని ఏ అధికారి గాని ఏ నాయకుడు గాని ఈ రోడ్డును పట్టించుకున్న వారు లేరని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ ఈ రోడ్డు మట్టుకు మారదు గత ప్రభుత్వంలో ఈ రోడ్డుని ములగలంపల్లి దాకా రోడ్డు పోస్తామని ఉన్న కొంత రోడ్డును తవ్వేసి వదిలేశారు అప్పటి నుంచి ఈ దారిలో వెళ్లేవారు నరకయాతన అనుభవిస్తూ ప్రాణాలు గుప్పెట్లో పట్టుకుంటూ వెళుతున్నారు ఈ రోడ్డు మార్గాన ఏజెన్సీ గ్రామాలకు వెళ్ళటానికి ఈ దారి ఎంతో ఉపయోగపడుతుంది అయినా కూడా ఎవరు ఈ దారి వంక కన్నెత్తి చూడరు ప్రతి ఆదివారం గుబ్బల మంగమ్మ గుడికి వెళ్ళటానికి ఈ దారి లో వాహనాలు తిరుగుతాయి ప్రతిరోజు స్కూల్ బస్సులను టాక్టర్లు లారీలు వివిధ రకాల వాహనాలు భారీగా తిరుగుతూ ఉంటాయి అవి వెళ్లేటప్పుడు గులకరాళ్లు ఎగిరి జనం మీదకు పడుతూ ఉంటాయి ఈ మధ్యకాలంలో ఆ ఆ దారిలో వెళుతూ శ్రీనివాసపురం ఎంట్రన్స్లో రోడ్డు కానుకొని ఉన్న చెరువు లో పడిన సంఘటనలు ఉన్నాయి పడిపోతున్నారు కనీసం ఆ చెరువుకి ఆనకట్ట కూడా లేదు ఆ మార్గంలో రోజు ఏదో ఒక సంఘటన జరుగుతూనే ఉంటుంది ఏదో ఒక నష్టం జరిగేదాకా కానీ అధికారులు గానీ నాయకులు గానీ పట్టించుకోరు గత ప్రభుత్వంలో ఈ రోడ్డు కోసం అనేక ధర్నాలు చేశారు రాస్తారోకోలు చేశారు అయినా సరే ఈ రోడ్డుకి మోక్షం కలగలేదు కనీసం ఈ ప్రభుత్వము అయినా ఆ గ్రామ ప్రజల గోడు విని తక్షణం స్పందించి ఆ రోడ్డుకి మోక్షం కలిగించాలని కోరుకుంటున్నాను



## అంకంరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ముద్రగడ



ప్రజా భూమి ప్రతినిధి రౌతులపూడి

రౌతులపూడి మండలం ములగపూడి గ్రామానికి చెందిన అంకం రెడ్డి సతీష్ సోదరుడు రామకృష్ణ అకాల మరణం చెందడంతో వారి కుటుంబ సభ్యులను ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు శనివారం పరామర్శించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.గిరిబాబు మాట్లాడుతూ అంకం రెడ్డి సతీష్ రామకృష్ణ తో మా కుటుంబానికి దశాబ్దాలు కాలం నుండి ఎంతో అనుబంధం ఉందని రామకృష్ణ మృతి తీరని లోటు అని గిరి బాబు అన్నారు.ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ణి ప్రార్థించారు.

## ఆర్చరీ పోటీల్లో భాష్యం స్కూల్ విద్యార్థులు ప్రతిభ



ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం భాష్యం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్ 14 మరియు అండర్ 17 జిల్లాస్థాయి ఆర్చరీ పోటీలలో పిఠాపురం భాష్యం స్కూల్ కి చెందిన సిహెచ్.లోహిత్ 7వ తరగతి,బి.జైదీప్ 8వ తరగతి, అండర్ 14 విభాగంలో మరియుజే.ఆర్.అరుణ్ 10వ తరగతి,జే.ఆర్.ఆదిత్య 10వ తరగతి,అండర్ 17 విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపల్ పోలుపర్తి వేణు తెలియజేశారు.రాష్ట్రస్థాయికి ఎంపికైన ఆర్చరీ విద్యార్థులను మరియు కోచ్ లక్ష్మణ్ విద్యాసంస్థల జోనల్ ఇన్చార్జ్ వి.గోవిందరాజు .విద్యార్థులు రాష్ట్రస్థాయిలో కూడా అత్యున్నత స్థాయి ప్రదర్శన ఇవ్వాలని తద్వారా జాతీయస్థాయిలో గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు.పాఠశాల స్థాయిలోనే ఫిజికల్ ఎడ్యుకేషన్ను ఒక సబ్జెక్టుగా బోధిస్తున్నామని తెలియజేశారు.విద్యాసంస్థల తరఫున వారికి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని తెలియజేశారు.భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ చరవాణి ద్వారా కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్ గోవిందరాజు పాఠశాల ప్రిన్సిపల్ పి.వేణు, ప్రైమరీ హెచ్ఎం.అరుణ,పిఈటి తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి లో జాయ్ ఆఫ్ ఇంజనీరింగ్ అనే అంశంపై అవగాహన



ప్రజా భూమి గండేపల్లి.

గండేపల్లి మండలం సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం బి టెక్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు జాయ్ ఆఫ్ ఇంజనీరింగ్ అనే అంశంపై అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొ కెవిఎస్ జి మురళీకృష్ణ, ప్రొఫెసర్ ఆఫ్ సివిల్ ఇంజనీరింగ్ మరియు ఫార్మర్ వైస్ ఛాన్సలర్ జెఎన్టియుకె కాకినాడ వారు విచ్చేసారని కళాశాల చైర్మన్ డా పరుచూరి కృష్ణారావు తెలియజేసారు.ఈ సందర్భముగా ముఖ్య అతిథి ప్రొ కెవి ఎస్ జి మురళీకృష్ణ మాట్లాడుతూ ఇంజనీరింగ్ లో చేరే విద్యార్థినీ విద్యార్థులు ఎటువంటి ఆశయాలు మరియు లక్ష్యాలను ఏర్పరచుకోవాలో వివరిస్తూ చదువుపై ప్రేరణ కలుగజేసే కొన్ని రచనలను సూక్తులను వివరించారు.ఈ కార్యక్రమం లో కళాశాల డైరెక్టర్ మానేజ్మెంట్ ఎం వి హరనాధబాబు,వైస్ ప్రెసిడెంట్ ఎం సతీష్, డైరక్టర్-అకడమిక్స్ డా కె సత్యనారాయణ,ప్రిన్సిపాల్ డా జి నరేష్,ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన వర్క్ షాప్

ప్రజా భూమి గండేపల్లి.

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య విశ్వవిద్యాలయం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో డేటా వాలీ సహకారంతో గూగుల్ ఫ్లట్టర్ పై ఐదు రోజుల వర్క్‌షాప్ విజయవంతంగా నిర్వహించబడింది. ఈ వర్క్‌షాప్‌లో మూడవ సంవత్సరం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇంజనీరింగ్ విద్యార్థులు పాల్గొని మొబైల్ అప్లికేషన్ డెవలప్‌మెంట్‌లో ఉపయోగించే ఆధునిక సాంకేతిక లపై అవగాహన పొందారు. ప్రాజెక్ట్ ఆలోచనల రూపకల్పన,పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా అనువర్తనాల అభివృద్ధి పద్ధతులు వారికి వివరించబడ్డాయి.వర్క్‌షాప్ చివరి రోజున నిర్వహించిన హ్యాకథాన్లో విద్యార్థులు సృజనాత్మకతను ప్రదర్శిస్తూ వివిధ ప్రాజెక్టులు రూపొందించారు. ఈ సందర్భంగా నిపుణులు విద్యార్థులకు తగిన మార్గదర్శకత్వం అందించారు.ఆదిత్య విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లు, విభాగాధిపతి మరియు అధ్యాపకులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మూడవ సంవత్సరం విద్యార్థులను అభినందించారు.



## ఎస్పీల బదిలీలపై కసరత్తు పూర్తి..14 జిల్లాలకు కొత్త ఎస్పీలు

### - 7 జిల్లాలకు ఎస్పీలుగా కొత్త అధికారులు, మరో 7 జిల్లాలకు ఇతర జిల్లాల నుంచి బదిలీ

### - 12 జిల్లాల ఉన్నవారినే ఎస్పీలుగా కొనసాగించిన ప్రభుత్వం

ప్రజాభూమి, విజయవాడ:

జిల్లా కలెక్టర్లను బదిలీ చేసిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పలు జిల్లాల ఎస్పీలను కూడా బదిలీ చేసింది. ఎస్పీల బదిలీలపై కసరత్తు పూర్తి చేసిన ప్రభుత్వం రాష్ట్రంలో 14 మంది ఎస్పీలను బదిలీ చేసింది. మిగిలిన వారిని ఆయా జిల్లాల్లోనే యథాతథంగా ఉంచింది. వీరిలో అనంతపురం జిల్లా ఎస్పీ కూడా ఒకరు. కాగా, బిఆర్ అంబేద్కర్ కోనసీమ - రాహుల్ మీనా, బాపట్ల- ఉమామహేశ్వర్, నెల్లూరు-అజితా వేజెండ్ల, తిరుపతి%-%సుబ్బారాయుడు,అన్నమయ్య%-%ధీరజ్ కునుగిలి, కడప-నచికేత్, నంద్యాల్ - సునీల్ షెరాన్, విజయనగరం- ఎఆర్ దామోదర్, కృష్ణా %-% విద్యాసాగర్ నాయుడు, గుంటూరు - వకుల్ జిందాల్, పల్నాడు - డి కృష్ణారావు, ప్రకాశం%-% హర్షవర్ధన్ రాజు,చిత్తూరు %-% తుషార్ డూడి, శ్రీ సత్యసాయి -సతీష్ కుమార్ లను ప్రభుత్వం నియమించింది. యథాతథంగా శ్రీకాకుళం, పార్వతీపురం, విశాఖపట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి, ఏలూరు, ఎన్టీఆర్, అనంతపురం, కర్నూలు జిల్లాల ఎస్పీలను ప్రస్తుతానికి కొనసాగిస్తున్నది.

## కలెక్టర్ కు వీడ్కోలు పలికిన పరిటాల శ్రీరామ్

### ఏ సమస్య ఉన్నా వెంటనే స్పందించే వారన్న..శ్రీరామ్

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ గా పని చేసిన టి.ఎస్.చేతన్ సహకారాన్ని మరువలేమని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ అన్నారు.ఆయన బదిలీపై వెళ్తున్న నేపథ్యంలో పుట్టపర్తిలోని క్యాంప్ కార్యాలయంలో శ్రీరామ్ కలిశారు. ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సన్మానం చేశారు. ఏడాది కాలంపైగా ఆయన జిల్లాకు విశేష సేవలందించారన్నారు.ధర్మవరం నియోజకవర్గం విషయంలో ఏ సమస్య ఉందని చెప్పినా,ఆయన వెంటనే స్పందించే వారన్నారు.చాలా సార్లు పలు సమస్యలు మీద కలిసినప్పుడు ఆయన పలుకరించే తీరు..ప్రజా సమస్యలపై స్పందించే తీరు ఎంతో బాధ్యతగా ఉంటుందన్నారు. ప్రతి నిత్యం అందుబాటులో ఉండే కలెక్టర్ గా చేతన్ నిలుస్తారన్నారు. ఆయన అందించిన సహకారాన్ని ఎప్పటికీ మరువలేమన్నారు. అనంతరం శ్రీరామ్ కలెక్టర్ కు వీడ్కోలు పలికారు.

## రాష్ట్ర టూరిజం శాఖ డైరెక్టర్ గా జయప్ప ఎంపిక.

ప్రజా భూమి, లేపాక్షి:



రాష్ట్ర టూరిజం శాఖ డైరెక్టర్ గా సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు ఈడిగ జయప్పను రాష్ట్ర అధిష్టానం ఎంపిక చేసింది. జయప్ప లేపాక్షి పంచాయతీ సర్పంచిగా పనిచేశారు. లేపాక్షి తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గా ఐదేళ్లపాటు పనిచేశారు. పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేశారు. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ విజయానికి అందరితో కలిసి పనిచేశారు. ఎమ్మెల్యే బాలకృష్ణతో ఎంఎల్ఏ నందమూరి బాలకృష్ణ తో జయప్పకు మంచి సంబంధాలు ఉన్నాయి. జయప్ప సేవలను గుర్తించిన అధిష్టానం రాష్ట్ర టూరిజం డైరెక్టర్ గా ఎంపిక చేసింది.

## నూతన జిల్లా కలెక్టర్ కు ఘన స్వాగతం

ప్రజాభూమి, అనంతపురము



అనంతపురం జిల్లా నూతన కలెక్టర్ గా శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించిన ఓ.ఆనంద్ కు జిల్లా ఉన్నతాధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు ఘన స్వాగతం పలికారు. ముందుగా కలెక్టరేట్ కు చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్ కు డిఆర్ఓ ఏ.మలోల, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్ పూల మొక్కలను అందజేసి ఘనంగా స్వాగతించారు. అలాగే, జిల్లా కలెక్టర్ కు ఆర్డీవోలు వసంత బాబు, శ్రీనివాస్, కేశవ నాయుడు, డీఎల్డిఓ విజయలక్ష్మి, కలెక్టరేట్ సెక్షన్ల సుపరింటెండెంట్లు యుగేశ్వరి దేవి రియాజుద్దీన్, వసంత లత, వివిధ శాఖల జిల్లా అధికారులు పూల మొక్కలు, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు

## గుప్తా ఫౌండేషన్ వారి సేవలు అభినందనీయం: ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



శాంతిభద్రతల పరిరక్షణకు అహర్నిశలు పరిశ్రమించే పోలీసులు మరింత సమర్థవంతంగా అత్యవసర సేవలందించేందుకు వీలుగా దాతలు వాహనాన్ని అందించడమెంతో అభినందనీయమనీ ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ప్రశంసించారు. ప్రజలకు అత్యవసర సేవలు అందించడంతో పాటూ శాంతిభద్రతల పరిరక్షణకు అనునిత్యం పరితపించే పోలీసులకు అవసరమైన వాహనాన్ని అందించేందుకు పలువురు దాతలు ముందుకొచ్చారు. ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పిలుపు మేరకు గుప్తా ఫౌండేషన్‌తో పాటూ మరికొందరు దాతలు ముందుకొచ్చీ, తమ ఆర్థిక సహకారంతో ఏలూరు ట్రాఫిక్ పోలీసులకు అవసరమైన బొలారో వాహనాన్ని సమకూర్చగా,శనివారం ఆ వాహనాన్ని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి జిల్లా ఎస్పీ కొమ్మి ప్రతాప్ శివకిషోర్‌కు అందజేశారు. తొలుత వాహనానికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ దాతల సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ప్రజాక్షేమం కోసం పనిచేస్తున్న కూటమి ప్రభుత్వ ఆలోచనల్ని, ప్రజారక్షణ బాధ్యతల్ని పోలీసు వ్యవస్థ సమర్థవంతంగా ముందుకుతీసుకెళ్తోందనీ ఆయన ప్రశంసించారు. జిల్లా ఎస్పీ ప్రతాప్ శివకిషోర్ మాట్లాడుతూ అడిగిన వెంటనే స్పందించీ, వాహనాన్ని అందించిన ఎమ్మెల్యే బడేటి చంటికి, దాతలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ విధంగా ఎమ్మెల్యే చొరవతో దాతల సహకారంతో పోలీసులకు వాహనాన్ని ఇవ్వడం తొలిసారి అంటూ ఎస్పీ ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, జిల్లా అదనపు ఎస్పీ నక్కా సూర్యచంద్రరావు, ఏలూరు డిఎస్పీ డి. శ్రావణ్ కుమార్, ట్రాఫిక్ సిఐ లక్ష్మణరావు, గుప్తా ఫౌండేషన్ మేనేజర్ శ్రీనివాస్, నాయకులు బెల్లపుకొండ కిషోర్ పాల్గొన్నారు.

## చింతమనేని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డి ఎస్ సిలో ఎంపిక కాబడిన అభ్యర్థులకు సన్మానం

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



స్థానిక సి ఆర్ ఆర్ కాలేజీ ఆడిటోరియంలో చింతమనేని చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శిక్షణ తీసుకుని డి ఎస్ సిలో ఎంపిక కాబడిన 37 మంది అభ్యర్థులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నిరుద్యోగులు పట్ల ఎంతో శ్రద్ధ బాధ్యత వహించి నిరుద్యోగులకు ఉచిత శిక్షణ మరియు భోజన సదుపాయం ఏర్పాటు చేసి నాలుగు నెలలుగా వారికి శిక్షణ ఇవ్వడం జరిగింది. దానిలో 37 మంది ఎంపిక అయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా కొంతమంది అభ్యర్థులు మాట్లాడుతూ వారి బాధలను వారు సాధించిన విజయాన్ని చింతమనేని ప్రభాకర్ చేసిన సాయాన్ని మర్చిపోకూడదు అని వారు తెలిపారు. మేము వేసిన ఓటుకి న్యాయం జరిగిందని తెలిపారు. చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు అండగా ఉన్నామని అలాగే ఇప్పుడు ఉద్యోగం సాధించిన 37 మంది తమలాంటి నిరుపేద విద్యార్థులను ఉత్తమ ప్రయోజకులుగా తీర్చిదిద్దే బాధ్యత తీసుకోవాలని దానికి కావలసిన సదుపాయాలు ప్రభుత్వం అందిస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మంత్రి నారా లోకేష్ కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి ఉద్యోగ అవకాశాలు చాలా ఉన్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్, ఏలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, దెందులూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గారపాటి రామ సీత,అలాగే వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, నాలుగు మండలాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలకు ఎంపికైన అమలాపురం ఏ వేమవరం విద్యార్థులు



ఉప్పలగుప్తం ప్రజా భూమి

జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలమోరీ. మలికిపురం మండలం, పాఠశాలలో జరిగిన ఎస్ జి ఎఫ్ ఫెన్సింగ్ జిల్లా ఎంపికలు జరిగాయి.ఈ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (అమలాపురం) ఏ విద్యార్థులు అండర్ 17బాలుర విభాగంలో డి భార్గవ్9వతరగతి, అండర్ 14విభాగంలో విభాగంలో జి నాగ వరుణ్ 8వ తరగతి , ప్రతిభ కనబరచి రాష్ట్ర పోటీలకు ఎంపికయ్యారు, ఎంపికపట్ల ప్రధానోపాధ్యా యులు శ్రీమతి కె కనకదుర్గ. సర్పంచ్ రావూరి వెంకట లక్ష్మి పేరెంట్స్ కమిటీ చైర్మన్ దాసం విజయ దుర్గ , ఎంపీటీసీ సభ్యులు లింగోలు సత్యవతి రావూరి భాస్కరరావు జనసేన నాయకులు లింగోలు పండు, రావూరి వెంకట రామారావు, లింగోలు నెహ్రూ గమమ, బుడిథీ బాలయ్య పేరెంట్స్ కమిటీ సభ్యులువిద్యార్థులన ువ్యాయామ ఉపాధ్యా యులు బి వివిఎస్ఎన్ మూర్తిని అభినందించారు

## గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం వెటర్నరీ డాక్టర్ ప్రగడ శ్రీను వాస్

ప్రజా భూమి గండేపల్లి



గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం ద్వార గండేపల్లి మండల పరిధిలో ఈ నెల 15 వ తేదీ నుండి అక్టోబర్ 15 వరకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలను ఇంటి వద్దకు వచ్చి వేయడం జరుగుతుందని వెటర్నరీ డాక్టర్ ప్రగడ శ్రీను వాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో టీం లను ఏర్పాటు చేసి ప్రతి గ్రామంలో ఉన్న పశువులకు టీకాలను వేయుటకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కావున పాడి రైతులు అందరూ తప్పనిసరిగా తమ పశువులకు టీకాలు వేయించుకోవలసినదిగా ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

## ఆదిత్య లో విజ్ఞానదాయకంగా ముగిసిన విద్యార్థి ఎనేబుల్ మెంట్ కార్యక్రమం



ప్రజా భూమి గండేపల్లి.

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డ్ వారి సారథ్యంలో స్టూడెంట్ ఎనేబుల్ మెంట్ ప్రోగ్రాం నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ ఫౌండేషన్ సర్టిఫికేషన్ మీద విజయవంతంగా నిర్వహించారు. ఈ ప్రోగ్రాం లో ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డు కి విశేష సేవలు అందిస్తున్న ఐశ్వర్య రాజీవ్ మరియు పృథ్వి బెంగళూరు ఆదిశేఖర్ ఆన్లైన్ లో రిసోర్స్ పర్సన్‌లుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఫైనల్ ఇయర్ విద్యార్థులు సుమారు 120 మంది పాల్గొన్నారు. ఈ 3 రోజుల పాటు నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ ప్రాథమిక అంశాలు (టెక్స్ట్ ప్రాసెసింగ్, టోకనైజేషన్, సెంటిమెంట్ అనాలిసిస్ మరియు బేసిక్ మోడల్స్) మీద విద్యార్థి ఎనేబుల్ మెంట్ ప్రోగ్రాం జరిగింది, విద్యార్థులు వీటిని ఉపయోగించి టెక్స్ట్ బేస్డ్ అప్లికేషన్ డిజైన్ చేయడం చక్కగా నేర్చుకున్నారని సి.ఎస్.ఇ విభాగాధిపతి డా. టి. సుధా రాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ప్రో ఛాన్సిలర్ డా. యం. శ్రీనివాస రెడ్డి, వైస్ ఛాన్సిలర్ డా. యం. బి.శ్రీనివాస్, ప్రొ. వైస్ ఛాన్సిలర్ అకడమిక్ డా. ఎస్. రమాశ్రీ, ప్రో. వైస్-ఛాన్సలర్ ఇంజనీరింగ్ అండ్ సైన్సెస్ డా.ఎ. రమేష్, రిజిస్ట్రార్ డా.జి.సురేష్, అసోసియేట్ డీన్ స్కూల్ ఆఫ్ ఇంజనీరింగ్ డా. ఎమ్.వి.రాజేష్, కోఆర్డినేటర్ జి.లక్ష్మి క్రాంతి మరియు సి.ఎస్.ఇ డిపార్ట్మెంట్ అధ్యాపకులు పాల్గొన్నారు.

## పశ్చిమ ఏజెన్సీ ప్రాంతంలో పొంగిపొర్లుతున్న కొండవాగులు.



ప్రజాభూమి, బుట్టాయగూడెం.

పశ్చిమ ఏజెన్సీ లో శనివారం ఉదయం నుండి ఎడతెరిపి లేని వర్షాల కారణంగా కొండవాగులు పొంగి పొర్లుతున్నాయి. వరద నీటితో నిండిన పొలాలు, ప్రధాన రహదారులు చెరువులను



తలపిస్తున్నాయి. ప్రధాన రహదారులు సైతం జలమయమయ్యాయి. ముప్పినవారి గూడెం నడిబొడ్డు లో ఉన్న జున్ను కాలువ ఉప్పొంగి రోడ్డుపై ప్రవహించడంతో జంగారెడ్డిగూడెం వైపు నుండి ఏజెన్సీ ప్రాంతానికి వెళ్లే ప్రధాన రహదారుల పైకి వాగులు ఉప్పొంగటంతో ఏజెన్సీ ప్రాంతానికి రాకపోకలు స్తంభిం చాయి. ఆర్టీసీ బస్సులు స్కూలు బస్సులు అనేకమంది వాహనదారులు వాగు వల్ల రోడ్డు దాటలేని పరిస్థితుల్లో గంటల తరబడి రోడ్డుపై వర్షం లోనే వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది. పోలవరం, జీలుగుమిల్లి రహదారి గుబ్బల మంగమ్మ గుడికి వెళ్లే రహదారులు కుకునూరు వేలేరుపాడు వైపు వెళ్లే రహదారులు వాగులు పొంగడంతో రాకపోకలు స్తంభించాయి. గ్రామంలోని లోతట్టు ప్రాంతాలలో ఇళ్లల్లోకి నీళ్లు చొరబడి ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన రహదారుల్లో ఉన్నటువంటి కాలువలు పైకి ఉప్పొంగకుండా దారి మళ్ళించి ప్రజలకు వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

# ప్రజాభూమి

అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6

ఆదివారం , 14 సెప్టెంబర్, 2025


## గాయపడ్డ టీడీపీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కేశగాళ్ల శ్రీనివాసులు ను పరామర్శించిన పరిటాల శ్రీరామ్



ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

ఇటీవల ద్విచక్ర వాహనంలో ప్రమాదానికి గురి అయ్యి గాయపడ్డ టిడిపి ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కేశగాల్ల శ్రీనివాసులు జర్నలిస్ట్ కాలనీలో గల వారి స్వగృహానికి వెళ్లి టిడిపి ధర్మవరం నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ పరామర్శించడం జరిగింది. పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకోవడంతో పాటు ఆరోగ్యాన్ని సరిగా చూసుకోవాలని చెప్పి సూచించడం జరిగింది.ఏదైనా అవసరమైతే ఎల్లవేళలా నేను అందుబాటులో ఉంటాను అని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ కమతం కాటమయ్య పట్టణ అధ్యక్షులు పరిసే సుధాకర్,యువ నాయకులు సంద రాఘవ మైనార్టీ జిల్లా నాయకులు నాగురు హుస్సేన్ పెద్దన్న పురుషోత్తం గౌడ్ కేత శ్రీనివాసులు, యంబ చంద్ర,బొట్టు కిష్ట , రాజన్న,వీరయ్య,సాయి తదితరులు ఉన్నారు

## భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాన్ని కాపాడాలి -యూటీయూసి డిమాండ్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి వారి సంక్షేమానికి తగిన చర్యలు తీసుకోవాలని యూటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఏ.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శనివారం యు టి యు సి రాష్ట్ర కార్యదర్శి ఏ.శ్రీనివాసులు ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులకు కార్మిక గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు అందాల్సిన సంక్షేమాన్ని పునరుద్ధరించాలని కోరారు. నిర్మాణ కార్మికుల కుటుంబానికి ఎంతో ఉపయోగకరంగా ఉన్న సంక్షేమాన్ని ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమం కోసం బడ్జెట్ లో ఎలాంటి కేటాయింపులు చేయలేదన్నారు. కార్మికులు, వారి కుటుంబాల సంక్షేమాన్ని అందుబాటులో ఉండే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూటియూసి నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

## 'అనంత' జిల్లా నూతన కలెక్టర్ గా ఓ.ఆనంద్ బాధ్యతల స్వీకరణ

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి



అనంతపురం జిల్లా నూతన కలెక్టర్ గా ఓ.ఆనంద్ శనివారం మధ్యాహ్నం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ముందుగా కలెక్టరేట్ కు చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్ కు డిఆర్ఓ ఏ.మలోల, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్ పూల మొక్కలను అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఛాంబర్ కు చేరుకున్న నూతన జిల్లా కలెక్టర్ దేవుని పటానికి నమస్కరించారు. తదనంతరం నూతన జిల్లా కలెక్టర్ గా ఓ.ఆనంద్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఆ తరువాత పంపనూరు శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి, పెన్న అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అర్చకులు జిల్లా కలెక్టర్ కు ఆశీర్వాదం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు ఆర్డీవోలు వసంత బాబు, శ్రీనివాస్, కేశవ నాయుడు, కలెక్టరేట్ సెక్షన్ల సుపరింటెండెంట్లు యుగేశ్వరి దేవి రియాజుద్దీన్, వసంతలత, వివిధ శాఖల జిల్లా అధికారులు పూల మొక్కలు, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కంటి జబ్బులపై జాగ్రత్తలు తీసుకోవాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

కంటికి సంబంధించిన జబ్బుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ట్రినిటీ సర్వీసెస్ సంస్థ అధ్యక్షులు డాక్టర్ కుమార్ రాజా, కార్యదర్శి ఉషారాణిలు సూచించారు. శనివారం పట్టణంలోని మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో సంబంధిత సంస్థ ఆధ్వర్యంలో 126వ ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా బెంగళూరుకు చెందిన శంకర్ కంటి అసుపత్రి వైద్యులు యశస్వి, షిఫా కంటి జబ్బులతో బాధపడుతున్న బాధితులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా 550 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా అందులో 175 మందికి కంటి ఆపరేషన్లు అవసరం ఉన్నట్లు వైద్యులు నిర్ధారించారు. వీరందరికీ బెంగుళూరులోని శంకర్ నేత్రాలయలో ఉచితంగా ఆపరేషన్లు నిర్వహించడంతో పాటు అవసరమైన మందులు, కంటి అద్దాలను అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం వైద్యులు మాట్లాడుతూ, కంటి జబ్బులు వచ్చిన వెంటనే వాటి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా ఎప్పటికప్పుడు వైద్యులను సంప్రదించి తగిన చికిత్సలు చేయించుకోవాలన్నారు. మానవ శరీరంలో కంటి భాగం ఎంతో సున్నితమైందన్నారు. ఇందులో భాగంగా కంటి జబ్బులపై సూచనలు అందజేశారు. అనంతరం గత నెల శస్త్ర చికిత్సలను చేసిన వారికి ఉచితంగా కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాలంటీర్ నరసింహమూర్తి, రాజు, క్యాంప్ ఇన్చార్జ్ శివ ప్రకాష్, శంకర్ కంటి అసుపత్రి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## పశ్చిమ రాయలసీమ ప్రాంతంలో యుటిఎఫ్ రణభేరి 15 న కర్నూలు నగరం లో ప్రారంభం

### యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రా రెడ్డి

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి




రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు, సంబంధించిన ఆర్థిక,ఆర్థికేతర విద్యారంగా సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్లతో రాష్ట్రవ్యాప్తంగా యుటిఎఫ్ ఆధ్వర్యంలో 5 ప్రాంతాల్లో ఈ నెల 15 వ తేదీ నుండి 19 తేది వరకు నిర్వహించే రణభేరి కార్యక్రమం పశ్చిమ రాయలసీమ ప్రాంతంలో 15వ తేదీ సోమవారం రోజున ఉదయం 10 గంటలకు కర్నూలు నగరంలో ప్రారంభమవుతుందని,16వ తేదీ అనంతపురం జిల్లా, 17వ తేదీ సత్యసాయి జిల్లా, 18వ తేదీ అన్నమయ్య,కడప జిల్లాలో 19వ తేదీ కడప,నంద్యాల జిల్లాలో ఈ రణభేరి యాత్ర కొనసాగునని ఈ రణభేరిలో పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు, యుటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షులు శెట్టిపి జయ చంద్రా రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక జిల్లా కార్యదర్శి ఆర్. రామకృష్ణ నాయక్ తో ధర్మవరం యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో జయచంద్రా రెడ్డి, రామకృష్ణ నాయక్ మాట్లాడుతూ,12వ పిఆర్సి ఊసేలేదని, నూతన కూటమి ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు గడుస్తున్నప్పటికీ ఒక్క డి.ఏ. కూడా ఇవ్వకపోగా వేలకోట్ల ఆర్థిక బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారో తెలియని అయోమయ పరిస్థితి ఏర్పడిందని తెలిపారు.ఇక విద్యాశాఖలో నిరంతరం బోధనేతర కార్యక్రమాలతో ఉపాధ్యాయులను బోధనకు దూరం చేస్తున్నారని విమర్శించారు. 2003లో నియమితులైన ఉద్యోగ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం మెమో నంబర్ 57 జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకపోవడం శోచనీయమని మండిపడ్డారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పాత పెన్షన్ విధానాన్ని 2003 ఉద్యోగ ఉపాధ్యాయులకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులందరికీ సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య,జింక హరికృష్ణ ,నాగిరెడ్డి, హెచ్. రామాంజనేయులు, సాయి గణేశ్, ఆంజనేయులు ,అమర్ నారాయణరెడ్డి, రాంప్రసాద్, బిల్లే రామాంజనేయులు, వెంకట కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## రాజీమార్గం ఎంతో ఉత్తమం :అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ

### -మెగా లోక్ అదాలత్ లో 95 కేసులు పరిష్కారం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కేసుల పరిష్కారంలో రాజీమార్గం ఎంతో ఉత్తమమని అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ పేర్కొన్నారు. శనివారం స్థానిక అదనపు జిల్లా జడ్జి కోర్టు ఆవరణలో సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్, ప్రత్యేక న్యాయమూర్తి రమణయ్యలతో కలిసి జాతీయ మెగా లోక్ అదాలత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కక్షలు, కార్పణ్యాల జోలికి వెళ్లకుండా రాజీమార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవాలన్నారు. ముఖ్యంగా చిన్నపాటి గొడవలు, తగాదాలు, ఆర్థిక లావాదేవీలు, బ్యాంకు కేసులను సామరస్యంగా ఇరువర్గాలు చర్చించుకుని పరిష్కరించుకోవాలన్నారు. తద్వారా కక్షిదారులు వ్యయంప్రయాసాలకు గురి కావాల్సిన అవసరం ఉండదన్నారు. ఇందులో భాగంగా మూడు బెంచ్ లను ఏర్పాటు చేసి 95 కేసులను పరిష్కరించారు. రెండు క్రిమినల్ అప్పీళ్ల ద్వారా బాధితుడికి రూ. 4 లక్షలు అందజేశారు. అదే విధంగా రూ.29,90,000 వ్యయం చేసే 8 సివిల్ కేసులను పరిష్కరించారు. 6 చెక్ బౌన్స్ కేసులను పరిష్కరించి బాధితులకు రూ.48,90,000 ఇప్పించారు. ఒక డీవీసీ కేసు ద్వారా బాధితురాలికి రూ.5 లక్షలు అందజేశారు. దీనికి తోడు 59 మద్యం కేసులను పరిష్కరించి రూ.2,56,985 అపరాధ రుసుం విధించారు. అలాగే 8 బ్యాంక్ కేసులను పరిష్కరించి రూ.3,37,029 బ్యాంకులకు జమ చేయించారు. రెండు చిన్నపాటి తగాదా కేసులను పరిష్కరించి రూ.3500 జరిమానా విధించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కక్ష దారులకు, న్యాయస్థానాల సిబ్బంది న్యాయవాదులకు బోధన సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ నగేష్, లోక్ అదాలత్ సభ్యులు సిద్దు, రవిచంద్ర, సంతోషి కుమారి, మురళి, కళావతి, యూసుఫ్ లతోపాటు న్యాయవాదులు, లోక్ అదాలత్ హేమావతి పాల్గొన్నారు.

## న్యాయస్థానాలకు నూతన భవనాలను మంజూరు చేయించండి

### -న్యాయమూర్తుల పోస్టులను భర్తీ చేయాలి

### -పరిపాలనా న్యాయమూర్తికి విన్నవించిన బార్ అసోసియేషన్ ప్రతినిధులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం న్యాయస్థాన సముదాయంలో శిథిలావస్థకు చేరుకున్న భవనాలను కూలదోయించడంతో పాటు నూతన భవనాలను మంజూరు చేయించాలని ఉమ్మడి అనంతపురం జిల్లా పరిపాలన న్యాయమూర్తి జి. రామకృష్ణ ప్రసాద్ ను బార్ అసోసియేషన్ ప్రతినిధులు కలిసి విన్నవించారు. శనివారం లేపాక్షికి విచ్చేసిన పరిపాలన న్యాయమూర్తిని స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్షులు వన్నెరవప్ప, న్యాయవాది శివశంకర్ కలిసి సమస్యలను వివరించారు. ముఖ్యంగా జూనియర్ సివిల్ జడ్జి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి న్యాయస్థాన భవనాలు పూర్తిగా శిథిలావస్థకు చేరుకోవడంతో ప్రస్తుతం పశుసంవర్ధక శాఖ ఆధీనంలో ఉన్న తాత్కాలిక భవన సముదాయాల్లో న్యాయస్థానాల నిర్వహణ జరుగుతోందని న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుతం అక్కడ న్యాయస్థానాలు నిర్వహించడం కష్టతరంగా ఉందని తెలిపారు. నాలుగు న్యాయస్థానాలు తాత్కాలిక భవన సముదాయాల్లో, రెండు న్యాయస్థానాలు ప్రస్తుత న్యాయ భవన సముదాయంలో నిర్వహించడం జరుగుతోందని, దీనివల్ల కక్షిదారులు, న్యాయవాదులు, న్యాయస్థానాల సిబ్బంది తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు పరిపాలన న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లినట్లు వన్నెరువప్ప తెలిపారు. అదే విధంగా జూనియర్ సివిల్ జడ్జి పోస్టు గత మార్చి మాసం నుండి ఖాళీగా ఉందని, అదనపు జూనియర్ సివిల్ జడ్జి ప్రస్తుతం శిక్షణలో ఉన్నారని, దీనివల్ల కేసుల పెండింగ్ పెరిగిపోవడంతో పాటు కక్షిదారులు, న్యాయవాదులు ఇబ్బందులకు గురవుతున్నట్లు న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని పరిపాలన న్యాయమూర్తి సానుకూలంగా స్పందించినట్లు వన్నెరువప్ప వివరించారు.

## చేనేతల అభివృద్ధికి బస్సు సహా అన్ని సౌకర్యాలు మంత్రి సత్యకుమార్ ఏర్పాటు...హరీష్ బాబు

### చేనేతల అభివృద్ధి మా లక్ష్యం - ధర్మవరం నుండి దేశానికి ఆదర్శం చూపిస్తాం - హరీష్ బాబు

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి




ధర్మవరం చేనేతలకు మరొక గొప్ప అవకాశాన్ని అందిస్తూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు 45 మంది చేనేతకారులు కాంచీపురం హ్యాండ్‌లూమ్ క్లస్టర్ స్టడీ టూర్ కోసం శుక్రవారం రాత్రి బయలుదేరారు.ఈ స్టడీ టూర్ ద్వారా చేనేతకారులు కొత్త సాంకేతికతలు, మార్కెట్ ధోరణులు,డిజైన్ వైవిధ్యం మరియు ఉత్పత్తి పద్ధతులను నేర్చుకోవడం ద్వారా భవిష్యత్తులో ధర్మవరం చేనేత పరిశ్రమను మరింత అభివృద్ధి చేయడానికి ఉపయోగపడనుంది.ఈ పర్యటనలో చేనేతలతో పాటు హ్యాండ్‌లూమ్ డిపార్ట్‌మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ రామకృష్ణ కూడా పాల్గొంటున్నారు. చేనేత కళకారులు ఎటువంటి ఇబ్బంది లేకుండా పర్యటన చేయడానికి బస్సు సహా అన్ని సౌకర్యాలను మంత్రి సత్యకుమార్ యాదవ్ స్వయంగా ఏర్పాట్లు చేశారు. ధర్మవరం కొత్తపేట అంజనేయస్వామి గుడి వద్ద నుంచి బస్సును మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు ప్రారంభించారు.ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ,

ధర్మవరం చేనేతలకు త్వరలో ప్రారంభమయ్యే మెగా హ్యాండ్‌లూమ్ క్లస్టర్ అభివృద్ధికి ఈ స్టడీ టూర్ ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది. కాంచీపురం హ్యాండ్‌లూమ్ క్లస్టర్‌లో జరుగుతున్న ఆధునిక విధానాలను పరిశీలించి,అక్కడి అనుభవాన్ని సొంతం చేసుకుని, ఇక్కడి చేనేత పరిశ్రమను బలోపేతం చేయాలని మంత్రి సూచించారు.తిరిగి వచ్చిన తరువాత, మంత్రి స్వయంగా చేనేతలతో సమావేశమై,వారి అభిప్రాయాలు, సూచనలు తెలుసుకుని, ధర్మవరం హ్యాండ్‌లూమ్ రంగ అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేస్తారు అని హరీష్ బాబు అన్నారు. ధర్మవరం చేనేతలకు కొత్త దిశగా మార్గనిర్దేశం చేయగల ఈ టూర్, రాష్ట్ర ప్రభుత్వ సంకల్పాన్ని ప్రతిబింబిస్తూ చేనేత రంగ పునరుజ్జీవనానికి తోడ్పడనుంది అని హరీష్ బాబు పేర్కొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్లు సీజ్

ప్రజాభూమి, ముదిగుబ్బ




ముదిగుబ్బ మండలంలోని ఉప్పలపాడు సమీపాన చిత్రావతి నది నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు టిప్పర్లు, ఒక ట్రాక్టర్ ను ముదిగుబ్బ సీఐ శివరాముడు సీజ్ చేశారు. ముదిగుబ్బ సమీపాన వాహన తనిఖీలు చేపడుతుండగా ఇసుకతో వెళ్తున్న టిప్పర్లను ఆపి తనిఖీ చేశారు. వారి వద్ద ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో సీజ్ చేసినట్లు చెప్పారు. వీటిపై చర్యలకు జిల్లా మైన్స్ అండ్ జియాలజీ అధికారులకు నివేదిక పంపినట్లు తెలిపారు.

## నారాయణ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి -పిడిఎస్ యూ నాయకుల నిరసన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



సెలవు రోజుల్లో తరగతులు నిర్వహిస్తున్న నారాయణ జూనియర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని పిడిఎస్ యూ నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెలవు రోజుల్లో విద్యార్థులను కళాశాలలకు రప్పించి తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేట్, కళాశాలపై చర్యలు తీసుకోవాలని శనివారం పిడిఎస్ యూ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బాబావలి మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సెలవు రోజులలో తరగతులు నిర్వహిస్తున్న నారాయణ జూనియర్ కళాశాల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు సెలవు రోజులలో సెలవులు ఇవ్వకుండా తరగతులు నిర్వహిస్తే విద్యార్థులు మానసికంగా వేదనకు గురవుతారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సెలవు రోజులలో తరగతులు నిర్వహించకూడదని చెప్పినప్పటికీ అలాంటి నిబంధనలు ఏమాత్రం పాటించకుండా తరగతులు నిర్వహిస్తున్నా విద్యాశాఖ అధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదని పేర్కొన్నారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు సెలవు రోజులలో తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ కళాశాల యాజమాన్యాల పైన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో తరగతులు నిర్వహిస్తున్న కళాశాల ముందు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యూ విద్యార్థి సంఘం జిల్లా పట్టణ నాయకులు అనుదీప్, నాజీర్, గణేష్ రెడ్డి, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు విలువలు, సంస్కారం విద్యార్థి దశలో నేర్చుకోవాలి

### రిషి విద్యాలయం, హెడ్మాస్టర్ కరణ్ స్వరూప సింగ్



ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

పట్టణంలోని రిషి విద్యాలయంలోమానవత స్వచ్ఛంద సేవా సంస్థ ధర్మవరం శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులలో విలువలు పెంపొందించుటకు ప్రతిభ పాటల పోటీలు,వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఉపాధ్యక్షులు మంజునాథ్ కార్యదర్శి సాయి ప్రసాదులు మాట్లాడుతూ, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు విద్యార్థి దశలో ఆచరించదగిన విషయాలు అనే అంశంపై పోటీలు నిర్వహించారు. అనంతరం ప్రతిభ కల్గిన విద్యార్థులకుప్రథమశ్రేణి :జి శాన్వి రెడ్డి (6వ తరగతి ),ద్వితీయశ్రేణి :సి. నిఖిల్ (7వ తరగతి ), తృతీయశ్రేణి :ఎస్ మోక్ష మాధవి (7వ తరగతి ), వారికి బహుమతులు, సర్టిఫికెట్స్ రిషి విద్యాలయం హెడ్మాస్టర్ కరణ్ స్వరూప సింగ్,డీన్ భాస్కర్ రెడ్డి చేతులు మీదుగా అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, విద్యతో పాటు విలువలు, సంస్కారం విద్యార్థి దశలో నేర్చుకోవాలి అని తెలుపుతూ హర్షం తెలియ జేసారు. అనంతరం సంస్థ సభ్యులకు శాలువాతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో డైరెక్టర్ సోమేశ్వర్ రెడ్డి తెలుగు ఉపాధ్యాయుడు మారుతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా హిందీ భాషా దినోత్సవం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణంలోని పాంచజన్య పాఠశాలలో శనివారం హిందీ భాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యక్షులు పాంచజన్య శ్రీనివాసులు, కరస్పాండెంట్ డి.ఎన్. నందకుమార్ లు భరతమాత చిత్ర పటానికి పూలమాలలు వేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 1949లో సెప్టెంబర్ 14న రాజ్యాంగ పరిషత్ లో హిందీ భాషను జాతీయ భాషగా గుర్తించినట్లు చెప్పారు. అప్పటినుండి హిందీ దివస్ వేడుకలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మాతృ భాషకు ఎంత ప్రాధాన్యత ఇస్తామో అంతే ప్రాధాన్యత జాతీయ భాషకు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఇంగ్లీష్, హిందీ రెండు భాషలు బాగా నేర్చుకొంటే ప్రపంచంలో ఎక్కడికి వెళ్లిన చాలా సులువుగా జయించుకొని రావడానికి సాధ్యం అవుతుందన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే ఈ రెండు భాషలపై మక్కువ పెంచుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో హెచ్ఎం గాయిత్రి, ఎఓ భాస్కర్, సూపరింటెండెంట్ విజయేంద్ర, ఎహెచ్ఎంలు శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్, హిందీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రజాభూమి



## అనాథ వృద్ధాశ్రమంలో శివకృష్ణా రెడ్డి పుట్టిన రోజు వేడుకలు



ప్రజాభూమి, వేంపల్లె

కడప జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయరామిరెడ్డి కుమారుడు, వేంపల్లె పట్టణ టిడిపి యువ నాయకులు సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి 39వ పుట్టిన రోజు సందర్భంగా ఆయన అభిమానులు స్థానిక గండి రోడ్డు నందు గల మదర్ థెరిస్సా అనాథ వృద్ధాశ్రమం లో వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి శివకృష్ణా రెడ్డి కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వృద్ధులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన అభిమానులు మాట్లాడుతూ తన తండ్రి జయరామి రెడ్డి అడుగుజాడల్లో నడుస్తూ శివకృష్ణా రెడ్డి రాజకీయాల్లోనూ, సామాజిక సేవలోనూ ముందుకు వెళ్తున్నారని కొనియాడారు. సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి పుట్టిన రోజు వేడుకలు వృద్ధాశ్రమం లో వృద్ధుల మధ్య నిర్వహించడం సంతోషంగా ఉందని ఆయన అభిమానులు తెలిపారు. ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నంభూరి సుదర్శన్, ఆకుల సురేష్, రామాంజనేయులు, గణేష్, రెడ్డెయ్య, రవి, రఫీ, గోపాల్, సుబ్బయ్య, భాష తదితరులు పాల్గొన్నారు.

## పోడార్ ఇంటర్నేషనల్ స్కూల్ దసరా దాండియా వేడుకలకు ముఖ్య అతిథిగా డా. పసుపులేటి శంకర్



ప్రజా భూమి ఒంటిమిట్ట:

దేవునికడపలోని పోడార్ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఈ నెల 20వ తేదీ సాయంత్రం ఘనంగా జరగనున్న దాండియా సంస్కృతిక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఒంటిమిట్ట పోతన సాహిత్య పీఠం అధ్యక్షుడు డా. పసుపులేటి శంకర్ హాజరుకానున్నారు పాఠశాల ప్రిన్సిపాల్ విజయ మాధవిశర్మ స్వయంగా డా. శంకర్‌ను ఆహ్వానిస్తూ పత్రాన్ని అందించారు. దసరా వేడుకల సందర్భంగా ప్రతి సంవత్సరం నిర్వహించే విజయోత్సవ కార్యక్రమాల్లో భాగంగా ఈ దాండియా ఈవెంట్‌కు ప్రత్యేక ప్రాధాన్యం ఉందని తెలిపారు ఈ సందర్భంగా పాఠశాలలో ఫ్యాన్సీ డ్రెస్ ప్రదర్శనలు, రాంప్ వాక్, క్విజ్ పోటీలు, నృత్య ప్రదర్శనలు, ముఖ్యంగా దాండియా నృత్యం వంటి పలు ఆకర్షణీయమైన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

ఈ వేడుకల్లో పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, బోధనా సిబ్బంది, అలాగే స్థానిక ప్రజలు సైతం పాల్గొననున్నారు. కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రాన్ని పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మధునాయుడు డా. శంకర్‌కు అందజేశారు ఈ కార్యక్రమంలో కడప జోయ్ లూకాస్ బంగారు అంగడి ప్రతినిధి సి.ఆర్.ఓ శశిభూషణ్ రెడ్డి, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కడప బ్రాంచ్ మేనేజర్ శేషారెడ్డి పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మనందరి భాధ్యత

### - బీజేపీ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుష్మా



ప్రజాభూమి, వేంపల్లె

పర్యావరణ పరిరక్షణలో భాగంగా శనివారం వేంపల్లె పట్టణంలోని పవిత్ర పాపాఘ్ని నది ఒడ్డున వెలిసిన శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం (ఎద్దుల కొండపైన ) ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించినట్లు బీజేపీ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుష్మా తెలిపారు. అనంతరం సుష్మా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ మనందరి భాధ్యత అని అన్నారు. వాయువుల సమతుల్యతను కాపాడటమే కాకుండా భవిష్యత్తు తరాల వారికి ఆరోగ్య కరమైన వాతావరణాన్ని అందించాలంటే వన సంరక్షణ తప్పని సరి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి మాజీ ఛైర్మన్ కొండయ్య, పీవీ రమణ, సింగారెడ్డి రజనీకాంత్ రెడ్డి, కృష్ణారెడ్డి, ఆలయ అర్చకులు హరిప్రవీణ్, బీజేపీ నేతలు ప్రసాద్ రెడ్డి, సునీల్ కుమార్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి పుట్టిన రోజు



ప్రజాభూమి, వేంపల్లె

టిడిపి యువ నాయకులు సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి పుట్టిన రోజు వేడుకలు స్థానిక పట్టణంలో ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. సింగారెడ్డి శివకృష్ణా రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఆయన అభిమానులు శివకృష్ణా రెడ్డి స్వగృహంలో శాలువ పూలదండలతో సన్మానించారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. శివకృష్ణా రెడ్డి కి కేకు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర గిరిజన కోఆపరేటివ్ కార్పోరేషన్ డైరెక్టర్ రవికుమార్ మాట్లాడుతూ చిన్న, పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించే గొప్ప యువ నాయకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పులివెందుల సర్పంచుల సంఘం తాలూకా అధ్యక్షులు బొగ్గుల భాస్కర్ రెడ్డి, మాధవ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఆదిత్య రెడ్డి, నంభూరి సుదర్శన్, సురేష్, హరికుమార్ రెడ్డి, కంతూరి వెంకటేష్, గంగరాజు, లక్ష్మణ్, రాముడు, కిట్టు, గణేష్, చంద్రాయుడు, శ్రీకాంత్, శేఖర్, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## 32 కోట్లుతో లిఫ్ట్ ఇరిగేషన్ పనులు ప్రారంభించిన బద్వేల్ నియోజకవర్గటిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



కాశినాయన మండలంలోని ఇటుకలపాడు , సావిశెట్టిపల్లె , కొండరాజు పల్లె ,వరికుంట్ల గ్రామాల చెరువులకు బ్రహ్మ సాగర్ ఎడమ కాలువ నుండి లిఫ్ట్ ద్వారా చెరువులకు నీరు నింపేందుకు 32 కోట్లు రూపాయలతో పనులు ప్రారంభించిన బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ రితీష్ రెడ్డి మరియు బద్వేల్ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోషన్న, బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ నరిశెట్టి సుప్రజ కాంట్రాక్టర్ పద్మనాభరెడ్డిలు కలసి సావిశెట్టిపల్లె దగ్గర శంకుస్థాపన చేసి పనిని ప్రారంభించారు. అనంతరం బద్వేల్ నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ రితీష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కాశినాయన మండలంలో తెలుగు గంగ కాలువకు ఎగువన ఉండే గ్రామాల ప్రజలకు ఐదువేల ఎకరాలకు నీరు అందించడమే లక్ష్యమని అంతేకాకుండా రైతులు ఎలాంటి ఇబ్బంది పడకుండా ఉండాలంటే కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడం రైతుల అదృష్టమని కాశినాయన మండలంలో ఎమ్మెల్సీ సొంత మండలం అయినప్పటికీ ఆయన చేసింది ఏమీ లేదు అని ప్రజలను మభ్యపెట్టడం తప్పితే ఆయన ఏమి చేయలేదన్నారు ఈ లిఫ్ట్ ఇరిగేషన్ పనులకు రైతులందరూ కాంట్రాక్టర్ కు సహకరించి పనులకు ఎటువంటి ఆటంకం కలగకుండా దగ్గర ఉండి ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా చూసుకోవాలని తెలుగు గంగ డి ఈ శ్రీకాంత్ రెడ్డి మరియు ఏఈ రమణారెడ్డిలకు సూచించారు రితీష్ రెడ్డిని విలేకరులు కత్తెరగండ్ల శివాలయం గురించి మీరేమంటారు అంటే నాకు డాక్యుమెంట్ ఇవ్వండి నేను ప్రెస్ మీట్ పెడతాను అని రితీష్ రెడ్డి చెప్పారు అంతేకాకుండా ఓబులాపురం నుండి వరికుంట్ల వరకు రోడ్డు చాలా అధ్వానమైన పరిస్థితిలో ఉన్నది కంపచెట్లు తొలగించాలని అడగక వెంటనే తొలగిస్తామని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ జోగ్గారిపల్లె తిరుమలరెడ్డి , డిప్యూటీ తాసిల్దార్ రవిశంకర్, కాశినాయన మండలం ఎస్సై యోగేంద్ర, పోరుమామిళ్ల బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు నాగేంద్ర , కాశినాయన మండలం క్లస్టర్ ఇంచార్జ్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి, సొసైటీ చైర్మన్ బంగారు గురువిరెడ్డి , సర్పంచ్ ఖాజావలి, మాజీ మార్కెట్ చైర్మన్ చెన్న రాయుడు, పోరుమామిళ్ల టిడిపి నాయకులు చిన్న వెంకటసుబ్బయ్య, కృష్ణారెడ్డి, ఎంపిటిసి రమణ, ఇటుకులపాడు డీలర్ నాగేష్ , సుబ్బారెడ్డి, ఉప్పులూరు పోలిరెడ్డి , పంగా రవీంద్రారెడ్డి, కోడిగుడ్లపాడు శ్రీనివాసులు రెడ్డి, దున్నెపు కృష్ణారెడ్డి , విజయ్ రెడ్డి , వడ్డమాను విజయ కుమార్ రెడ్డి టిడిపి నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## యువత జాబ్ మేలను సద్వినియోగపరుచుకోవాలి ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి



ప్రజా భూమి పోరుమామిళ్ల :

పోరుమామిళ్ళలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, సమీపంలో వైఎస్సార్ ఇఎంసీ కొప్పర్తి ఆధ్వర్యంలో సీపి ప్లస్ %-% ఎఐఎల్ డిక్సన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహించిన ఉద్యోగ మేళా ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ డి.సి. గోవిందరెడ్డి పాల్గొని, హాజరైన నిరుద్యోగ యువతను ఉద్దేశించి మాట్లాడుతూ %-% "ఈ రోజు మీరు అందరూ ఇక్కడికి వచ్చి పాల్గొనడం మీ భవిష్యత్తుపై ఉన్న నమ్మకాన్ని తెలియజేస్తోంది. చదువుకున్న ప్రతి ఒక్కరికీ ఉపాధి అవకాశాలు లభించాలి. ప్రభుత్వం మాత్రమే కాకుండా ప్రైవేట్ సంస్థలు కూడా ముందుకు రావడం చాలా సంతోషకరం. ఈ ఉద్యోగ మేళా మీ జీవితంలో ఒక మలుపు కావొచ్చు. క్రమశిక్షణతో, నిబద్ధతతో పనిచేస్తే మీరు మంచి స్థాయికి చేరుకోగలరు" అని అన్నారు.అలాగే, మహిళలకు ఉచిత వసతి గృహం, భోజనం వంటి సౌకర్యాలు కల్పించడం, పురుషులకు అదనంగా ఆర్థికప్రోత్సాహకాలు ఇవ్వడం వలన గ్రామీణ ప్రాంత యువతకు ఉపాధి దొరికే అవకాశాలు మరింతగా పెరిగాయని ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పూత్త మణికంఠరెడ్డి, రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, కాశినాయన మండల కన్వీనర్ హనుమంత్ రెడ్డి, టేకురుపేట సర్పంచ్ కల్లూరు రమణారెడ్డి, జిల్లా ప్రచార విభాగ అధ్యక్షుడు రాజీవ్ భాష, యువ నాయకుడు చిత్తాగిరి ప్రణీత్ రెడ్డి, పెసల గణేష్, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షుడు సాయి నారాయణరెడ్డి, నాగేల్ల, అనిల్ కుమార్ రెడ్డి, కోడూరు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కాలువ నిండా నీళ్లు ఉన్నా రైతుల కంట్లో కన్నీళ్లు

### -అధికారుల నిర్లక్ష్యంతో ఇరుపయోగంగా మారిన 17 కోట్ల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్

### -సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర మండిపాటు



ప్రజాభూమి పోరుమామిళ్ల :

అధికారుల నిర్లక్ష్యంతో నిరుపయోగంగా మారిన తెల్లపాడు ఎత్తిపోతల పథకంను మరమ్మత్తులు చేసి వారంలోగా చెరువులకు నీళ్లు అందించకపోతే సిపిఐ పక్షాన ఆందోళన ఉధృతం చేస్తామని జిల్లా కార్యదర్శి గాలి చంద్ర హెచ్చరించారు. శనివారం స్థానిక సిపిఐ నాయకులు కార్యకర్తలు రైతులతో కలిసి కలసపాడు మండలంలోని తెల్లపాడు సమీపంలోని తెలుగు గంగ కాలువపై మరమ్మత్తులకు నోచుకోక నిరుపయోగంగా ఉన్న ఎత్తిపోతల పథకమును సందర్శించిన సందర్భంగా గాలి చంద్ర మాట్లాడుతూ, కడపజిల్లాలో మారుమూల ప్రాంతమైన కలసపాడు మండలంలోని తెల్లపాడు గ్రామపంచాయతీలోని తెల్లపాడు, ఎగువతంబళ్లపల్లె, ఎగువరామాపురం గ్రామపంచాయతీల పరిధిలోని తడుకు చెరువు,తిక్కమ్మ చెరువు, మేలకుంట చెరువు,రంపకుంట చెరువు, దూలవారిపల్లె చెరువు,కొండపేట కొత్తచెరువులకు నీటిని నింపడం కోసం సుమారు 17 కోట్ల రూపాయల ప్రజాధనంతో చేపట్టిన ఎత్తిపోతల పథకం అధికారుల నిర్లక్ష్యం కారణంగా రెండు నెలల నుంచి నుంచి పనిచేయక చేయక కాలువనిండా నీళ్లు పోతున్న చెరువులలో మాత్రం చుక్కనీరు లేక రైతులు లబోదిబోమని నెత్తినోరు కొట్టుకుంటుంటే, మరమ్మత్తులు చేసి వినియోగంలోకి తేవాల్సిన ఇరిగేషన్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. సుమారు 15 గ్రామాలకు సంబంధించినటువంటి రైతులు,రైతు కూలీలకు సంబంధించిన అతి ముఖ్యమైన తాగునీరు,సాగునీరు సమస్యనే పట్టించుకోకపోవడమే కాక, లిఫ్ట్ ఇరిగేషన్ కి వెళ్లే దారిపై ఉన్న కంప చెట్లను కూడా తొలగించకపోవడం అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిలువెత్తు నిదర్శనం అన్నారు. ఎత్తిపోతల పథకం నకు సంబంధించిన ట్రాన్స్ఫర్మర్ కాలిపోవడంతో పాటు, మోటారు మరమ్మత్తులకు గురై రెండు నెలలు కావస్తుంటే ఇరిగేషన్ అధికారులు కానీ,ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు కానీ ఏమాత్రం స్పందించకుండా తాత్సారం చేస్తే ఇక చెరువులకు నీళ్లు ఎప్పుడు అందిస్తారు?రైతులు ఎప్పుడు పైర్లు పెట్టుకుంటారు?ఈలోగా కాలువకు నీళ్లు నిలుపుదల చేస్తే ఈ సంవత్సరమంతా ఈ 15 గ్రామాల ప్రజలు కరువు కాటకాలతో తాగు, సాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుంది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బాలు,రైతు సంఘం జిల్లా కార్యదర్శి భాస్కర్,ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్,మండల కార్యదర్శి సునీల్,ఏరియా కార్యవర్గ సభ్యులు వెంకటరమణ,రవికుమార్, కేశవ,నాగరాజు, నాగేష్,జి.ఎల్. నరసింహ,రవి,జాకోబ్, మండల నాయకులు రామాపురం భాష, రమణారెడ్డి మరియు అధిక సంఖ్యలో పార్టీ కార్యకర్తలు రైతులు రైతు కూలీలు మహిళలు పాల్గొన్నారు.

## పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రుల జాగ్రత్తలు అవసరం"

### ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు



ప్రజాభూమి ఒంటిమిట్ట

నేటి సమాజంలో విద్యార్థుల్లో క్రమశిక్షణ, మర్యాదలు, గౌరవం తగ్గిపోతుండటంపైఒంటిమిట్ట సిఐ బాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులకు చేతులు జోడించి వినమ్రంగా చేసిన విన్నపంలో, పిల్లల పెంపకంలో మార్పు అవసరమని తెలిపారు.తండ్రి తల్లి ప్రేమ పేరుతో పిల్లలను పూర్తిగా గారాబంగా పెంచడం వల్లే, వారు క్రమశిక్షణ లేకుండా మారుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు. "గురువుని గౌరవించని సమాజం వినాశానికి గురవుతుంది" అని హెచ్చరించిన ఇన్‌స్పెక్టర్ గారు, పిల్లలు బడిలో, ఇంట్లో భయం లేకుండా ఉంటే సమాజం భయభ్రాంతులకు గురవుతోందని అన్నారు విద్యార్థుల ప్రవర్తనపై గంభీరంగా ఆలోచించాల్సిన సమయంహెయిర్ స్టైల్స్, చినిగిన జీన్స్, టీచర్లకు గౌరవం లేకుండా మాట్లాడటం వంటి విషయాలు నేటి పిల్లల్లో సాధారణమైపోయాయని, ఉపాధ్యాయులు ఎంతో నిస్సహాయంగా మారిపోయారని చెప్పారు"మా రోజుల్లో టీచర్లు కొడితే మా తల్లిదండ్రులు అభ్యంతరం చెప్పలేదు పిల్లల బాగు కోసమే అనుకున్నారు. కానీ ఇప్పుడైతే కొడితే తప్పు, చదవాలని అడిగినా తప్పే" అని విచారం వ్యక్తం చేశారు పిల్లల చెడుపై 60% ప్రభావం స్నేహితులు, మిగతా 40% తల్లిదండ్రులే బాధ్యులు!పిల్లలు కష్టాల విలువ, పనుల బాధ్యత, గౌరవం, త్యాగం తెలియకుండా పెరుగుతున్నారని, ఈ పరిస్థితిని తల్లిదండ్రులు గమనించాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లల మీద శ్రద్ధ పెట్టకపోతే, సమాజం చీకట్లోకి వెళ్తుందని ఆయన హెచ్చరించారు. "పిల్లల్లో మార్పు కేవలం ఉపాధ్యాయుల ద్వారానే సాధ్యపడుతుంది. వారిని తప్పుపడకుండా, వారిని గౌరవించాలి" అని సూచించారు. ఇలాంటి లోతైన అంశాలపై సమాజం చైతన్యంతో స్పందించి, తమ పిల్లల భవిష్యత్తు కోసం అవసరమైన మార్పులు తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు."క్రమశిక్షణ మాటలతో కాదు, ఆచరణతో నేర్పాలి"పిల్లల భవిష్యత్తు తల్లిదండ్రుల శ్రద్ధపై ఆధారపడి ఉంది"టీచర్లను నిందించడం కాదు – సహకరించాలి" అని అన్నారు.

## ఒంటిమిట్ట కోదండరామాలయానికి మహిళా భక్తుల పోటెత్తు

### శ్రీ శక్తి పథకంతో ఉచిత బస్సు ప్రయాణం - శ్రద్ధతో తరలివచ్చిన మహిళలు

ప్రజాభూమి ఒంటిమిట్ట:



కడప జిల్లా, రెండవ భద్రాద్రిగా ప్రసిద్ధి చెందిన ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆలయానికి శనివారం నాడు వేలాది మహిళా భక్తులు తండోపతండాలుగా తరలివచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "శ్రీ శక్తి పథకం" ద్వారా మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడమే దీనికి ప్రధాన కారణమని భక్తులు తెలిపారు. శని, ఆదివారాలు సెలవు దినాలు కావడంతో వివిధ ప్రాంతాల నుండి మహిళలు పెద్ద ఎత్తున ఈ పుణ్యక్షేత్రాన్ని దర్శించుకునేందుకు చేరుకున్నారు. రైల్వేకోడూరు, రాజంపేట, తాడిపత్రి, ఎర్రగుంట్ల, కడప, బద్వేలు,తదితర ప్రాంతాల నుండి భక్తుల తాకిడి ఎక్కువగా కనిపించింది బస్టాండ్ వద్ద బస్సుల కోసం బారుల తిరుగుతూ ఉన్న మహిళా భక్తులు ఉచిత ప్రయాణం వల్ల తమకు కలిగిన సౌలభ్యం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడం పట్ల వారు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు శ్రీ శక్తి పథకాన్ని తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకొని మహిళల కోసం ప్రారంభించిన ఈ సంకల్పం పట్ల మహిళల హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి లకు మహిళలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు పవిత్రమైన ఈ తీర్థయాత్రలో భాగంగా మహిళలు ఆధ్యాత్మికంగా మనశ్శాంతిని పొందుతున్నామని పేర్కొన్నారు. ఒంటిమిట్ట పుణ్యక్షేత్రానికి ఇంతటి సంఖ్యలో మహిళా భక్తుల రాక రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్త్రీ శక్తి పథకం విజయాన్ని స్పష్టంగా సూచిస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## శ్రీ ఒంటిమిట్ట కోదండరామాలయంలో స్థాపన తిరుమంజనం

### - శనివారం ప్రత్యేక పూజలు



ప్రజాభూమి ఒంటిమిట్ట:

భద్రాచలం తరహాలో ఆంధ్ర భద్రాద్రిగా విరాజిల్లుతున్న శ్రీ కోదండ రామాలయం, ఒంటిమిట్టలో శనివారం పుణ్యకాలం సందర్భంగా స్థాపన తిరుమంజనం, అభిషేకాలు మరియు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించబడ్డాయి శనివారం వేకువ జామున ఆలయ అర్చకులు, తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) అధికారులు సమక్షంలో శాస్త్రోక్తంగా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. పట్టు వస్త్రాలు, అభిషేకానికి కావలసిన పవిత్ర ద్రవ్యాలు మేళతాళాలతో కూడిన ధ్వనుల నడుమ ఆలయం లోనికి తీసుకురావడం విశేష ఆకర్షణగా నిలిచింది. అనంతరం కోదండరామ స్వామి వారికి అర్చకులు సంప్రదాయబద్ధంగా అభిషేకాలు నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారి మహిమలు, ఆలయ వైభవం మరింత ప్రభావవంతంగా అనుభవపడతాయన్న భక్తుల మాటలు ఆలయం ఆధ్యాత్మికతను ప్రతిబింబించాయి. అభిషేకానంతరం భక్తులకు దర్శనార్థం అనుమతించడమై, ఆధ్యాత్మిక ఉత్సాహం ఉరకలెత్తింది ప్రతి శనివారం కోదండ రామస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆలయ సంప్రదాయంగా కొనసాగుతోంది. ఈ తరహా శ్రద్ధా భక్తులతో కూడిన కార్యక్రమాలు ఆలయ విశిష్టతను మరింతగా మెరిపిస్తున్నాయి.

## నేడు పోలేరమ్మ త్రిశూల ప్రతిష్టా కార్యక్రమం

### హిందూజేఏసీ నాయకులతో మాట్లాడిన సీఐ



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలో పార్నపల్లి రోడ్డు సమీపంలో వెలసిన అంకాలమ్మ తల్లి దేవస్థానం నుండి ఆదివారం ఉదయం బోనాలతో బంగారు అంగళ్ళ మీదుగా పెద్ద ప్రదర్శన గా వెళ్లి పోలేరమ్మ వద్ద అనాది కాలము నుండి ఎక్కడైతే త్రిశూలం ఉండి ఉన్నదో అక్కడనే త్రిశూలం ప్రతిష్టాపన చేసే కార్య క్రమాన్ని హిందూ జేఏసీ నాయకులు నిర్వహిస్తా రు. ఈ త్రిశూల ప్రతిష్టా కార్యక్రమానికి భారీ బందో బస్తును ఏర్పాటు చేసేందుకు డి.ఎస్.పి మురళి నాయక్ ఆదేశాల మేరకు సీఐ సీతారామి రెడ్డి శనివారం హిందూ జేఏసీ నాయకులు శశిభూషణ్ రెడ్డి, సిహెచ్ శ్రీను, శ్రీనివాస్ రెడ్డి, శివారెడ్డి, కొండలరావు, అనిల్ లతో అంకాలమ్మ దేవస్థానం వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బోనాలు వెళ్తాయని వారిని అడిగి తెలుసుకున్నారు.త్రిశూల ప్రతిష్ట కార్యక్రమానికి వందలాదిమంది భక్తులు రానున్న సందర్భంగా గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వారికి తెలిపారు. మీరు కూడా పోలీసులకు సహకరించాలని హిందూ జేఏసీనాయకులకు ఆయన తెలిపారు.


## అదుపుతప్పి కాలువలో పడ్డ స్కార్పియో వాహనం

### ఆరు మందికి గాయాలు

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల మండలం రాయలపురం బ్రిడ్జి సమీపంలో ఉన్న కాలువలో స్కార్పియో వాహనం అదుపుతప్పి కాలువలో పడింది. ఈ ప్రమాదంలో 6 మందికి గాయాలయ్యాయి. కదిరి మండలం పట్నం పంచాయతీ, ఏటిగడ్డ తాండ గ్రామానికి చెందిన 13 మంది జమ్మలమడుగు సమీపంలో ఉన్న తాండ కి పెళ్లి చూపులకు స్కార్పియో లో వెళ్లి వస్తుండగా రాయలాపురం దగ్గర రచ్చుమర్రి పల్లి కాలువ వద్ద కి రాగానే ఎదురుగా ద్విచక్ర వాహనం తప్పించ బోయి కాలువలో పడిపోయింది. ఈ ప్రమాదంలో కిరణ్,శ్రీనివాస్ నాయక్,నారాయణ స్వామి,చంద్ర నాయక్,రమేష్ నాయక్, మహేంద్ర బాబు వ్యక్తులకు గాయాలయ్యాయి. ఈ సంఘటన ని గుర్తించిన స్థానికులు క్షతగాత్రులను వెంటనే 108 వాహనంలో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



# ప్రపంచ స్థాయిలో ముందు నిలవాలి - డా.ఎన్ యువరాజ్

- పరిశ్రమలు - ప్రభుత్వం రెండూ కలిసి ముందుకు వెళ్ళాలి
- పారిశ్రామిక అభివృద్ధి అగ్రస్థానంలో ఉంది
- ఈస్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో ప్రపంచ స్థాయిలో ముందుండాలి
- నెల్లూరు-తిరుపతి-చెన్నై పారిశ్రామిక అభివృద్ధిగా చెందుతుంది
- పెట్టుబడిదారుల సమస్యలను పరిష్కరించడమే ప్రభుత్వలక్ష్యం : జిల్లా కలెక్టర్






ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్: పరిశ్రమలు, ప్రభుత్వం రెండూ కలిసి ముందుకు వెళితేనే ప్రపంచ స్థాయిలో ఈస్ అఫ్ డూయింగ్ బిజినెస్ లో ముందు వరుసలో ఉంటామని పరిశ్రమల శాఖ ప్రధాన కార్యదర్శి డా.ఎన్ యువరాజ్ తెలిపారు. శనివారం ఉదయం తిరుపతి లోని కెన్సెస్ హెూటల్ నందు ఏర్పాటు చేసిన సులభతర వాణిజ్య అవగాహన ప్రాంతీయ సదస్సు లో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ డా.ఎస్. డా.ఎస్. వెంకటేశ్వర్ హాజరవగా, పరిశ్రమల శాఖ ప్రధాన కార్యదర్శి డా.ఎన్ యువరాజ్ విర్చువల్ గా హాజరై పరిశ్రమ యజమానులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిశ్రమల శాఖ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ గ్లోబల్ స్థాయిలో భారత్ అనేది విస్తృతమైన అవకాశాలున్న దేశం అని ఆ అవకాశాలను వాడుకోవాలంటే ప్రస్తుత వ్యవస్థలో సరళీకరణ, ఆన్లైన్ సౌకర్యాలు, నమ్మకం ఆధారిత విధానం ఉండాలన్నారు. అప్పుడు మాత్రమే దేశం డబుల్ డిజిట్ గ్రోత్ సాధిస్తుందన్నారు. ఈస్ అఫ్ డూయింగ్ బిజినెస్ అనే కాన్సెప్ట్ 1990 ల నుంచే మొదలైందని, 1991-92లో ఆర్థిక సంస్కరణలు వచ్చాయని, అప్పటి నుంచి ఇది మరింత ప్రాధాన్యం సంతరించుకుందని అన్నారు. ఏ పెట్టుబడైనా (ఎఫ్ డి ఐ గానీ, డొమెస్టిక్ గానీ) సులభంగా జరిగేలా చేస్తేనే ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రభుత్వం పరిశ్రమలకు మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉందని అన్నారు. మీ ఆలోచనలు, ప్రతిపాదనలు, రంగాలవారీగా అవసరాలను స్పష్టంగా తెలియజేయాలన్నారు. చిన్న స్థాయి వ్యాపారాలు ఏ అనుమతి లేకుండానే వెంటనే ప్రారంభించేలా లిస్ట్ తయారు చేయాలని, ఉదాహరణకు, ట్రేడ్ లైసెన్స్ అవసరం లేని వ్యాపారాలు ఉంటే వాటిని గుర్తించాలన్నారు. పరిశ్రమల సంఘాలు ప్రభుత్వానికి స్పష్టమైన సూచనలు ఇవ్వాలన్నారు. 2025 నాటికి భారత్ మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా వచ్చే 10-15 ఏళ్లలో ప్రపంచంలో టాప్ 2 లోకి రావడానికి అవకాశముందన్నారు. సూక్ష్మ మరియు చిన్న పరిశ్రమలు క్వాలిటీ మైలురాళ్లకు చేరుకోవాలంటే ప్రభుత్వ సహాయం అవసరం ఉంటుందన్నారు. జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రాధాన్యతలలో పారిశ్రామిక అభివృద్ధి అగ్రస్థానంలో ఉందని, పెట్టుబడిదారుల సమస్యలను వేగంగా పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. పరిశ్రమలకు సంబంధించిన ప్రతినిధుల సమస్యలు, అభ్యర్థనలు అన్నీ సేకరించి ఆన్లైన్లో ఉంచి, సమయపాలనతో పరిష్కారం అందిస్తామని హామీ ఇచ్చారు. గాజులమండ్యం ఐటీ పార్క్కు సంబంధించిన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు, ఏపీడీసీ ప్రతినిధులు హాజరై స్థానిక సమస్యలు ముఖ్యంగా రహదారి, వీధి దీపాలు వంటి అంశాలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. తిరుపతి జిల్లా స్థూల జిల్లా ఉత్పత్తిలో 45% పరిశ్రమల వల్లనే వస్తోందని, ప్రతీ వారం రెండు మూడు రోజులు పారిశ్రామిక రంగానికి కేటాయిస్తున్నానని అన్నారు. తిరుపతి జిల్లా పెట్టుబడుల కేంద్రంగా అభివృద్ధి చెందుతున్నదని, శ్రీ సిటీ, నాయుడుపేట, కృష్ణపట్నం, స్మార్ట్ సిటీ, రౌతుమాల ఇండస్ట్రియల్ పార్క్ వంటి విభిన్న పారిశ్రామిక నమూనాలు ఇప్పటికే విజయవంతం అవుతున్నాయన్నారు. తిరుపతి-నాయుడుపేట జాతీయ రహదారి, గూడూరు-రేణిగుంట రైల్వే ట్రిప్లింగ్, కృష్ణపట్నం, పోర్టులు, తిరుపతి ఎయిర్పోర్ట్ లభ్యతతో ఈ ప్రాంతం తూర్పు తీరంలో పెట్టుబడులకు అత్యంత అనుకూలంగా ఉందన్నారు. రాబోయే 10-15 ఏళ్లలో ఈ త్రిభుజ ప్రాంతం (నెల్లూరు-తిరుపతి-చెన్నై) దేశంలోనే అగ్రశ్రేణి పారిశ్రామిక వృద్ధి ప్రాంతంగా అవతరించనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఐ ఐ సి జెడ్ ఎమ్ విజయ్ భరత్ రెడ్డి, పరిశ్రమల శాఖ డి డి మురళి, సంబంధిత లైన్ అధికారులు, పారిశ్రామిక వేత్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కోటలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం నిర్మించాలి



ప్రజాభూమి ప్రతినిధి - కోట

తిరుపతి జిల్లా కోట, వాకాడు, చిట్టమూరు, చిల్లకూరు మండలాలకి ముఖ్య కేంద్రమైన కోటలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనం నిర్మించాలని శాసన సభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ ని కలవడం జరిగింది. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరలో భవన ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బహుజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు మీజూరు మాధవ్, గౌరవ అధ్యక్షులు దాసరి సుందరం, పాలమల్లి.పనబాక హేమంత్, హెడ్ మాస్టర్ పీటర్, ఉపాధ్యాయులు మీదురు.శ్రీనివాసులు, కైలాసం శంకరయ్య పామల.రాజగోపాల్, ప్రతాప్, నవీన్, స్టాలిన్, లాయర్ అశోక్ కాంబ్లె, కుదురు.కోటి, సూర్య, సందీప్, మస్తాన్, దట్టం సురేష్, ఉదయ్, తేజ, కళ్యాణ్ రాజు, వంశీ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు...

## నేడు గూడలి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం




ప్రజాభూమి ప్రతినిధి - కోట

తిరుపతి జిల్లా కోట మండలం గూడలి గ్రామంలోని కోట, నాయుడుపేట రోడ్డు మార్గం ప్రక్కనే ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో నేడు కోట పట్టణంలోని జనతా క్లినిక్ సౌజన్యంతో ఉదయం 9.30 గం.నుండి 12.30 వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడుతుందని నిర్వాహకులు పల్లోలు రాజనాల, ఆములూరు.నాగార్జున, తెలిపారు. జనతా క్లినిక్ 3వ వార్షికోత్సవం సందర్భంగా ఈ ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేసినట్టు వారు చెప్పారు. ఆదివారం ఉదయం 9.30 గం. నుండి 12.30 వరకు ఉచిత వైద్య శిబిరం జరుగుతుందన్నారు. డాక్టర్ ఉమేర, డాక్టర్ జగదీష్, జనతా క్లినిక్, కోట, డాక్టర్ విక్రమ్ రెడ్డి అపోలో నెల్లూరు హాస్పిటల్, హాజరై స్త్రీ సంబంధిత వ్యాధులు, రక్త హీనత, కీళ్ళనొప్పులు, మోకాలి నొప్పి, నడుము నొప్పి, బిపి, షుగర్, గ్యాస్ ట్రబుల్, కీళ్లు, ఎముకలు, నరముల సంబంధిత వ్యాధి, మొదలగు అన్ని వ్యాధులకు పరీక్షించబడును. షుగర్, బీపీ, ఈసీజీ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వబడును. పూర్తి వివరాలకు 9642414572, 9642414592 నెంబర్లను సంప్రదించాలని సూచించారు. ఈ అవకాశాన్ని చుట్టు పక్క గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు...

## నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిటీలు రద్దు

### నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ నాగేశ్వరరావు



ప్రజాభూమి ప్రతినిధి - కోట

నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ లోని అన్ని కమిటీలు రద్దు చేయడం జరిగిందని నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ ఫౌండర్ అండ్ చైర్మన్ ఎంవి.ఎల్ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ లో విదేశీ, జాతీయ, రాష్ట్ర, మండల, గ్రామ స్థాయి కమిటీలు ఎంవోయూ కూడా రద్దు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ రద్దు వెంటనే అమలుకు వస్తుందన్నారు. సంస్థలో పలు కార్యక్రమాలు అవగాహన సదస్సులు నిర్వహించకపోవడంతో దేశ వ్యాప్తంగా ఈ కమిటీలను రద్దు చేయడం జరిగింది అన్నారు. ఈ కమిటీలు భవిష్యత్తులో సొసైటీకి సేవలు చేసే విధంగా తదుపరి కమిటీ నియామక కార్యాచరణ జరుగుతుందన్నారు...

## నిరుపేద కుటుంబానికి చేయూత అందించిన కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ





ప్రజాభూమి ప్రతినిధి - గూడూరు ఆర్సి ఇంచార్జి

తిరుపతి జిల్లా గూడూరు రెండవ పట్టణం వీరారెడ్డి పల్లి నందు నివసిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన జయంపు. రాజేశ్వరి, జయంపు. వజ్రమ్మ, తల్లి, కూతురుకు పెద్ద దిక్కు లేని నిరుపేద కుటుంబా నికి 25 కేజీల బియ్యం ఒక నెల సరిపడు నిత్య అవసర సరుకులు మరి యు పూరిల్లు ఇంటికి వర్షం నీరు ఇంట్లో కుర వకుండా ప్లాస్టిక్ పట్టను అందజేసిన కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ స్వచ్ఛంద సేవా సంస్థ. సంస్థ అధ్యక్షుడు మాట్లాడుతూ..జయంపు.రాజేశ్వరి, జయంపు.వజ్రమ్మ, తల్లి,కూతురు కొంత కాలంగా వయసు మీద పడటంతో వృత్తి పని చేసుకోలేని నిస్సహాయ పరిస్థితుల్లో ఉన్నారు. తన కూతురు అనారోగ్యంతో మంచానికి పరిమితమై ప్రస్తుతం పూటగడవని పరిస్థితిలో ఉన్నారు. అని విషయం తెలుసుకున్న మా సంస్థ కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ సభ్యుల సహకారంతో ఈ నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవడం జరిగిందని అన్నారు. నిరుపేదలను ఆదుకునేందుకు మా సంస్థ ఎప్పుడూ ముందుం టుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కృప సేవా చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కటకం శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు అత్తి.మంజూరి, గోపాల్, జాయింట్ సెక్రెటరీ పేయ్యల రమణయ్య, సలహాదారి చవల సురేంద్రబాబు, కన్వీనర్ పర్వతాల రమేష్, సభ్యులు కసుకుర్తి కోటేశ్వరరావు, కోడి.శివ, టీచర్ రాదయ్య బి.రత్న శేఖర్, తదితరులు పాల్గొన్నారు...

## శ్రీశ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు

తిరుపతి జిల్లా చిట్టమూరు మండలంలోని మల్లాం గ్రామంలో వెలసి ఉన్న సుప్రసిద్ధ శ్రీశ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని శనివారం సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త కిలివేటి సంజీవయ్య దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు.. మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యతో పాటు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయుడుపేట పట్టణ అధ్యక్షులు కలికి మాధవరెడ్డి, ఓజిలి మండల వైసీపీ అధ్యక్షులు హరినాద్ రెడ్డి లకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. స్వామి వారి చిత్రపటాన్ని మాజీ ఎమ్మెల్యే సంజీవయ్యకు అందజేశారు...

## తిరుచానూరులో ప్రతి శనివారం అన్నదానం - సర్పంచ్ నిత్య సేవా విహారం

ప్రజాభూమి ప్రతినిధి - తిరుచానూరు

తిరుచానూరు గ్రామం సేవా కార్యక్రమాలకు నిలువెత్తు ఉదాహరణగా నిలుస్తోంది. గత మూడు సంవత్సరాలుగా ప్రతి శనివారం ఇక్కడ జరుగుతున్న అన్నదానం కార్యక్రమం సమాజానికి ఒక గొప్ప సందేశం ఇస్తోంది. గ్రామ సర్పంచ్ స్వయంగా ముందడుగు వేసి ప్రతి వారం కనీసం 500 నుంచి 600 మంది వరకు భోజనం చేసుకునేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. భారతీయ సంస్కృతిలో అన్నదానం మహాదానం అని చెప్పినట్లు ఆకలి గొన్న వారి కడుపు నింపడం కంటే గొప్ప పుణ్యం లేదని నమ్మకం. ఆ ఆచారాన్ని ఆచరణలోకి దింపుతూ తిరుచానూరులో సర్పంచ్ చేపట్టిన ఈ సేవా యజ్ఞం మూడేళ్లుగా ఆగకుండా కొనసాగుతోంది.





**అందరికీ ఆహార సంతృప్తి**

ఈ కార్యక్రమంలో పేదవారైనా, కార్మికులైనా, భక్తులైనా, వలస కార్మికులైనా తేడా లేకుండా అందరికీ భోజనం అందుతుంది. వంటకాలలో రుచి, పరిశుభ్రత, గౌరవం - అన్నీ కచ్చితంగా పాటించబడుతున్నాయి. కేవలం కడుపు నింపడమే కాకుండా తిన్న వారందరికీ ఆనందం కలిగేలా ప్రత్యేక శ్రద్ధ చూపబడుతోంది.

**ప్రజల ప్రశంసలు**

గ్రామ ప్రజలు సర్పంచ్ సేవాస్ఫూర్తిని అభినందిస్తూ మూడు సంవత్సరాలుగా ఒక్క శనివారమూ మిస్ కాకుండా అన్నదానం చేయడం నిజంగా గొప్ప విషయం. సర్పంచ్ వల్ల మాకు కూడా సేవా పథంలో నడిచే స్ఫూర్తి వస్తోంది అని చెబుతున్నారు.

**భక్తుల కృతజ్ఞతలు**

తిరుచానూరు ఆలయానికి వచ్చే భక్తులు కూడా ఈ అన్నదానంలో పాల్గొని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. దినసరి కూలీలు కష్టపడి పని చేసే కార్మికులు ఈ సేవా కార్యక్రమం వల్ల ఆకలికి గురికాకుండా సంతోషంగా తినే అవకాశం పొందుతున్నారు.

**ఐక్యతకు ప్రతీక**

ఈ అన్నదానాన్ని కేవలం సర్పంచ్ మాత్రమే కాదు, గ్రామంలోని స్వచ్ఛంద సేవకులు కూడా తమవంతు సహకారం అందిస్తున్నారు. దీంతో గ్రామంలో ఐక్యత పెరిగి సమాజం కోసం మనమందరం కలిసి కట్టుగా ఉండాలి అన్న భావన మరింత బలపడుతోంది.

**స్ఫూర్తిదాయక ఆదర్శం**

సేవను కేవలం మాటలతో కాకుండా ఆచరణలో చూపిస్తున్న తిరుచానూరు సర్పంచ్ నిజమైన ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమం చూసి ఇతర గ్రామాల్లోనూ ఇలాంటి కార్యక్రమాలు మొదలవ్వాలని ప్రజలు కోరుకుంటున్నారు.

**ఒక పెద్ద దృశ్యం**

ప్రతి శనివారం వందలాది మంది క్రమంగా వచ్చి అన్నదానం స్వీకరించే దృశ్యం చూసిన వారికెవరికైనా కళ్లలో ఆనందం, హృదయంలో సంతృప్తి కలుగుతుంది. పిల్లలు, పెద్దలు, భక్తులు - అందరూ సంతోషంగా భోజనం చేసి వెళ్ళే సమయంలో వారి ముఖాల్లో కనిపించే వెలుగు, ఈ కార్యక్రమానికి అద్దం పడుతోంది.

**సమాజం కోసం ఒక మహా యజ్ఞం**

అన్నం పరబ్రహ్మ స్వరూపం అని నమ్ముతూ కడుపు నింపడం ద్వారా సమాజానికి సేవ చేస్తూ తిరుచానూరు సర్పంచ్ ప్రతీ వారం అన్నదానం రూపంలో ఒక మహా యజ్ఞాన్ని నిర్వహిస్తున్నారు. ఈ యజ్ఞం వల్ల మరింత ప్రతిష్టత పొందింది...

## ఎం.వి రావు ఫౌండేషన్ కు "ప్రజాసేవ రత్న" పురస్కారం

ప్రజాభూమి ప్రతినిధి - కోట

తిరుపతి జిల్లా కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన విద్యా ప్రదాత స్వర్గీయ ముప్పవరపు వెంకటేశ్వరరావు, శ్రీమతి ముప్పవరపు ఆదిలక్ష్మి పేరిట ఏర్పాటు చేసిన ఎంవి రావు ఫౌండేషన్ కు శనివారం పల్నాడు జిల్లా చిలకలూరిపేట పట్టణంలోని కెమిస్ట్ అండ్ రిజిస్ట మెడికల్ అసోసియేషన్ హాల్లో స్థానిక జయ జయ సాయి ట్రస్ట్ వారి సౌజన్యంతో ప్రజాసేవ రత్న పురస్కారం జరిగింది. జాతీయ స్థాయి గుర్తింపు పొందిన జయ జయ సాయి ట్రస్ట్ నిర్వాహకులు పూసపాటి. బాలాజీ నేతృత్వంలో రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన వివిధ రంగాలలో సేవా రంగంలోనూ ఉపాధ్యాయ వివిధ కళా కారులను గుర్తించి 2025 శ్రీ సాయి ప్రజాసేవ రత్న అవార్డులను ముఖ్య అతిధుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. కోట మండలం చెందోడు గ్రామంలో పదవీ విరమణ చేసిన అధ్యాపకునిగా శ్రీ విద్యా వికాస్ పాఠశాల యాజమాన్య సభ్యులుగా ఉన్న స్వర్గీయ ముప్పవరపు వెంకటేశ్వరరావు 2008లో మరణించిన అనంతరం వారి కుటుంబ సభ్యులు 2009లో ఎం.వి రావు ఫౌండేషన్ నిర్వహించి నెల్లూరు తిరుపతి జిల్లాల వ్యాప్తంగా 10,500 కార్యక్రమాలు 2022 వరకు నిర్వహించారు. ఫౌండేషన్ ఉపాధ్యక్షురాలు ముప్పవరపు.ఆదిలక్ష్మి వచ్చే ప్రభుత్వ పెన్షన్ ద్వారా నిస్వార్థంగా విద్య వైద్య రంగాలతో పాటు విద్యార్థులకు చేయూత ప్రతిభావంతులకు పురస్కారాలు నిర్వహించి పలువురు ప్రశంసలు మన్ననలు పురస్కారాలు అందుకున్నారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట పట్టణానికి చెందిన జయ జయ సాయి ట్రస్ట్ వారు ప్రజా సేవ రత్న అనే అవార్డును ప్రశంసా పత్రాన్ని శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఎం.వి రావు ఫౌండేషన్ చైర్మన్ లీలా మోహన్ కృష్ణ, సెక్రెటరీ విజయలక్ష్మిలను ఈ పురస్కారము అందజేసి సత్కరించారు. అనంతరం ఫౌండేషన్ నిర్వాహకులు రాజ్యలక్ష్మి, సుధారాణి, పద్మజ, సాంబశివరావు, నిర్వాహకులతో కలిసి లీలామోహన్ కృష్ణను విజయలక్ష్మిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జయ జయ సాయి ట్రస్ట్ చైర్మన్ పూసపాటి.బాలాజీ, శిరిడీకి చెందిన దత్త సాయి అన్నప్రసాదం చైర్మన్ మద్ది రమేష్ బాబు దంపతులు, చిలకలూరిపేట మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కరిముల్లా, చిలకలూరిపేట మున్సిపల్ చైర్మన్ రహంతుల్లా, డాక్టర్ సుష్మ, హైదరాబాదుకు చెందిన కరోనా సైంటిస్ట్ ఆచార్యతో పాటు సన్మాన గ్రహీతలు పాల్గొన్నారు...






## పార్లమెంట్ - శాసనసభ మహిళా సాధికారత సదస్సు ఏర్పాట్లు పరిశీలించిన పులివర్తి నాని





ప్రజా ప్రతినిధి - చంద్రగిరి

చంద్రగిరి రాయల వారి కోటలో నిర్వహించనున్న పార్లమెంట్ మరియు శాసనసభ మహిళా సాధికారిక సదస్సు ఏర్పాట్లను చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని శనివారం అధికారులతో కలిసి పరిశీలించారు. సదస్సుకు వచ్చే అతిథులకు ఎటువంటి ఆటంకం కలగకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. వాహనాలకు పార్కింగ్ తో పాటుగా కోట పరిసర ప్రాంతాలలో శానిటేషన్ ఇతర అంశాల పై జిల్లా టూరిజం అధికారులకు ఆయన పలు సూచనలు చేసారు. వచ్చే అతిథులకు కోట లైటింగ్ షోను ప్రదర్శించే సమయంలో అంతరాయం కలగకుండా చూడాలని అధికారులకు తెలిపారు. కోట సందర్శనకు వచ్చిన విద్యార్థులను ఎమ్మెల్యే ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమం పుణ్యమా అని కోట గ్రామం, ప్రధాన రహదారి నుండి రాజమహల్ వరకు ప్రాంతం పరిశుభ్రత చోటు చేసుకుంది. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం శాఖ అధికారులు, మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# కోట పట్టణంలోని కెనరా బ్యాంకు ఏటీఎం ఎనీ టైమ్ మూతే

- ఖాతాదారులకు చుక్కలు చూపిస్తున్న కోట పట్టణంలోని కెనరా బ్యాంకు
- ఆధునిక వసతులతో నవీకరించిన బ్యాంకును జూన్ 20న ప్రారంభించిన జీఎం
- లావాదేవీలు పెరగడంతో మనీ డిపాజిట్ మెషీన్ ఏర్పాటు చేయాలని జీఎంను కోరిన టీడీపీ నేత
- నెలలోపే మనీ డిపాజిట్ మెషీన్ ను ఏర్పాటు చేస్తామని సభా ముఖంగా హామీ ఇచ్చిన జీఎం
- జనరల్ మేనేజర్ మాటలు నీటి మూటలు గానే మిగిలిపోయిన వైనం
- క్యాష్ డిపాజిట్, విత్ డ్రా కౌంటర్ల వద్ద దర్శనమిస్తున్న చాంతాడంత క్యూలు
- కెనరా బ్యాంక్ సేవల్లో వైఫల్యం పై మండిపడుతున్న బ్యాంకు ఖాతాదారులు, వినియోగదారులు
- డిపాజిట్ మెషీన్ సంగతి దేవుడెరుగు. కనీసం ఏటిఎం ప్రారంభించండి :- వినియోగదారుల వేడుకోలు





ప్రజాభూమి ప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా కోట మండలం కోట పట్టణంలోని కెనరా బ్యాంకు ఏటిఎం ఎప్పుడూ మూత వేసి ఉండడంతో ఖాతాదారులు, వినియోగదారులకు చుక్కలు కనపడుతున్నాయి. దశాబ్దాల క్రితం కోటలో కెనరా బ్యాంకు,(సిండికేట్ బ్యాంకు) ఏర్పాటు చేసారు. కాలక్రమంలో ఖాతాదారులు, వినియోగదారుల సంఖ్య గణనీయంగా పెరగడంతో బ్యాంకుకు అనుసంధానంగా ఏటీఎంను ఏర్పాటు చేశారు. ఏటా రూ.150–170 కోట్ల టర్నోవర్ తో వ్యాపార కార్యకలాపాలు సాగిస్తోంది. ఈ క్రమంలో వినియోగదారులకు ఆధునిక పరిజ్ఞానంతో కూడిన సేవలు వేగంగా సులభంగా అందించాలనే లక్ష్యంతో అన్నీ వసతులతో బ్యాంకును నవీకరించారు. అత్యంత హంగు ఆర్భాటాలతో రూపుదిద్దుకున్న కోట బ్రాంచ్ ను జూన్ 20 తేదిన తిరుపతి రీజినల్ కార్యాలయం జనరల్ మేనేజర్ ఐ.పాండురంగ మిత్తంతాయ ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ..కోటలోని కెనరా బ్యాంకు భవిష్యత్తులో మరిన్ని మెరుగైన సౌకర్యాలు సదుపాయాలు సేవలు అందించడం ఖాయంగా పేర్కొన్నారు. ఖాతాదారులు, వినియోగదారులు తమ కోట బ్రాంచ్ శాఖ సేవలను తప్పక వినియోగించుకుని బ్యాంకు పురోభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కోట పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, ఎస్కేబీ గ్రూప్స్ అధినేత, టీడీపీ మైనారిటీ నేత జలీల్ అహ్మద్ మాట్లాడుతూ.. కెనరా బ్యాంకు వినియోగదారుల సంఖ్య బాగా పెరిగిందని బ్యాంకు లావాదేవీలకు ఇబ్బంది నెలకొందని తెలియజేసారు. డిపాజిట్ దారుల సౌకర్యార్థం మనీ డిపాజిట్ మిషన్ ఏర్పాటు చేయాలని జనరల్ మేజర్ ను సభా ముఖంగా విజ్ఞప్తి చేసారు. జలీల్ అహ్మద్ విజ్ఞప్తికి స్పందించిన జనరల్ మేనేజర్ నెలలోపే మనీ డిపాజిట్ మిషన్ ను ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో కార్యక్రమానికి హాజరైన ఖాతాదారులు, వినియోగదారులు హర్షధ్వానాలు వ్యక్తం చేసారు. జీఎం హామీ ఇచ్చి మూడు నెలలు కావొస్తుంది. మనీ డిపాజిట్ మెషిన్ సంగతి దేవుడెరుగు..బ్యాంకును ఆధునీకరించే క్రమంలో తొలగించిన ఏటీఎంను ఎనీ టైం మూత అన్న చందంగా ఇప్పటిదాకా తెరవలేదు. మూడు నెలలుగా జిఎం మాటలు నీటి మూటలుగానే మిగిలిపోయాయి. ఖాతాదారులు, వినియోగదారులు ఎదురు చూసి చూసి కళ్ళు కాయలు కాసాయి. మండలంలోని పొదుపు గ్రూపు సభ్యులు ఎక్కువ ఖాతాలు ఈ బ్యాంకు నందే ఉండడంతో బ్యాంకులో వినియోగదారుల రద్దీ బాగా పెరిగింది. క్యాష్ డిపాజిట్, విత్ డ్రా కౌంటర్ల వద్ద లావాదేవీల సమయంలో చాంతాడంత క్యూలు దర్శనమిస్తున్నాయి. బ్యాంకు కార్యకలాపాలు ఆలస్యంగా సాగుతున్నాయి. బ్యాంకు అధికారులు, సిబ్బంది తీవ్ర అసహనానికి గురవుతున్నారు. కెనరా బ్యాంకు సేవల్లో వైఫల్యం పై ఖాతాదారులు, వినియోగదారుల మండిపడుతున్నారు. డిపాజిట్ మిషన్ సంగతి తర్వాత కనీసం ఏటీఎం సేవలనైనా పునరుద్ధరించండి మహాప్రభో అని వేడుకుంటున్నారు...

# డ్రైవర్లతో రవాణా శాఖ అధికారుల సమావేశం

- క్రమశిక్షణతో విధేయత, సురక్షితమైన డ్రైవింగ్ చేయాలి
- రోడ్డు భద్రతా నియమాలు, ప్రమాణాలను విధిగా పాటించాలి



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ మార్గదర్శకంలో ఏర్పాటు చేయబడిన వాహన డ్రైవర్లతో రవాణా శాఖ అధికారులు కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో శనివారం సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాంతీయ రవాణా శాఖాధికారి శ్రీ కొర్రపాటి మురళీమోహన్ మాట్లాడుతూ డ్రైవర్లకు క్రమశిక్షణతో విధేయత, అంకిత భావంతో సురక్షితమైన డ్రైవింగ్ చేయాలని, మహిళా ప్రతినిధుల ప్రతిష్టకు భంగం కలగకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 14, 15వ తేదీలలో తిరుపతిలో జరగనున్న జాతీయ మహిళా సాధికారత సదస్సు కోసం భారతదేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి ఆహ్వానితులైన మహిళా ప్రతినిధులు, వివిధ రంగాల గౌరవ ప్రతినిధుల సౌకర్యార్థం ప్రభుత్వం 220 వాహనాలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిందన్నారు. సదస్సుకు విచ్చేసిన ప్రతినిధులతో మర్యాదపూర్వకంగా మెలగాలని మంచి వేష ధారణతో మెలగాలని సూచించామన్నారు. రోడ్డు భద్రతా నియమాలు, ప్రమాణాలను విధిగా పాటించడం ద్వారా ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ చర్యల ద్వారా ప్రభుత్వ ప్రతిష్ట నిలబడి సదస్సు విజయవంతం కావాలని డ్రైవర్లకు స్పష్టమైన మార్గదర్శకత్వం అందించామన్నారు. మోటార్ వాహనాల తనిఖీ అధికారి శ్రీమతి అతికా నాజ్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమంలో మహిళా సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి, ప్రత్యక్ష సేవలందించడంలో ఒక మహిళగా గర్వంతో పాల్గొంటున్నామని హర్షం వ్యక్తం చేశారు.

# మార్షస్ ప్రధానమంత్రి నవీన్‌చంద్ర రాంగులాం పర్యటన

**- రేణిగుంట విమానాశ్రయం లో ముందస్తు భద్రత ఏర్పాట్లు**



ప్రజాభూమి ప్రతినిధి – రేణిగుంట:

మార్షస్ ప్రధానమంత్రి నవీన్‌చంద్ర రాంగుళ%శీ% సెప్టెంబర్ 15 వ తేదీన తిరుపతిలోని రామాపురంలోని బ్రహ్మరిషి ఆశ్రమాన్ని సందర్శించి అనంతరం తిరుమల శ్రీవారి దర్శనం చేసుకోనున్న నేపథ్యంలో మారిషస్ ప్రధానమంత్రి పర్యటన ప్రదేశాలలో చిన్నపాటి లోపాలకు కూడా తావివ్వరాదని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం ఏ ఎస్ ఎల్ లో ( ముందస్తు భద్రత లైజన్ ) భాగంగా రేణిగుంట విమానాశ్రయంలో జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, అడిషనల్ ఎస్పీ వెంకట్రావు, సంబంధిత అధికారులతో మారిషస్ ప్రధాని పర్యటన భద్రత ఏర్పాట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. మార్షస్ ప్రధాని సెప్టెంబర్ 15న ఉదయం రేణిగుంట విమానాశ్రయం చేరుకుని అక్కడి నుండి రోడ్డు మార్గాన తిరుపతిలోని రామాపురంలో ఉన్నటువంటి బ్రహ్మరిషి ఆశ్రమాన్ని సందర్శించి, అనంతరం రోడ్డు మార్గాన బయలుదేరి తిరుమల చేరుకుని శ్రీవారిని దర్శించుకుంటారని అనంతరం తిరిగి రేణిగుంట విమానాశ్రయం చేరుకొని తిరుగుప్రయాణం కానున్నారని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ వారు అంబులెన్స్, స్పెషలిస్ట్ డాక్టర్లు ఏర్పాటు, సేఫ్ రూమ్ ఏర్పాటు అమర ఆసుపత్రి, నారాయణాద్రి ఆస్పత్రి హాస్పిటల్ వైద్య సిబ్బంది వారికి కేటాయించిన ప్రదేశాలలో విధులు నిర్వహించాలని తెలిపారు. అంబులెన్స్, ఫైర్ సేఫ్టీ తదితరాల ఏర్పాటు పై విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, తిరుపతి ఆర్డీవో రామ్మోహన్, బ్రహ్మ రిషి ఆశ్రమం అధికారులు, సంబంధిత జిల్లా అధికారులు, ఎయిర్పోర్ట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ బ్రహ్మర్షి ఆశ్రమానికి మారిషస్ ప్రధాన మంత్రి రాక

**-ఆశ్రమాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్**



ప్రజా భూమి ప్రతినిధి – రామచంద్రపురం

మారిషస్ ప్రధానమంత్రి నవీన్‌చంద్ర రాంగులమ్ సెప్టెంబర్ 15వ తేదీన తిరుపతి జిల్లా రామచంద్రపురం మండలం సి.రామాపురం గ్రామంలోని శ్రీ బ్రహ్మర్షి ఆశ్రమాన్ని సందర్శించి అనంతరం తిరుమల శ్రీవారి దర్శనం చేసుకోనున్న నేపథ్యంలో మారిషస్ ప్రధానమంత్రి పర్యటన ప్రదేశాలలో చిన్నపాటి లోపాలకు కూడా తావివ్వరాదని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం ఏఎస్ఎల్ లో ముందస్తు భద్రత లైజన్ జిల్లా కలెక్టర్ ఎస్. వెంకటేశ్వర్, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, అడిషనల్ ఎస్పీ వెంకట్రావు, సంబంధిత అధికారులతో మారిషస్ ప్రధాని పర్యటన భద్రత ఏర్పాట్ల పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మారిషస్ ప్రధాని సెప్టెంబర్ 15న ఉదయం రేణిగుంట విమానాశ్రయం చేరుకుని అక్కడి నుండి రోడ్డు మార్గాన తిరుపతి జిల్లా రామచంద్రపురం మండలం సి.రామాపురం గ్రామంలో ఉన్నటువంటి శ్రీ బ్రహ్మర్షి ఆశ్రమాన్ని సందర్శించి, అనంతరం రోడ్డు మార్గాన బయలుదేరి తిరుమల చేరుకుని శ్రీవారిని దర్శించుకుంటారని అనంతరం తిరిగి రేణిగుంట విమానాశ్రయం చేరుకొని తిరుగు ప్రయాణం కానున్నారని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ వారు అంబులెన్స్, స్పెషలిస్ట్ డాక్టర్లు ఏర్పాటు, సేఫ్ రూమ్ ఏర్పాటు అమర ఆసుపత్రి, నారాయణాద్రి ఆస్పత్రి హాస్పిటల్ వైద్య సిబ్బంది వారికి కేటాయించిన ప్రదేశాలలో విధులు నిర్వహించాలని తెలిపారు. అంబులెన్స్, ఫైర్ సేఫ్టీ తదితరాల ఏర్పాటు పై విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, తిరుపతి ఆర్డీవో రామ్మోహన్, బ్రహ్మ రిషి ఆశ్రమం అధికారులు, సంబంధిత జిల్లా అధికారులు, ఎయిర్పోర్ట్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు...

# 30 గిరిజన కుటుంబాలకు కొత్తగా ఉపాధి హామీ కార్డులు అందజేత



ప్రజాభూమి ప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా కోట మండలం నెల్లూరుపల్లి గ్రామంలో 30 గిరిజన కుటుంబాలకు క్రొత్తగా ఉపాధి హామీ కార్డులను అందజేసిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నెల్లూరు మోహన్ రెడ్డి. అవగాహన లోపంతో ఏళ్ల తరబడి ఉపాధి హామీ పనులకు దూరంగా ఉంటున్న నెల్లూరుపల్లి గ్రామంలోని గిరిజనుల పై ప్రత్యేక శ్రద్ధ వహించి ఉపాధి హామీ పనుల్లో వారి యొక్క పేర్లు నమోదు చేయించి కొత్తగా విడుదలైన జాబ్ కార్డులను గ్రామ పార్టీ కార్యాలయంలో ఆయా కుటుంబాల లబ్ధిదారులకు అందజేశారు. జాతీయ ఉపాధి హామీ పథకం కింద వారికి గిరిజనులకు పనులు కల్పించి ఉపాధి చూపించాల్సిందిగా స్థానిక ఫీల్డ్ అసిస్టెంట్ ను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నారాయణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు ముంగర.మురళి రెడ్డి, బూత్ కన్వీనర్ గుండాల.సుబ్రమణ్యం, రెడ్డి, భూత్ కన్వీనర్ సురేంద్ర, రమేష్ రెడ్డి, వంశీ రెడ్డి, సుధీర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు...



# సీఐటీయూ ప్రాంతీయ కమిటీ ఎన్నిక



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి సీఐటీయూ కార్యాలయంలో సీఐటీయూ శ్రీకాళహస్తి ప్రాంతీయ కమిటీని శనివారం ఎన్నుకున్నారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో శ్రీకాళాహస్తి, తొట్టంబేడు మండలాల సీఐటీయూ సంయుక్త మహా సభలు జరిగాయి. ఈ సభల సందర్భంగా ప్రాంతీయ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కొప్పల.గురునాధం, ప్రధాన కార్యదర్శిగా పెనగడం.గురవయ్య, కోశాధికారిగా రేవతితో పాటు మరో 15 మంది సభ్యులుగా ఎన్నికయ్యారు. శ్రీకాళహస్తి ప్రాంతంలోని కార్మిక, కర్షకుల సమస్యల పై నూతన కమిటీ అలుపెరగని పోరాటం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జీ.బాలసుబ్రమణ్యం, ఉపాధ్యక్షులు అంగేరి.పుల్లయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుమార్, తదితరులు పాల్గొన్నారు...


# కలర్ షైన్ ఫ్యాక్టరీలో భారీ అగ్నిప్రమాదం



ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు ఆర్సి ఇంచార్జి

తిరుపతి జిల్లా గూడూరు రూరల్ మండలం మంగళపూరు పంచాయితిలో ఉన్న కలర్ షైన్ ఫ్యాక్టరీలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఆదిత్య అనే వ్యక్తి మృతి, 5 మందికి తీవ్ర గాయాలు. గాయపడిన వ్యక్తులను నెల్లూరు ప్రవేటు హాస్పిటల్ కి తరలించారు. కేసు నమోదు చేసి పోలీసులు విచారణ చేపడుతున్నారు. మీడియా వారిని లోనికి అనుమతించని యాజమాన్యం. రూరల్ సీఐ కిషోర్ బాబు చొరవతో లోనికి అనుమతించిన వీడియోస్, ఫొటోస్ తీయనివ్వని సిబ్బంది...

# శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయ పాలక మండలి నియామకానికి ప్రభుత్వ ఆమోదం



ప్రజాభూమి ప్రతినిధి – చంద్రగిరి

చంద్రగిరి గ్రామ దేవత శ్రీ మూలస్థాన ఎల్లమ్మ తల్లి ఆలయానికి కొత్తగా పాలక మండలి ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు ఎండోమెంట్స్ శాఖ అధికారులు తాజాగా జీవో విడుదల చేశారు. ధార్మిక పరిషత్, ఎండోమెంట్స్ విభాగం సభ్య కార్యదర్శి ప్రొసీడింగ్స్ ఆధారంగా ఆలయ ట్రస్టు బోర్డు ఏర్పాటు చేయబోతున్నట్లు అధికారిక సమాచారం అందింది. ఆంధ్రప్రదేశ్ చారిటబుల్ మరియు హిందూ రిలిజియస్ ఇనిస్టిట్యూషన్స్ మరియు ఎండోమెంట్స్ చట్టం, 1987 సెక్షన్ 15(1)(ఐ5) కింద ఈ నియామకాలు జరిగాయి. త్వరలోనే నియమితులు తమ బాధ్యతలు స్వీకరించనున్నట్లు తెలుస్తోంది. కొత్తగా బాధ్యతలు చేపట్టబోయే పాలక మండలి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తారని భక్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు...

# అసంపూర్ణ వంతెన పై యువకులు బైక్ స్టంట్స్



ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్

తిరుపతి జిల్లా గుడూరు అధిశంకర కాలేజ్ రోడ్డులో నిర్మాణంలో ఉన్న వంతెన ఇంకా పూర్తికాకపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వంతెనకు రహదారి కలిపే రోడ్ పనులు పూర్తి కాలేదు. దీంతో వంతెన వాడకానికి అనుకూలం లేని పరిస్థితి ఏర్పడిందని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు ఈ అసంపూర్ణ వంతెన పై కొంత మంది యువకులు మోటార్ బైక్‌లతో స్టంట్స్ చేస్తూ ప్రాణాలతో చలగాటం ఆడుతున్నారు. దీని వల్ల ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉందని స్థానికులు భయపడుతున్నారు. వంతెన పూర్తి కాకపోవడంతో పొడవైన రహదారులు చుట్టు తిరిగి వెళ్లాల్సి వస్తోంది. వంతెన రహదారి కలిపే రోడ్డు పనులు పూర్తికానందున వర్షాకాలంలో రాకపోకలకు ప్రజలు యిబందులు ఎదుర్కొంటున్నారు. విద్యార్థులు, ఉద్యోగులు సమయానికి గమ్య స్థానానికి చేరుకోవడంలో ఇబ్బంది పడుతున్నారు. వంతెన పై స్టంట్స్ వల్ల ప్రమాదాలు జరగవచ్చని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి తక్షణమే ప్రజల రాకపోకలకు తాత్కాలికంగా సురక్షిత మార్గం ఏర్పాటు చేసి, వంతెన పై యువత స్టంట్స్ చేయకుండా పోలీసులు చర్యలు తీసుకోని, వంతెన పనులను తక్షణమే పూర్తి చేయాలి అని గూడూరు ప్రజలు కోరుతున్నారు...



# ఇంటికి చేరిన అదృశ్యమైన వ్యక్తి



ప్రజాభూమి ప్రతినిధి, నాగలాపురం

నాగలాపురం మండలం కాళం జేరి గ్రామానికి చెందిన దేవరా జులు(దేవా) 11వ తేదీ గురువారం నాగలాపురం వెళ్లి ఇంటికి తిరిగి రాలేదని అతని తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. దేవరాజులు తమిళనాడు రాష్ట్రం తిరువళ్లూరులోని జియో షోరూంలో పనిచేస్తున్నాడు. పనిచేసే కార్యాలయంలో జీతం తీసుకున్న అతను డబ్బుతో పాటు వెళ్లిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారని ఏఎస్ఐ షణ్ముగం వివరించారు. తప్పిపోయిన దేవరాజులు తో పాటు అతని తండ్రి, భార్య శుక్రవారం రాత్రి పోలీస్ స్టేషన్కు వచ్చి సమాచారం తెలియజేసి ఇంటికి వెళ్లారని ఏఎస్ఐ షణ్ముగం తెలిపారు. ఆయనతోపాటు కానిస్టేబుల్ సాయి ఉన్నారు.

# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 10

ఆదివారం 14, సెప్టెంబర్ 2025


## మంగళం పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతున్న యువత



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి నగరం

తిరుపతి నగరంలోని ఆనుకుని ఉన్న మంగళం గ్రామ పంచాయతీ ఎంతో ప్రాముఖ్యమైనది. ఈ పంచాయితీ నందు అన్ని వర్గాల, కులాలకు చెందిన ప్రజలు ఉన్నారు. దీనికి తోడు రోజు రోజుకు తిరుపతి అభివృద్ధి చెందుతున్న తరుణంలో మంగళం గ్రామ పంచాయతీకి ఎంతో ప్రాముఖ్యత ఉంది. సర్పంచ్ ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో యువత పోటా పోటీకి సిద్ధమవుతున్నారు. ఈ సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయడానికి జనసేన పార్టీ తరఫున బాబు యాదవ్, తెలుగుదేశం పార్టీ తరఫున తాతగిరి.మునికృష్ణ యాదవ్, వీరిద్దరూ సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధమవుతున్నారు. వీరిద్దరూ ఇప్పటికే ప్రజల్లోకి వెళ్ళుతూ కూటమి ప్రభుత్వాల అభివృద్ధి, సంక్షేమ పథకాలు వంటి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజలకు దగ్గరవుతున్నారు. మరో పక్క ప్రజల సమస్యల పై ఎప్పటికప్పుడు స్పందిస్తూ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరిస్తున్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా తమ సొంత నిధులతో వారి అవసరాలను తీరుస్తున్నట్లు వారు తెలిపారు. మంగళం గ్రామ పంచాయతీలో ఎమ్మెల్యే, పులివర్తి, నాని, ఆధ్వర్యంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని మునికృష్ణ యాదవ్, బాబు యాదవ్ లు తెలిపారు...

## పశువులు,పేడ దిబ్బలు తొలగించాలని నోటీసులు



ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలం గొల్లపాలెం గ్రామంలో సీసీ రోడ్లకు ఇరు వైపులా పశువులును కట్టడం, పేడ దిబ్బలు పోయడం వల్ల వాహన చోదకులకు గ్రామస్తులుకు ఇబంది కలిగిస్తున్నవారికి శనివారం వాకాడు పంచాయతీ అధికారులు నోటీసులు జారీ చేశారు. గొల్లపాలెం గ్రామంలో ప్రతి సీసీ రోడ్డుకి ఇరువైపులా ఉన్న గృహాలు వారు రోడ్డులోనే ఆవులు, బర్రెలు, మేకలు, గొర్రెలు వివిధ రకాలైన జంతువులకు సంబందించిన పెడను రోడ్డుకు ఇరువైపులా దిబ్బలుగా పోయడం వల్ల అటు ఇటు వెళ్లే వాహనదారులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సంబంధించిన పంచాయతీ అధికారులకు తెలియజేశారు, దీంతో పంచాయతీ అధికారి స్పందించి రోడ్ కి ఇరువైపులా పశువులను కట్టి వేయరాదని పంచాయతీ అధికారులు పలు మార్లు తెలియజేశారు, పశువుల యజమానులు పట్టించుకోకపోవడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పంచాయతీ అధికారి ప్రవళిక నోటీసులు అందజేసి రోడ్డుకి ఇరు వైపులా పశువులను కట్టి వేయరాదని రోడ్డులో పేడ దెబ్బలు ఉంచరాదని హెచ్చరించి వెళ్లారు. పశువుల యజమానులు 7రోజుల్లోపు స్పందించకపోతే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. నోటీసులు అందజేసిన పంచాయతీ సిబ్బంది భీమేశ్వరావు, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు...

## మనువాదం- దళితులు పై సదస్సులు జయప్రదం చేయండి - సిఐటియు- కెవిపిఎస్





ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

కుల వ్యవక్ష వ్యతిరేక పోరాట సంఘం, టిటిడి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 14వ తేదీ ఆదివారం సాయంత్రం 4 గంటలకు పెద్దకాపు లేవటలోని యుటిఎఫ్ ఉపాధ్యాయ భవన్ నందు మనువాదం- దళితులు పై సదస్సులు జరుగుతుందని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకటేష్ తెలిపారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా కేరళ ఎమ్మెల్యే కె శాంత కుమారి, వక్తగా కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంధ్ర మాల్యాద్రి పాల్గొన్నన్నారు. ఈ సందర్భంగా ఆర్. వెంకటేష్ ఒక ప్రకటన తెలుపుతూ ఈ సదస్సుకు జిల్లాలోని దళితులు, కార్మికులు, మహిళలు హాజరయ్యి జయప్రదం చేయాలని కోరారు. నేడు దేశంలో రాజ్యాంగ హక్కులు కాల రాయబడుతున్నాయన్నారు. మనువాద ఛాయలు అలుముకుంటున్నాయి, దళితులకు మహిళలకు హక్కులు తిరస్కరించబడుతున్నాయి, రక్షణ లేకుండా పోతున్నదన్నారు. ఈ పరిస్థితుల్లో సమాజంలోని ప్రతి వ్యక్తి రాజ్యాంగ రక్షణ కోసం కృషి చేయవలసి ఉందన్నారు. జిల్లాలో ప్రత్యేకంగా నెలకొన్న పరిస్థితుల్లో ఈ సదస్సు ప్రాధాన్యత ఉన్నదన్నారు. ఈ సదస్సు జయప్రదానికి ప్రతి ఒక్కరు కృషి చేయవలసిందిగా కోరుతున్నామన్నారు.

## గూడూరు జెండా ఉత్సవానికి ఏర్పాట్లు

### విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు

ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్

తిరుపతి జిల్లా గూడూరు పట్టణం నందు ప్రసిద్ధగాంచిన జెండా ఉత్సవానికి ముస్తాబవుతోంది. ఈ నెల 21న జరగనున్న ఉత్సవాల ఏర్పాట్లలో భాగంగా పట్టణంలోని ప్రధాన రహదారులలో విద్యుత్ తీగలకు అడ్డంగా పెరిగిన చెట్ల కొమ్మలను తొలగించే పనులను శనివారం ఉదయం విద్యుత్ శాఖ అధికారులు చేపట్టారు. ఈ పనుల కారణంగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో ముందు జాగ్రత్త చర్యగా విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేశారు. దక్షిణ భారతదేశంలో మైసూరు తర్వాత అత్యంత వైభవంగా జరిగే ఉత్సవంగా గూడూరు జెండా ఉత్సవానికి పేరుంది. ఉత్సవాల సమయంలో ఎలాంటి విద్యుత్ అంతరాయాలు, ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. చెట్ల కొమ్మలను తొలగించడం వల్ల ఉత్సవ ఊరేగింపు ఎలాంటి ఆటంకాలు లేకుండా సాఫీగా సాగుతుందని జెండా ఉత్సవ నిర్వాహకులు హర్షం వ్యక్తం చేశారు. పట్టణాన్ని ఉత్సవ శోభ కోసం సిద్ధం చేస్తున్న పనులను ప్రజలు స్వాగతించారు...



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రాత్రిపూట డాక్టర్ల సేవల కోసం ప్రజలు ఆవేదన

- మారుమూల గ్రామాల్లో రాత్రుల్లో డాక్టర్‌లు లేని పరిస్థితి
- రాత్రి సమయంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో డాక్టర్‌లు ఉండాలి అని మండల ప్రజలు డిమాండ్




ప్రజాభూమి ప్రతినిధి – యర్రావారిపాలెం

తిరుపతి జిల్లా యర్రావారిపాలెం మండలం అటవీ సరిహద్దులో ఉన్న గ్రామాల్లో ప్రజలకు రాత్రి సమయం లో సమయానికి వైద్య సేవలు అందడం సవాలుగా మారింది. రాత్రి సమయంలో ప్రాంతీయ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్ల లేనందున ప్రజల్లో ఆందోళన తీవ్రంగా పెరిగింది. పీలేరు పట్టణం హాస్పిటల్స్ కు 35 కిలో మీటర్లు వెళ్లాలి. తిరుపతి పట్టణం హాస్పిటల్స్ కు వెళ్లాలంటే 60 కిలో మీటర్లు దూరంలో ఉన్నప్పటికీ రాత్రి సమయాల్లో రవాణా సౌకర్యం పరిమితమైనది. యర్రావారిపాలెం మండలంలోని ఎల్లమంద, నెరబైలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మండల ప్రధాన ఆరోగ్య కేంద్రం ద్వారా పగటిపూట ఆరోగ్య సేవలు అందుతున్నప్పటికీ, రాత్రిపూట ఎటువంటి డాక్టర్స్ సేవలు అందుబాటులో లేక ప్రజలు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. వ్యవసాయం పై ఆధారపడిన స్థానిక ప్రజలు పొలాల్లో కాపుకాయటనికి వెళ్లే సమయంలో విష పురుగుల దాడికి గురవడం, ఆరోగ్య సమస్యలు ఎదుర్కొని ప్రాణాంతక పరిస్థితుల్లో చికిత్స పొందలేక మరణించే సంఘటనలు సామాన్య విషయంగా మారిపోతోన్నాయి. ప్రజల వినతి ప్రకారం, నెరబైలు, ఎల్లమంద ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కూడా రాత్రిపూట డాక్టర్స్ సేవలు అందుబాటులో ఉండాలని సమీప ప్రాంత ప్రజలు కోరుతున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పగటిపూట మాత్రమే ఉండటం ప్రజలకు తీరని నిరాశ కలిగిస్తోంది. ముఖ్యంగా మండల కేంద్రంలోని హాస్పిటల్స్ కూడా రాత్రి సమయం లో ఎవరో ఒకరు పేరుకు మాత్రమే తప్పా డాక్టర్లు అందుబాటులో ఉండరని ప్రజలు తీవ్రంగా అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ప్రజల ఆరోగ్య భద్రత కోసం భారీగా ఖర్చు చేస్తోంది. మారుమూల గ్రామాల్లో రాత్రిపూట ప్రాథమిక ఆరోగ్య సేవలు అందక ప్రజల ప్రాణాలు కోల్పోతున్న సందర్భాలు చోటు చేసుకుంటున్నాయి. అత్యవసర పరిస్థితుల్లో పీలేరు, తిరుపతి చేరే వరక మృత్యువాత పడుతున్న ఘటనలు తరచూ చవి చూస్తున్నారు. ప్రజలు ప్రజా ప్రతినిధులను ప్రభుత్వాన్ని తక్షణ చర్యలు తీసుకోవాలని రాత్రి పూట కూడా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్లు, నర్సులు విధుల్లో ఉండేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఉన్నతాధికారులు స్పందించి మారుమూల ప్రాంతాలకు కూడా న్యాయం జరిగేలా చూడాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారు...

## తెలుగుదేశం పార్టీలోకి చేరిన 50 కుటుంబాలు

### - కూరపాటి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలోకి చేరిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు





ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు ఆర్సీ ఇంచార్జి: సత్యవేడు నియోజకవర్గంలోని నారాయణవనం మండలం వెత్తలతడుకు గ్రామ పంచాయతీ నుండి వైసీపీ పార్టీకి చెందిన 50 కుటుంబాలు సత్యవేడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం పార్టీలో చేరారు. కూరపాటి శంకర్ రెడ్డి వీరిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కూరపాటి శంకర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలు స్వచ్ఛందంగా పార్టీలో చేరడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు సాగుతుందన్నారు. రానున్న కాలంలో వైసిపి పార్టీ లో ఎవరు ఉండరన్నారు. మంత్రి లోకేష్ దూకుడుకు ఎదురు ఎవరు నివలేరన్నారు. ముఖ్యమంత్రిగా అభివృద్ధి సంక్షేమం రెండిటికి ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్రాన్నిముందుకు తీసుకెళ్తున్నారన్నారు. ప్రజలు మెచ్చే పాలనా కూటమి ప్రభుత్వానికే సాధ్యమన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హేమలత మాట్లాడుతూ ప్రజలకు కూటమి ప్రభుత్వంపై నమ్మకం పెరిగిందని చంద్రబాబు నాయుడు సుపరిపాలనకు, సంక్షేమానికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమానికి చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆరోగ్యం కోసం ప్రత్యేక వైద్య శిబిరాలు


- ఆరోగ్య వంత మైన మహిళ- శక్తి వంత మైన కుటుంబం
- ప్రతి ఒక్క మహిళా సద్వినియోగ పరుచుకోవాలి
- తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్





ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు రెండు వారాల పాటు స్వస్థ్ నారి సశక్త్ అభియాన్( ఆరోగ్య వంత మైన మహిళ- శక్తి వంత మైన కుటుంబం) అను సమగ్ర ఆరోగ్య ప్రచార్, సేవా కార్యక్రమము నిర్వహించ వలసినదిగా ఆదేశాలు జారీ చేయడం జరిగినదని తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమం నిర్వహణ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, జిల్లా ఆసుపత్రుల కోఆర్డినేటర్, ప్రభుత్వ సర్వ జన ఆస్పత్రి సమన్వయంతో నిర్వహించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమీషనర్ గారు ఆదేశాలిచ్చారు. శనివారం డాక్టర్ బాలకృష్ణ నాయక్ ఒక ప్రత్యేక ప్రకటన తెలుపుతూ ఈ కార్యక్రమానికి సంబంధించి జిల్లాలోని అన్ని గ్రామీణ, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉప కేంద్రాలు, ఏరియా హాస్పిటల్స్, సామాజిక ఆరోగ్య కేంద్రాలలో ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు ప్రత్యేక వైద్య శిబిరాలు వైద్య నిపుణులు, పారా మెడికల్ సిబ్బంది ద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వైద్య శిబిరాల నిర్వహణ సంబంధిత ఆరోగ్య కేంద్ర/ ఆసుపత్రి వైద్యాధికారులు నేత్రత్వం లో నిర్వహించ బడుతుందన్నారు. అంతే కాకుండా జిల్లా మండల, గ్రామ స్థాయిలో వైద్య శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, పంచాయత్ రాజ్ శాఖ మునిసిపల్ శాఖ, డిఆర్ డిఏ మొదలగు శాఖల సమన్వయంతో ఈ బృహత్తర కార్యక్రమం నిర్వహించ బడుతుందన్నారు. ప్రత్యేక వైద్య శిబిరాలలో అందించే వైద్య సేవలు మహిళలలో గుండె జబ్బులు, మధుమేహం, నోటి కాన్సర్, గర్భాశయ కాన్సర్‌లను పరీక్షల ద్వారా తగిన వైద్య చికిత్సలను, రెఫరల్ సేవలను అందించడం జరుగుతుందన్నారు. మహిళలు, కిషోర బాలికలలో రక్త హీనత ను గుర్తించి తగిన చికిత్సలను చేయడం, బాలికలలో రక్తహీనత ను గుర్తించి తగిన చికిత్స చేయడం జరుగుతుందన్నారు. గర్భవతులను పరీక్షించి సరైన పోషకాహారం ఆవశ్యకతను తీసుకోవల్సిన జాగ్రత్తలను గురించి కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. కిశోర బాలికలలో హిమాగ్లోబిన్ పరీక్షలు చేయడం, రక్త హీనత కల వారికి చికిత్స చేయడం జరుగుతుంది. గర్భిణులకు ఎమ్ సి పి కార్డ్ లు అందజేయడం జరుగుతుందన్నారు. పిల్లలలో సికిల్ సెల్ అనీమియా గుర్తించి అవసరమైన వారికి చికిత్స చేయడం జరుగుతుందన్నారు. పిల్లలకు మరియు గర్భిణి స్త్రీలకు వ్యాధి నిరోధక టీకాలు అంద జేస్తారన్నారు. యుక్త వయస్సు బాలికలు మరియు మహిళల కు బహిస్టు పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. రక్తదాన శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య కార్డులు అందించడం జరుగుతుందన్నారు. ప్రత్యేక అవగాహనా కార్య క్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళల ఆరోగ్యాన్ని కాపాడి కుటుంబం బలపరిచే లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేయడమైనదన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశాలు మహిళ ఆరోగ్యం పై అవగాహన పెంచడం, మహిళలకు సమయానుకూల వైద్య సేవలు అందించడం, పోషకాహారాన్ని ప్రోత్సహించడం, కుటుంబాలను స్వశక్తి చేయడమన్నారు. ఈ కార్యక్రమం యొక్క లాభాలు మహిళ ఆరోగ్యం బలపడితే కుటుంబం మొత్తం సంతోషంగా ఉంటుంది, తల్లి ఆరోగ్యంగా ఉంటే తన పిల్లలు ఆరోగ్యం గా పెరుగుతారు, మహిళా శక్తి సమాజ శక్తికి పునాది అవుతుందన్నారు. ఈ కార్యక్రమం యొక్క నినాదాలు తల్లి ఆరోగ్యం పిల్లలకు బలమైన భవిష్యత్, స్త్రీ శక్తి కుటుంబానికి సంతోషం, ఆరోగ్య అవగాహన – సమాజాభివృద్ధి, ఆరోగ్య వంతమైన మహిళ శక్తివంతమైన కుటుంబానికి ఆధారం, ఆరోగ్యవంతమైన స్త్రీ అభివృద్ధి చెందిన సమాజానికి ఆధారమన్నారు. కావున జిల్లా వ్యాప్తంగా జరిగే ఈ వైద్య శిబిరాలను ప్రజలందరూ ఉపయోగించుకోవలసినదిగా కోరుతున్నామన్నారు.

## సెప్టెంబరు 17 నుండి 19వ తేదీ వరకు శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి పవిత్రోత్సవాలు



ప్రజాభూమిప్రతినిధి – తిరుపతి

అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో సెప్టెంబరు 17 నుండి 19వ తేదీ వరకు పవిత్రోత్సవాలు శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. ఇందు కోసం సెప్టెంబరు 16న సాయంత్రం అంకురార్పణ జరుగనుంది.యాత్రికుల వల్ల, సిబ్బంది వల్ల తెలియక జరిగే దోషాలవల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. పవిత్రోత్సవాల్లో మొదటి రోజైన సెప్టెంబరు 17న పవిత్ర ప్రతిష్ఠ, సెప్టెంబరు 18న పవిత్ర సమర్పణ, పవిత్ర హోమాలు చేపడతారు. చివరిరోజు సెప్టెంబరు 19న మహాపూర్ణాహుతి, పవిత్ర విసర్జన జరుగనుంది. పవిత్రోత్సవాల సందర్భంగా ప్రతి రోజు ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు.

## తుడా చైర్మన్ ని కలిసిన ఐఐటి తిరుపతి బృందం

### తార్ కి ప్రత్యామ్నాయంగా కొత్త మెటీరియల్ తో రోడ్స్ నిర్మాణం పై చర్చ



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి నగరం

తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ని ఐఐటి తిరుపతి బృందం ప్రొఫెసర్ కృష్ణ ప్రపూర్ణ నేతృత్వంలో కలిశారు. ఈ సమావేశంలో ఐఐటి తిరుపతి బృందం, ప్లాస్టిక్ – రబ్బరు ఆస్ఫాల్ట్ రహదారులు నిర్మాణం కోసం కొంత రహదారి విభాగాలను కేటాయించాలని కోరారు. ఈ సాంకేతికతను ఐఐటి తిరుపతి స్వదేశీంగా అభివృద్ధి చేసింది. తుడా చైర్మన్ పరిశీలించి, తిరుపతిలోనే తొలిసారిగా ప్రత్యేక రహదారి నిర్మాణాన్ని సాకారం చేయడానికి సహాయం చేస్తానని వ్యక్తిగతంగా హామీ ఇచ్చారు. ప్లాస్టిక్ – రబ్బరు ఆస్ఫాల్ట్ మిశ్రమం రాబోయే కాలంలో గుంతలేని రహదారులు మరియు దీర్ఘకాలిక మన్నిక కోసం ఒక ఆశాజనక పరిష్కారంగా నిలుస్తుందని భావిస్తున్నారు. ఈ సమావేశంలో ఐఐటి తిరుపతి సివిల్ మరియు పర్యావరణ ఇంజినీరింగ్ విభాగం ప్రొఫెసర్ కృష్ణ ప్రపూర్ణ, డాక్టరల్ రీసెర్చ్ స్కాలర్లు నీతూ జి.కుమార్, హర్మన్‌దీప్ కౌర్, స్ఫూర్తి, గంగాధర్, విజయ పద్మఖర్ తదితరులు పాల్గొన్నారు...

# మహిళా సాధికారితపై పార్లమెంటరీ, శాసనసభ కమిటీల తొలి జాతీయ సదస్సుకు అన్ని ఏర్పాట్లు పూర్తి - జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్

ప్రజాభూమిబ్యూరో - తిరుపతి

ఈ నెల 14,15 తేదీలలో జిల్లాలో జరగనున్నతొలి మహిళా సాధికారితపై పార్లమెంటరీ, శాసనసభ కమిటీల జాతీయ సదస్సుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో సంబంధిత శాఖాధికారులు, పోలీసు విభాగం, ట్రాఫిక్ సిబ్బంది, ఆరోగ్య, మున్సిపల్ శాఖలు సమన్వయంతో ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. మొదటి రోజు తిరుపతి రాహుల్ కన్వెన్షన్ సెంటర్ నందు ఉదయం 10.50 గంటలకు లోక్ సభ స్పీకర్, రాష్ట్ర ముఖ్యమంత్రి, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్,అసెంబ్లీ స్పీకర్, జిల్లా ఇంచార్జ్ మంత్రి,రాష్ట్ర శాసన వ్యవహారాల శాఖ మంత్రి, అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, పార్లమెంట్, అసెంబ్లీల మహిళా సాధికారిత కమిటీ చైర్పర్సన్ లు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని, అనంతరం పాల్గొన్న ప్రముఖులు కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంఘిస్తారు.



12.30 గంటలకు కమిటీ వారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన విందులో ముఖ్యమంత్రి పాల్గొంటారన్నారు. విందు అనంతరం ముఖ్యమంత్రి 2.15కు తిరుగు ప్రయానముకానున్నారని తెలిపారు. మద్యాహ్నం 1.30 గంటలనుండి 4.30 గంటలవరకు సదస్సులో మహిళా సాధికారత ప్రధాన అంశాలపై చర్చిస్తారు. ఈ కార్యక్రమం అనంతరం రాత్రి 7.30 గంటలకు చంద్రగిరి కోట నందు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు విచ్చేసిన కమిటీ ప్రముఖులకు అసెంబ్లీ స్పీకర్ అతిధ్యమిస్తారన్నారు. రెండవ రోజు 15న ఉదయం 10 గంటలకు గౌరవ రాష్ట్ర గవర్నర్, లోక్ సభ స్పీకర్, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్, అసెంబ్లీ స్పీకర్, లెజిస్లేటివ్ కౌన్సిల్ డిప్యూటీ చైర్పర్సన్, అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, పార్లమెంట్, అసెంబ్లీల మహిళా సాధికారిత కమిటీ చైర్పర్సన్ లు పాల్గొని కార్యక్రమంలో ప్రసంగిస్తారు. కార్యక్రమం ముగింపు అనంతరం మద్యాహ్నం కమిటీ వారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున రాష్ట్ర గవర్నర్ అతిధ్యమిస్తారు. 2.45గంటలకు శ్రీకాళహస్తి దర్శనం అనంతరం రాత్రి 7.30 గంటలకు రాహుల్ కన్వెన్షన్ హాల్ నందు అతిధులకు డిప్యూటీ స్పీకర్ ఆతిధ్యం ఇస్తారు. ఈ సదస్సుకు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుండి మహిళా ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొననున్నారని, వివిధ రాష్ట్రల నుండి కమిటీ సభ్యులు, మహిళా ప్రతినిధులు పాల్గొని మహిళా సాధికారిత అంశాలపై చర్చించనున్నారని, రాష్ట్ర మరియు కేంద్ర స్థాయి ముఖ్య అతిథులు కూడా హాజరుకానున్నారని, సదస్సు విజయవంతం కావడానికి అవసరమైన వసతి, భోజన, రవాణా, భద్రతా ఏర్పాట్లు పూర్తి చేయబడ్డాయని తెలిపారు. వైద్య బృందాలు, అంబులెన్స్ లు, అత్యవసర సౌకర్యాలు, ఇతర సదుపాయాలు సిద్ధం చేసామని తెలిపారు. సదస్సుకు విచ్చేసిన ప్రముకులు, ప్రతినిధులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ ప్రణాళిక రూపొందించామని, అలాగే సదస్సు ప్రాంగణంలో స్వచ్ఛత, నీటి సదుపాయాలు, విద్యుత్ సరఫరా పర్యవేక్షణకు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసామని తెలిపారు. ఈ జాతీయ సదస్సు ద్వారా మహిళా సాధికారితకు దారితీసే కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశముందని, అన్ని శాఖల అధికారులు, జిల్లా యంత్రాంగం సమన్వయంతో పని చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

# జాతీయ మహిళా సాధికారితకు ఏర్పాట్లు పూర్తి

## సదస్సులో హాజరుకానున్న సీఎం నారా చంద్రబాబు నాయుడు - పురంధేశ్వరి, కమిషనర్ మౌర్య పరిశీలన





ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి నగరం

తిరుపతిలో ఈ నెల 14, 15 తేదీల్లో జరగనున్న జాతీయ మహిళా సాధికారిత సదస్సు ఏర్పాట్లను పార్లమెంటరీ మహిళా సాధికారిత సంఘం చైర్పర్సన్ దగ్గుబాటి పురంధేశ్వరి, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య శుక్రవారం తిరుచానూరు మార్గంలోని రాహుల్ కన్వెన్షన్ హాల్ వద్ద పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పార్లమెంటరీ, లెజిస్లేటివ్ కమిటీ సభ్యులకు వసతి, రవాణా సహా అన్ని సదుపాయాలు కల్పించామని, ప్రతి ప్రతినిధికి ప్రత్యేక లైజెన్ అధికారిని నియమించామని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు సదస్సుకు హాజరవనున్నారని చంద్రగిరి కోటలో కూడా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని వివరించారు. అధికారులు, సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఆదేశాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. సదస్సు ఏర్పాట్ల పై పురంధేశ్వరి సంతృప్తి వ్యక్తం చేశారు. మహిళా సాధికారితలో కొత్త దిశా నిర్దేశం చేసేందుకు ఈ సదస్సు దోహదం చేస్తుందనే నమ్మకం వ్యక్తం చేశారు. ఈ పరిశీలనలో సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్లు తులసికుమార్, గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ అధికారులు సేతుమాధవ్, రవి, డీసీపీ ఖాన్, డి.ఈలు పాల్గొన్నారు...

# అక్టోబర్ 1 నుండి ఉపాధి హామీ పథకంలో కొత్త రూల్స్..!

ప్రజాభూమిబ్యూరో - తిరుపతి

పల్లెల్లో చాలా మందికి కష్టకాలంలో ఆదుకునే పనిగా, కరువు పనిగా, మట్టిపనిగా పేరు తెచ్చుకున్న ఉపాధి హామీ పథకంలో కేంద్ర ప్రభుత్వం కొత్త విధానాన్ని తీసుకొచ్చింది. అక్రమాలను అరికట్టేందుకు కీలక నిర్ణయాలు తీసుకుంది. గతంలో కొంతమంది ఒకరి జాబ్‌కార్డుపై మరొకరు పని చేసేవారు. కానీ ఇకపై అలా చేయడానికి వీలు ఉండదు. ఇకపై ఉపాధి హామీ కూలీల ఈకేవైసీ తీసుకుని, ఆధార్‌తో అనుసంధానం చేస్తారు. దీనివల్ల ఒకరి బదులు మరొకరు హాజరైతే యాప్ అనుమతించదు. అక్టోబరు 1 నుంచి ఈ విధానాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేయాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. మొదటగా ఒక్కో రాష్ట్రంలో రెండు జిల్లాలను ఎంపిక చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో కర్నూలు, చిత్తూరు జిల్లాల్లో ఈ విధానం అమలు కానుంది. ఉపాధి హామీ పథకంలో చాలా అక్రమాలు జరుగుతున్నాయని ప్రభుత్వం గుర్తించింది. జాబ్ కార్డు ఒకరి పేరు మీద ఉంటే, పనికి మరొకరు వస్తున్నారు. ఇలాంటి వాటిని అరికట్టడానికి ఈకేవైసీ విధానం ఉపయోగపడుతుంది. ఈ విధానం ద్వారా పనికి వచ్చే వ్యక్తి ఆధార్ నంబర్ ను నమోదు చేస్తారు. దీంతో వేరే వాళ్లు పనికి రాకుండా అడ్డుకోవచ్చు. ఆంధ్రప్రదేశ్‌లో దాదాపు 70.73 లక్షల జాబ్ కార్డులు జారీ చేశారు. అయితే చాలామంది జాబ్ కార్డు ఉన్నవాళ్లు ఉపాధి పనులకు రావట్లేదు. వారి బదులు వేరే వాళ్లు వస్తున్నారు. వీరు హాజరు వేయించుకుని వెళ్లిపోతున్నారు. డబ్బులు మాత్రం జాబ్ కార్డు ఉన్న వ్యక్తి ఖాతాలో జమ అవుతున్నాయి. ఆ డబ్బులను క్షేత్రస్థాయి సిబ్బంది, శ్రామికులు పంచుకుంటున్నారని



ఆరోపణలు ఉన్నాయి. ఏపీలో కూడా గతంలో దొంగ మస్టర్ల వ్యవహారం బయటికి వచ్చింది. అందుకే కేంద్రం ఈ కొత్త విధానాన్ని తీసుకువచ్చింది. ఈ కొత్త విధానం వల్ల ఉపాధి హామీ పథకంలో అవినీతి తగ్గుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

# చెంగాళమ్మ గుడిలో జరిగే శరవన్నవరాత్రుల ఎమ్మెల్యేకు ఆహ్వానం



ప్రజాభూమిప్రతినిధి - సూళ్లూరుపేటటౌన్

విజయదశమిని పురస్కరించుకొని శ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి దేవస్థానంలో అత్యంత వైభవంగా జరుగునున్న శరవన్నవరాత్రులకు విచ్చేసి అమ్మవారి ఆశీర్వాదం పొందాలని కోరుతూ సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ పార్థసారథి దంపతులకు శ్రీ చెంగాలమ్మ ఆలయ కార్యనిర్వాహణాధికారి బి.ప్రసన్న లక్ష్మి ఆహ్వాన పత్రిక అందజేశారు. శనివారం ఎమ్మెల్యే నివాసంలో కార్యనిర్వహణాధికారి ప్రసన్నలక్ష్మి ఎమ్మెల్యే దంపతులను మర్యాదపూర్వకంగా కలిసి, శరవన్నవరాత్రుల ఆహ్వాన పత్రికను అందజేశారు.

# రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా కు ఘన స్వాగతం

ప్రజాభూమిప్రతినిధి - రేణిగుంట



జాతీయ మహిళా సాధికారత సదస్సుకు హాజరు కానున్న నేపథ్యంలో శనివారం సాయంత్రం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఘన స్వాగతం పలికారు. వారితోపాటు జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్, చిత్తూరు ఎస్పీ మణికంఠ చందోలు, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, తిరుపతి, వరంగల్ పార్లమెంటు సభ్యులు ఎం. గురుమూర్తి, కడియం కావ్య, టీటీడీ బోర్డు మెంబర్ భాను ప్రకాష్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, లైజన్ అధికారులు డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, ప్రజాప్రతినిధులు తదితర అధికారులు లోక్ సభ స్పీకర్ కి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

# "ప్రజాభూమి" కథనానికి స్పందన ప్రకాశించిన నాయుడు పేట పట్టణం

## - స్పందించిన విద్యుత్ అధికారులు




ప్రజాభూమిప్రతినిధి - నాయుడుపేట టౌన్

నాయుడుపేట పట్టణంలోని చిమ్మచీకట్లో మునిగిపోయిన వీధులు ఇప్పుడు తిరిగి ప్రకాశవంతంగా మారాయి. కొన్ని రోజులుగా వెలగని వీధి దీపాల వల్ల ప్రజలు రాత్రివేళ గళపడుతూ రాకపోకలలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను ప్రజాభూమిలో "చిమ్మ చీకట్లో నాయుడుపేట వీధులు" అనే శీర్షికతో ప్రస్తావించడంతో, విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించారు. సంబంధిత విభాగం సిబ్బంది పర్యవేక్షణ చేపట్టి లోపభూయిష్టమైన వీధి దీపాలను మరమ్మతు చేసి, అవసరమైన చోట కొత్త దీపాలను అమర్చారు. దీని ఫలితంగా వీధులు మళ్లీ వెలుగుతో కాంతివంతంగా మారి, రాత్రివేళ ప్రజల రాకపోకలకు సౌకర్యం కలిగింది. స్థానికులు ప్రభుత్వ ఉద్యోగుల వేగవంతమైన స్పందనను అభినందిస్తూ, సమస్యను ప్రజల గళం ద్వారా వెలుగులోకి తీసుకురావడంలో ప్రజాభూమి వార్తకు కృతజ్ఞతలు తెలిపారు. ఇకపై ఇటువంటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి అని వారు కోరుతున్నారు.

# వివాదాస్పదంగా ఉన్న డంపింగ్ యార్డ్ పై స్పందించిన ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

ప్రజాభూమిప్రతినిధి - సూళ్లూరుపేటరూరల్



తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మున్సిపాలిటీ డంపింగ్ యార్డ్ పై సూళ్లూరుపేట రూరల్ పరిసర ప్రాంతంలోని కొన్నేంబట్టు, పెరిమిటిపాడు ప్రాంతంలో పరిశీలించి మంజూరు అయిన 10 ఎకరాల భూమిలో సూళ్లూరుపేట మున్సిపాలిటీలోని చెత్తను ఇక్కడ వేసేందుకు వీలు లేదని గ్రామస్తులు అడ్డుకొని కలెక్టర్ కు, ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ కు విన్నవించుకోగా స్పందించిన ఎమ్మెల్యే సంఘటనా స్థలానికి చేరుకొని ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న డంపింగ్ యార్డ్ ను పరిశీలించి వేరే వద్దకు మార్చేందుకు తగు చర్యలు తీసుకుంటామని చుట్టుపక్కల గ్రామాల్లోని ప్రజలకు హామీ ఇచ్చారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలో నాకు ప్రజలే ముఖ్యమని, ప్రజలకు ఇబ్బందికరంగా ఉన్న ఏ విషయంలోనైనా వెనకాడ బోనని ప్రజలకు హామీ ఇచ్చారు.

# నూతన చైర్మన్, కమిటీ సభ్యుల సన్మానం...



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్ :

శ్రీకాళహస్తి ది కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ నూతనంగా ఎన్నికైన చైర్మన్ షేక్ ఖాదర్ బాషా, సీఓ ఎం. ధనుంజనేయులు, కమిటీ సభ్యులు ఏ. మురళి, ఏ. బాబు రెడ్డి, పి. ఆర్ముగమ్, ఎం. దొరబాబు, కె. అనిల్ కుమార్, పి. రాంబాబు, ఎన్. గోవర్ధన్, పి. కవితలను శనివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి నివాసంలో జరిగింది. సన్మానం అనంతరం నూతన చైర్మన్, కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. పట్టణ ప్రజల అంచనాలను నెరవేర్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బ్యాంక్ అభివృద్ధి, పట్టణ ప్రగతి రెండూ సమాంతరంగా సాగాలి. అందరూ కలిసికట్టుగా పనిచేస్తే శ్రీకాళహస్తి పేరు మరింత ఎత్తుకు చేరుతుంది. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే మీ ప్రధాన ధ్యేయం కావాలి అని సూచించారు. అనంతరం కొత్త చైర్మన్, కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

# తిరుమలలోని పలు ప్రాంతాల్లో టీటీడీ ఈవో ఆకస్మిక తనిఖీలు

ప్రజాభూమిప్రతినిధి - తిరుమల



తిరుమలలోని పలు ప్రాంతాల్లో శనివారం ఉదయం టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముందుగా కమాండ్ కంట్రోల్ రూమ్ ను పరిశీలించిన ఆయన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి భక్తులకు మెరుగైన సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. రోజు రోజుకూ మారుతున్న టెక్నాలజీని అనుసరించి నూతన సాఫ్ట్‌వేర్, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించాలని సూచించారు. తిరుమలలో మిస్సింగ్ పర్సన్స్ గుర్తించే ప్రక్రియ మరింత వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తిరుమలలోని ప్రతి అంగుళాన్ని మానిటర్ చేయగల విధంగా సిబ్బందిని నియమించి కమాండ్ కంట్రోల్ సెంటర్ సామర్థ్యాన్ని పెంచాలని సూచించారు. రియల్ టైమ్‌లో వ్యక్తుల గుర్తింపు, ఘటనలపై నిఘా కోసం ఫేషియల్ రికగ్నిషన్ వ్యవస్థను వినియోగించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఈవో ఎల్, టీ సిబ్బందితో కూడా టెక్నాలజీ వినియోగంపై చర్చించారు. అనంతరం ఈవో లగేజీ కౌంటర్‌ను పరిశీలించి భక్తులతో మాట్లాడారు. దర్శన టోకెన్ పొందిన సమయం, దర్శనం పూర్తైన సమయాలను వాకబు చేశారు. ఈ సందర్భంగా భక్తులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తూ శ్రీవారి దర్శనం టీటీడీ సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆయన వైకుంఠం క్యూ కాంప్లెక్స్ -2 కు చేరుకుని భక్తులకు అందిస్తున్న సౌకర్యాలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం, మహారాష్ట్రలోని నాందేడ్ ప్రాంతాలకు చెందిన శ్రీవారి సేవకులతో మాట్లాడారు. భక్తులకు శ్రీవారి సేవకులు అందిస్తున్న సేవల పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీవారి సేవకులకు మరింత నాణ్యమైన శిక్షణ ఇచ్చి తద్వారా భక్తులకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని సీపీఆర్వో డాక్టర్ టి.రవికి సూచించారు. ఈ తనిఖీల్లో ఈవో వెంట సీవీఎస్వో మురళీకృష్ణ, డిప్యూటీ ఈవో సోమన్నారాయణ, వీజీవోలు రామ్ కుమార్, సురేంద్ర, హెల్త్ ఆఫీసర్ డా. మధుసూదన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# టీటీడీ బోర్డు సభ్యుల ప్రమాణ స్వీకారం



ప్రజాభూమిప్రతినిధి - తిరుమల

టీటీడీ బోర్డు ఎక్స్ అఫిషియో సభ్యుడిగా దేవాదాయశాఖ సెక్రటరీ హరి జవహర్ లాల్, బోర్డు సభ్యులుగా సుదర్శన్ వేణు శనివారం శ్రీవారి ఆలయంలో ప్రమాణస్వీకారం చేశారు. టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి వీరితో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలను అదనపు ఈవో అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో భాస్కర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



ప్రజాభూమి

తూర్పుగోదావరి 12

ఆదివారం , 14 సెప్టెంబర్, 2025

# తూర్పు గోదావరి కొత్త కలెక్టర్ కీర్తి చేకూరి అధికారులతో తొలి సమావేశం

**టీం తూర్పు గోదావరి జిల్లా గా కలిసి కట్టుగా జిల్లాను అగ్రగామిగా నిలుపుదాం-జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి**

ప్రజాభూమి, రాజమహేంద్రవరం





తూర్పు గోదావరి జిల్లా కొత్త కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన ఐఏఎస్ అధికారి కీర్తి చేకూరి శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా అధికారులతో తొలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె జిల్లా పరిపాలనలో తీసుకోబోయే దిశ, రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతా కార్యక్రమాల అమలు, ప్రజా సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలు, కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో చర్చించాల్సిన పలు అంశాలపై స్పష్టమైన సమీక్ష నిర్వహించడం జరిగింది.

స్పష్టమైన వైఖరి %-% సమస్యల పరిష్కార దిశగా అడుగులు ప్రతి ప్రభుత్వ అధికారి వేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ ప్రజలకు ఎదురవుతున్న సమస్యలను అర్థం చేసుకోవడంలో అధికారుల నుండి స్పష్టమైన వైఖరి అవసరమని సూచించారు. ప్రతి శాఖలో పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులు, దరఖాస్తులు, కేసులను సమగ్రంగా పరిశీలించి తక్షణ పరిష్కారం చూపాలని ఆదేశించారు. సమస్యలను సగటు దృష్టితో కాకుండా, మూల కారణాలను గుర్తించి శాశ్వత పరిష్కారం కోసం కృషి చేయాలని ఆమె నొక్కి చెప్పారు. ఐ వి ఆర్ ఎస్ ద్వారా అభిప్రాయ సేకరణ కి చెందిన అంశాల గురించి సంబంధిత అధికారులు పౌర సేవలు అందించే క్రమంలో మెరుగైన పనితీరు చూపాలని పేర్కొన్నారు. ముందస్తు ఆలోచన – శీఘ్ర పరిష్కారమే లక్ష్యం గా భావించి పనిచేయాలని కలెక్టర్ సూచించారు సమస్యలు తలెత్తిన తరువాత చర్యలు తీసుకోవడం కాకుండా, ముందుగానే సమస్యల నివారణకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వర్షాకాలం, వరదలు, తాగునీటి సమస్యలు, రహదారి మరమ్మతులు వంటి అంశాలను ముందుగానే అంచనా వేసి చర్యలు తీసుకోవాలని సూచించారు. మనందరం కలిసి కట్టుగా తూర్పు గోదావరి టీం లా పని చేసి జిల్లాను అగ్ర గామిగా నిలపడం లో సమన్వయం పరస్పర సహకారం తో కలిసి పని చేద్దాం అని కలెక్టర్ కీర్తి చేకూరి కోరారు. సెప్టెంబర్ 15, 16 తేదీల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి కలెక్టర్ల కాన్ఫరెన్స్ సందర్భంలో జిల్లా కు చెందిన ముఖ్యమైన సమస్యలు, రాష్ట్ర, కేంద్ర స్థాయిలో రావలసిన అనుమతులు, నిధులు మంజూరు తదితర అంశాలపై శాఖల వారిగా చర్చించడం జరిగింది. ఈమేరకు సమగ్ర నివేదిక అందచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామ మూర్తి, ఆర్డీవో లు ఆర్ కృష్ణ నాయక్, రాణి సుస్మిత, కెఆర్సీసీ ఎస్డీసీ కే భాస్కర్ రెడ్డి, సీపీవో ఎల్ అప్పల కొండ, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవ రావు, జిల్లా ఉద్యానవన అధికారి ఎన్ . మల్లిఖార్జున రావు, ఏపీ ఎంఐపీ పిడి ఏ దుర్గేష్, జిల్లా పశు సంవర్ధక అధికారి టి. శ్రీనివాస రావు, పిడి డిఆర్డీఏ ఎన్ వి వి ఎస్ మూర్తి, జిల్లా మత్స్య అధికారి టి. నిర్మలా కుమారి, డిఎమ్ హేచ్ వో కె. వెంకటేశ్వర రావు, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్, ఇంచార్జి జీజీహేచ్ సూపరింటెండెంట్ బీ. సౌభాగ్య లక్ష్మీ,, జిల్లా పరిశ్రమ అధికారి శ్రీవనిధర్ రామన్, ఏపీఐఐసి జోనల్ మేనేజర్ ఏ .రమణ రెడ్డి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి వి శాంతామణి, డ్వామా పిడి ఏ నాగ మహేశ్వర రావు ,, డి ఎల్ డి వో పి వీణా దేవి, జిల్లా అటవీ అధికారి వి. ప్రభాకర్ రావు, డి ఎస్వో వి పార్వతి,పాల్గొన్నారు.

## కొత్తపేట నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ కమిటీ నూతన అధ్యక్షులుగా రాచకొండ సతీష్

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.



రావులపాలెం – ఇటీవల తెలుగుదేశం పార్టీ నూతనంగా నియమించిన కమిటీల్లో భాగంగా తెలుగుదేశం పార్టీ కొత్తపేట నియోజకవర్గం టి.ఎన్.ఎస్.ఎఫ్. కమిటీకి నూతన అధ్యక్షులుగా రావులపాలెంకు చెందిన సీనియర్ రాజకీయ నాయకులు టీడీపీ సీనియర్ నేత రాచకొండ శ్రీనివాస్ తనయుడు యువనేత రాచకొండ సతీష్ నియమితులైయ్యారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న ఆయన నియామకం పట్ల పలువురు శుభాకాంక్షలు తెలియజేసి, తండ్రికి తగ్గ తనయుడని సతీష్ ని అభినందించారు. తనను గుర్తించి నియామకానికి కృషి చేసి ఈ బాధ్యతలు నాకు అప్పజెప్పిన కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావుకు పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

## రాజ్యసభ సభ్యులు కృష్ణయ్య కు శుభాకాంక్షలు తెలిపిన యాట్ల

ప్రజాభూమి,రామచంద్రపురం.



బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య 72 వ జన్మదినం సందర్భంగా ఆయనకు రామచంద్రపురం నియోజకవర్గం ఎం.బీ.సి సంఘం అధ్యక్షుడు యాట్ల నాగేశ్వరరావు జన్మదినం శుభాకాంక్షలు తెలిపారు. ఈమేరకు శనివారం ఆయన ఆర్ కృష్ణయ్యకు తాను దూరవాణి ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినట్లు పేర్కొన్నారు.కృష్ణయ్య చేస్తున్న పోరాటాలకు బీసీ సంఘాలు ఎల్లప్పుడూ ఆయనకు అండగా ఉంటాయని నాగేశ్వరరావు ఈసందర్భంగా తెలియజేశారు.అదేవిదంగా ఆయన బిసిల పట్ల చేస్తున్న పోరాటాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని ఈసందర్భంగా యాట్ల కొనియాడారు.

## కూటమి ప్రభుత్వం కులాల మధ్య అంతర్యాయాలు సృష్టించి లబ్ధి పొందడమే ముఖ్య లక్ష్యం

### వైసిపి జిల్లా అధ్యక్షుడు మాజీ మంత్రి వేణుగోపాలకృష్ణ

ప్రజాభూమి, రాజమహేంద్రవరం



కూటమి ప్రభుత్వం కులాల మధ్య అంతర్యాలు సృష్టించి లబ్ధి పొందడమే ముఖ్య విధిగా పాలన కొనసాగిస్తుందని తూర్పుగోదావరి జిల్లా వైసీపీ ఇన్చార్జ్ మాజీ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ వ్యాఖ్యానించారు . స్థానిక ప్రెస్ క్లబ్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శెట్టిబలిజ సామాజిక వర్గానికి సర్టిఫికెట్లు ఇష్యూ చేసే సమయంలో గౌడ పేరుతో ఉండే కొత్త అంశాన్ని తెరపైకి తెచ్చారు.మొదట్లో టెక్నికల్ మిస్టేక్ అని మంత్రులు అన్నారు.దీనికి గత ప్రభుత్వం జీవో ఇచ్చిందని, మాట్లాడుతున్న కొందరు మంత్రులకు వాస్తవాలు తెలుసా అని ప్రశ్నించారు.

1997 లో వచ్చిన జీవో నెంబర్ 16 లో గౌడ ఉప కులాలు అన్ని కులాలు గౌడ్ గా ఉండాలని ప్రతిపాదన జరిగింది.సర్దార్ గౌతు లచ్చన్న ఆశయం మేరకు ఈ ప్రతిపాదన జరిగింది.ఈ జీవో విడుదల చేసింది కూడా ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబే నన్నారు. శెట్టి బలిజ వర్గీయులు తమకులానికి శెట్టిబలిజలు గానే సర్టిఫికెట్ ఇవ్వాలని కోరారు. 2023లో శెట్టి బలిజ విద్యార్థులు సర్టిఫికెట్లు కోసం అప్లై చేసుకుంటేనే శెట్టి బలిజ అనే ఇవ్వాలని ఆదేశించానని తెలిపారు. ప్రాంతాలవారీగా రెస్ట్రిక్షన్ తొలగిస్తూ శెట్టిపల్లి కులస్తులకు రాష్ట్ర వ్యవస్థాప్తంగా శెట్టి బలిజ సర్టిఫికెట్లు పొందవచ్చని 2023లో జీవో నెంబర్ 25 విడుధల చేశామని తెలిపారు.మెమొకి జీవోకి తేడా తెలియని క్యాబినెట్ మంత్రి ప్రెస్ మీట్ పెట్టడం హాస్యాస్పదం గా ఉందన్నారు. జీవో నెంబర్ 6 విడుదల లో సర్దార్ గౌతు లచ్చన్న ప్రస్తావన కూడా ఎందుకు తీసుకురాలేకపోయారు.

## రావులపాలెం క్రైస్తవ సమాజం గొప్ప దైవజనుని కోల్పోయింది

### సి ఆర్ మృతి పట్ల దిగ్భ్రాంతిలో క్రైస్తవ పెద్దలు.

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.



రావులపాలెం – రావులపాలెం మండలానికి చెందిన ప్రముఖ క్రైస్తవ సేవకుడులిటిల్ ఫ్లాక్ లూధరణ దేవాలయ ఫౌండర్ కప్పల వరప్రసాద్ (సి.ఆర్) గత కొన్ని నెలలుగా అనారోగ్య సమస్యతో ఇబ్బంది పడుతున్న అయన శనివారం ప్రభువు నందు నిద్రించారు. అయన గత 40 సంవత్సరాలుగా క్రీస్తు సేవలో నిమగ్నమై, వేలాదిమందికి ఆధ్యాత్మిక మార్గదర్శిగా నిలిచారు. ఎంతోమంది పేదలకు ఆర్థికంగా సహాయం చేస్తున్న వ్యక్తి. ఆయన అకస్మిక మృతి క్రైస్తవ సమాజాన్ని శోకసాగరంలో నింపేసింది. గొప్ప సేవాపరుడు, ప్రార్థనా యోధుడు, బైబిల్ బోధకుడు అయిన వరప్రసాద్, తన జీవితం మొత్తాన్ని ప్రభువు కోసం అంకితమిచ్చారు. ఆయన చూపిన వినయము, నిస్వార్థ సేవా భావం, సత్యమార్గంలో నడిపించిన జీవనశైలి అందరికీ ఆదర్శంగా నిలిచింది. ఈసందర్భంగా స్థానిక సంఘములు, విశ్వాససమాజం ఆయన మరణంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నాయి. పలువురు క్రైస్తవ పెద్దలు, సంఘాల నాయకులు వరప్రసాద్ సేవలను గుర్తుచేసుకుంటూ నివాళులర్పించారు. ఆయన స్థిరమైన విశ్వాసం, అపారమైన ఆధ్యాత్మిక పరిజ్ఞానం, క్రీస్తులో చూపిన ప్రేమ ఎన్నటికీ మరవలేనివని గుర్తు చేసుకొన్నారు. ఇతర దేశం నుండి రక్తసంబందులు రావాల్సి ఉండగా సమాధి కార్యక్రమం ఆదివారం నిర్వహించడానికి ఏర్పాటు చేస్తున్నారు.

## రెండువ శనివారం వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయానికి పోటేత్తిన భక్తులు

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.





ఆత్రేయపురం – ఏడు వారాల వెంకన్నగా దినదినాబివృద్ధి చెందుతూ, కోట్లాది రూపాయలు కనక వర్షిణి కురుపిస్తున్న వాడపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయానికి వచ్చే భక్తులకు అనుగుణముగా సౌకర్యాలు కల్పించక పోవడంతో నానా అవస్థలు పడుతున్నారు. స్వామి వారికి భక్తులు వేసే కానుకలు, హుండీలా ద్వారా నెలకు సుమారు 4 కోట్ల వరకు ఆదాయం సమకూరుతున్నా భక్తులకు సౌకర్యాలు కలిపించడంలో ఆలయ అధికారులు విఫలం అవుతూనే ఉన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రసిద్ధ చెందిన దేవాలయాల్లో అనతి కాలంలోనే వాటి స్థానాల్లో చేరిన వెంకన్న ఆలయంకు తెలుగురాష్టాల్లోనే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా శనివారం వచ్చిందంటే 80వేల నుండి లక్ష మంది భక్తులు స్వామివారిని దర్శించుకొంటున్నారు. వీరికి కనీస సౌకర్యాలు కల్పించకపోవడంతో నానా అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఈ శనివారం తెల్లవారు జామునుండే ద్వామివారి దర్శనం కోసం క్యూ లైన్లలో ఉన్న భక్తులకు సుమారు 3 గంటలకు పైనే దర్శనానికి సమయం పట్టింది. ఒకానొక దశలో 200/-రూ క్యూ లైన్ వద్ద, 1116/- రూ క్యూ లైన్ల వద్ద భక్తులు గుమి కూడడంతో తోపులాట లు చోటుచేసుకొన్నాయి. స్వామి వారి దర్శనార్థం వివిధ వాహనాలు ద్వారా శ్రీనివాస ప్రాంగణంలో నుండి నేరుగా వచ్చి భక్తులు ప్రదక్షిణలు చేసే మాడ వీధుల్లో కలిసిపోవడంతో ఆ ప్రదేశమంతా తోపులాటలు చోటుచేసుకొంటున్నాయి. శనివారం వచ్చిందంటే ఈ ప్రదేశాల్లో తోపులాటలు జరిగి వృద్ధులు, చిన్నారుల సైతం సొమ్మసిల్లిన సందర్భాలు అనేకం. కోట్లాది రూపాయలు ఆదాయం వస్తున్నా భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో ఆలయ అధికారులు విఫలమయ్యారంటూ భక్తులు నుండి విమర్శలు వినిపిస్తున్నాయి.

**మహిళలకు ఆత్మ గౌరవం ఏది**

వెంకన్న ఆలయానికి వచ్చే మహిళా భక్తులకు ఆత్మ గౌరవం లేకుండా పోయింది. వారికి సరిపడే వాష్ రూములు లేకపోవడంతో సిగ్గు విడిచి స్థానిక నివాసులను వాష్ రూముకి వెళ్లాలంటూ బ్రతిమలాడుతున్నారు. శ్రీనివాస ప్రాంగణంలో ఆర్డబ్ల్యూఎస్ నిధులతో నిర్మిస్తున్న బాత్ రూములు పనులు పూర్తి కాకపోవడంతో నిరుపయోగంగా ఉన్నాయి. అలాగే పలు చోట్ల బయో టాయిలెట్ లు ఏర్పాటు చెయ్యాలని మహిళలు కోరుతున్నా వారి మొర ఆలకించి నాధుడే లేడు.

## రాజీమార్గం ద్వారా వివాదాలు పరిష్కారం

### లోక్ అదాలత్ చైర్మన్ వెంకటేశ్వరరావు.


ప్రజాభూమి,రామచంద్రపురం.



వివాదాలను శాంతియుతంగా రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవడమే లోక్ అదాలత్ ప్రధాన లక్ష్యం అని రామచంద్రపురం మండలం లోక్ అదాలత్ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి కె. వెంకటేశ్వరరావు అన్నారు .శనివారం నేషనల్ లోక్ అదాలత్ సందర్భంగా న్యాయవాదులు, కక్ష దారులతో కలిపి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లీగల్ సర్వీసెస్ అథారిటీ యాక్ట్ 1987 ప్రకారం దీనికి చట్టబద్ధమైన హెూదా ఉందన్నారు. లోక్ అదాలత్ ద్వారా ఇచ్చే తీర్పులు అంతిమమైనవి మరియు సివిల్ కోర్టు ఇచ్చే డిక్రీలుగా పరిగణించబడతాయని అన్నారు. కేసులు రాజీ పరిష్కారానికి మీడియేషన్ శిక్షణ పొందిన నలుగురు న్యాయవాదులను కూడా నియమించామన్నారు. ఈ లోకాదులకు సివిల్ కేసులు 17 క్రిమినల్ కేసులు 126 మొత్తం కలిపి 143 కేసులు పరిష్కారం అయ్యాయని అన్నారు . వీటి విలువ 1, 42 , 78,311 రూపాయలు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి నిజాం శారద, అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వి .నాగేశ్వరరావు నాయక్, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ఉండవల్లి గోపాలరావు ,బొడ్డు వరాహ నరసింహమూర్తి ,ట్రెజరర్ చింత పల్లి శ్రీనివాసరావు, మాజీ అధ్యక్ష ,ఉపాధ్యక్షులు పిల్లి మురళీమోహన వెంకటరమణ ,పలివెల సత్యనారాయణ ,సీనియర్ న్యాయవాదులు ఆర్ వి జి సుబ్బారావు,ఆర్ ఆర్ కే,పి జానకి ,ఎల్వీ కమల్ కుమారీ , సూరంపూడి సత్యనారాయణ, సన్నపు బాలసుబ్రమణ్యం కుమారస్వామి దోమలపాటి సత్యనారాయణ బండి శ్రీనివాసరావు, కేవీ సత్యనారాయణ, తదితర న్యాయవాదులు, లోకల్ సిబ్బంది సుభాషిని, గోపాలకృష్ణ ,వాసు, కక్షిదారులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్ లో 31కేసులు పరిస్కారం

ప్రజాభూమి ప్రతినిధి,పాలకొల్లు




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ, అమరావతి మరియు డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, ఏలూరు వారి అదేశలమేరకు ఈ రోజు అనగా ది 13.9.25 న పాలకొల్లు కోర్టు లో జాతీయ లోకదాలత్ నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్ ) నరసాపురం మరియు మండల లీగల్ సర్వీసెస్ కమిటీ, పాలకొల్లు కు చైర్మన్ మరియు ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి గా (జూనియర్ డివిజన్ ) పూర్తి ఇంచార్జ్ బాధ్యతలు వహిస్తున్న రొక్కం వరలక్ష్మి అన్నారు. ఈ అదాలత్ లో ఐపీసీ కేసులు -13,ప్రానోట్ కేసులు -3,ఇంజక్షన్ దావాలు -2,చెక్కు బౌన్స్ కేసులు -1,మనోవర్తి కేసులు -2,గృహహింస కేసులు -1,ఎక్సజ్ కేసులు -7,బెంచ్ కోర్టు కేసులు -2 మొత్తం 31 కేసులు రాజీ చేసినట్లు తెలియచేసారు. అంతేకాక భాధితులకు వివిధ కేసులు లో మొత్తం 28,04,080/- పరిహారం అందేలా చేశామన్నారు.ఈ అదాలత్ లో న్యాయవాదులు ఆర్. వి. సూర్యనారాయణ, ప్రభాకర్, చంటి, యోహాను, పి.పూర్ణ రవిచంద్ర, శ్రీనాథ్ లు మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన కీర్తి చేకూరి



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

శనివారం ఉదయం తూర్పు గోదావరి జిల్లా మెజిస్ట్రేట్ మరియు కలెక్టర్‌గా కీర్తి చేకూరి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూప్రజల సమస్యల పరిష్కారం ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల విజయవంతమైన అమలు పట్ల కట్టుబాటు ఉండేలా వ్యవహరించడం, ప్రజా ప్రతినిధులు, అధికారుల సమన్వయం తో జిల్లా అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేస్తానన్నారు. తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంలో ఆమె ని జిల్లా లోని వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ అధికారులు సిబ్బంది ఆమెకు అభినందనలు తెలిపారు.


## ప్రమాదంలో మృతి చెందిన వారి కేసులు రాజీ పడ్డ వారికి కాంఫన్ చేసిన కోసం వేచి ఉండవసరం లేదు....

### ఇంచార్జ్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం మాధురి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

ప్రమాదవశాత్తు మృతి చెందిన వారి కేసులు రాజీ పడ్డ వారికి కాంపెన్సేషన్ కొరకు ఎక్కువ కాలం వేచి ఉండనవసరం లేదని, ఇన్సూరెన్స్ కంపెనీ లబ్ధిదారుడు తన బ్యాంక్ అకౌంట్ తెలియజేసిన ఎడల నెల రోజులలోపే నేరుగా లబ్ధిదారుని ఖాతాలోనే జమ చేస్తారని ఇంచార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. మాధురి తెలిపారు. శనివారం జిల్లా కోర్టు లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎమ్. మాధురి మాట్లాడుతూ, జాతీయ లోక్ అదాలత్ వలన ఇరువర్గాల సమస్య రాజీ తో కూడిన పరిష్కారం అవుతుందని ఆమె అన్నారు. లోక్ అదాలత్ కేసుల పరిష్కారంలో తూర్పుగోదావరి జిల్లా ముందంజలో ఉందని, ఇందుకు సంబంధించిన భాగస్వామ్యం అయిన వారికి అభినందన తెలియ చేస్తూ, సంతోషం వ్యక్తం చేశారు. రాజీమార్గం ద్వారా ఇరువర్గాలకు మేలు జరుగుతుందని, సుదీర్ఘంగా వాదించడం వలన పిల్లలపై పడే ప్రభావం తగ్గుతుందని ఆమె పేర్కొన్నారు. రాజీమార్గం ద్వారా కోల్పోయిన నష్టాన్ని కొంతైనా భర్తీ చేసుకుని మనశాంతిగా జీవించవచ్చని కూడా ఆమె తెలిపారు.శనివారం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా 42 బెంచ్‌లలో సెప్టెంబర్ 13న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పదవ అదనపు జిల్లా జడ్జ్ ఎస్. ఉమా సునంద, ఏసీబీ కోర్టు జడ్జ్ ఎల్. వేంకటేశ్వరరావు, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ ఎస్.కే. జానీభాష, ఒకటవ అదనపు సీనియర్ జడ్జ్ బి. పద్మ, రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జ్ కె. ప్రకాష్ బాబు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఎన్. శ్రీలక్ష్మి, నాలుగవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి టి. రాఘవేంద్ర, ఐదవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి జి. శ్రీనివాస్ రెడ్డి, ఏడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి పి. బాబు, రాజమహేంద్రవరం బార్ అసోసియేషన్ కార్యదర్శి పి. రమేష్ పాల్గొన్నారు




Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY RNI.NO:APTEL/25/A1220 CELL: 9502116677